₹30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

మే - 2021

DECCAN LAND, HYDERABAD

105





- తెలంగాణ గ్రామాలలో పునరుజ్జీవనం
- కోర్టు తీర్పుల్లో నవలలోని అంశాలు
- సామ్యవాద శాస్త్రవేత్త జేబీఎస్ హాల్డేన్
- హైదరాబాదు ప్రాకృత బౌద్ధశాసనం



# దక్కన్ ల్యాండ్ ఎనిమిది సంవత్సరాల ప్రస్థానం...
















తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2020 డిసెంబర్ సంచికతో 100 నెలలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తిచేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' కృషి చేసింది. ఇప్పటి వరకు వెలువడిన సంచికలను 12 నెలలకు ఒక సంపుటిగా (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో వచ్చే సంచికలను కూడా ఇదేవిధంగా తీసుకువస్తామని తెలియజేస్తున్నాం. ఆసక్తికలవారు ఒక్కో సంపుటిని రూ.400/-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం). 'ఐఎస్ఎస్ఎన్' ఆమోదం పొందిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు.













**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
3-6-712/2, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288

Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAKMAHINDRABANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007




## డప్పు

డప్పు ఒక వాయిద్యపరికరం. అది సామాన్య ప్రజల భావోద్వేగాలను ప్రస్ఫుటంగా ప్రకటించి, వారిలో చేతనను ప్రేరేపించే అద్భుత సాధనం. దీనిని కొన్ని ప్రాంతాలలో పలక అని కూడా అంటారు. డక్కి లాంటి ఆకారమె కలిగి వుంటుంది. కాని పెద్దది. రెండడుగులు వ్యాసం కలిగి వుంటుంది. దీనిని ఎక్కువగా చావు... వంటి కార్యాలకు వాడుతారు. దండోరా వేయడానికి పల్లెల్లో దీనిని గతంలో ఎక్కువగా వాడేవారు. జంతువుల తోలుతో తయారు చేసిన వాయిద్య పరికరమైన డప్పులను కొడుతుంటే వచ్చే శబ్దం ఆధారంగా నాట్యం చేయడాన్ని డప్పు నాట్యం లేదా డప్పు నృత్యం అంటారు. డప్పుకు చాలా పేర్లు ఉన్నాయి. తమిళనాడులో తప్పు లేదా పరాయి అలాగే మహారాష్ట్రలో డాఫ్ అంటారు. మన తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రలో పలక, రాయలసీమలో తప్పెట, తెలంగాణలో గుండు అంటారు. డప్పు అనేది తెలుగు ప్రాంతాల మాదిగల హృదయ స్పందన. వారి స్వరం, జీవనరేఖ. వారి శరీరంలో ఒక భాగం.

TELANGANA
RESOURCE CENTRE

"**CHANDRAM**" 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com    website : www.deccanland.com







## భారత ప్రజల తారకమంత్రం 'జైహింద్'

జైహింద్ నినాదం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని చాలా మంది అనుకుంటారు. కానీ దానికి ఆద్యుడు 'అబిద్ హసన్ సఫ్రానీ' అని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన 'తెలంగాణ తేజోమూర్తు'లులో రచయిత జి. వెంకట రామారావు తెలిపారు. ఇలా దక్కన్ ల్యాండ్ పాఠకులకు చాలా విషయాలు తెలియజేశారు. జైహింద్ అనే నినాదం జాతీయమైనది. అది భారతీయులకు ఎంతో పవిత్రమైనది. ఈ పవిత్ర నినాద సృష్టికర్త మేజర్ అబిద్ హసన్ సఫ్రానీదని, వీరు మన హైదరాబాద్ నగరానికి చెందిన వారని తెలిసి ఎంతో గర్వంగా ఫీలవుతున్నాం. వీరి తల్లి ఫఖ్రున్నిసా బేగంకు మహాత్మాగాంధీ, నెహ్రూ, ఆజాద్ మొదలైన అగ్రనాయకులతో 'అమ్మాజీన్' అని పిలిపించుకునే చనువు ఉండేదని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న సుభాష్ చంద్రబోస్ 1941 సంవత్సరం కలకత్తా నుంచి తప్పించుకుని పోయి జర్మనీ చేరుకోగానే వారికి ఘనస్వాగతం పలికిన వారు సఫ్రానీ అని, వీరు భగవద్గీతను ఉర్దూ భాషలోకి తర్జుమా చేశారన్నటువంటి ఎన్నో విషయాలు తెలియజేసిన రచయిత జి వెంకట రామారావుకు, దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు ధన్యవాదాలు.

**-మధుసూదన్,** హైదరాబాద్

❖ ❖ ❖

## పర్యావరణ సమస్యలు!

పర్యావరణ సమస్యలు ఎప్పుడూ సరికొత్త ప్రశ్నలను సంధిస్తూనే ఉంటాయని రచయిత డా॥ ఆర్. సీతారామారావు 'ఎర్త్ ఫస్ట్' వ్యాసంలో చాలా విపులంగా తెలియజేశారు. ముఖ్యంగా వారసత్వంగా మనకు అబ్బిన ఆలోచనా పద్ధతులను, వాదనలను పర్యావరణ సంక్షోభాలు ప్రశ్నిస్తూనే ఉంటాయని, భూమండలం మునుపెన్నడూ లేనంతగా పర్యావరణ పరంగా క్షీణ దశకు చేరుకుంటున్నప్పుడు కొత్త భావన సృజించబడాలని తెలియజేశారు. కొత్త ఆలోచనలు ప్రతిపాదింపబడాలని, సరికొత్త ఆచరణకు పూనుకోవాలని తెలియజేశారు. 1970లో నెల్సన్‌కు వచ్చిన ఆలోచన పర్యావరణ పరిరక్షణకు మద్దతుగా నిలిచే ఉద్యమం నేడు 193 పైగా దేశాలకు ఎర్త్‌డే నెట్‌వర్క్ విస్తరించిందని తెలియ జేసినందుకు చాలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం ద్వారా పెద్ద ఎత్తున కదలిక తెచ్చిందని, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేస్తున్న ప్రయత్నాలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. పర్యావరణం గురించి చాలా చక్కటి వ్యాసాన్ని అందించిన రచయితకు, పత్రికకు కృతజ్ఞతలు.

**-కె. సచిన్,** సిరిసిల

❖ ❖ ❖

## మిళితమైన అద్భుత వ్యాసాలు

రచయిత పరవస్తు లోకేశ్వర్ అందించిన 'అక్షరభిక్ష ప్రసాదించిన గౌలిగూడ' వ్యాసం చదువుతుంటే పాతజ్ఞాపకాలు గుర్తుకు వచ్చి గౌలిగూడలో నడియాడినట్లుగా అనిపించింది. 'నాయక్' కుటుంబాల స్త్రీల ఏడువారాల నగల గురించి, శంకర్‌శేర్ హోటల్, కృష్ణస్వామి ముదిరాజ్ ప్రింటింగ్ ప్రెస్, వారు నేర్చుకున్న భాషలను గూర్చి చాలా కళ్లకు కట్టినట్లు వివరించారు. వివేకవర్ధనీ బాలుర, బాలికల పాఠశాలలు, కళాశాలల వ్యవస్థాపకుడు ధర్మవీర్ వామన్ నాయక్, కేశవరావ్‌ల గురించి తెలియజేసిన లోకేశ్వర్ గారికి కృతజ్ఞతలు.

రచయిత పుట్టా పెద్దఓబులేసు వ్యాసం 'అంగారకుడిపై తరగని మానవుని మమకారం' పిల్లలకు, పెద్దలకు ఎంతో ఉపయోగకరమైన వ్యాసం.

**- మహమ్మద్ అబ్దుల్ హమీద్,** కరీంనగర్

❖ ❖ ❖

## రైతు పక్షపాతి తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులపై సీఎం కేసీఆర్ దృష్టి పెట్టారు. అదే విధంగా రైతుబంధు ఆత్మాభిమానాన్ని పెంచే పథకం. ఈ పథకం ద్వారా వ్యవసాయ అభివృద్ధికి గట్టి పునాది వేశారు ముఖ్యమంత్రి కేసీఆర్. సాగులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానం ఉన్నదని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలియజేసిన అంశాలు చాలా బాగున్నాయి. రైతును రాజును చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న వివిధ పథకాలను, కార్యక్రమాలను మంత్రి దక్కన్‌ల్యాండ్ పత్రికకు ధన్యవాదాలు.

**-డి. చిన్న సుబ్బయ్య,** మహబూబ్‌నగర్ ద

## పరిశోధకులకు శుభవార్త   దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింపజేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**

**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029 Telangana.

**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**

E-mail: desk.deccan@gmail.com

website: www.deccanland.com **- ఎడిటర్**

ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక : 9 పేజీలు : 60

మే - 2021


# లోపలి పేజీల్లో...




గులాం అహ్మద్ ........................................ భాను శ్రీదేవి ........................ 6

సమిష్టి కృషే మానవాళి మనుగడకి రక్షణ..... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........................ 7

పక్కా హైదరాబాదీ వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ .................... సంగిశెట్టి శ్రీనివాస్ ........................ 9

చారిత్రక వీధి 'రెసిడెన్సీ బజార్' ........................................ పరవస్తు లోకేశ్వర్ .................... 11

విష్ణుకుండిన గోవిందవర్మ ........................................ ఈమని శివనాగిరెడ్డి .................. 13

సామ్యవాద శాస్త్రవేత్త - సైన్స్ రచయిత ............................ డా॥ ఆర్. సీతారామారావు ............. 17

అంగారకుడిపై తరగని మానవుని మమకారం!! .................... పుట్టా పెద్ద ఓబులేసు .................. 19

సదాశివపేట నగర నిర్మాణ నమూనా ........................................ కె. క్రిష్ణప్రియ ........................ 24

గ్రామాలలో పునరుజ్జీవనం ........................................ కట్టా ప్రభాకర్ ........................ 27

దళితుల జీవన లయ 'డప్పు' ........................................ డెస్క్ ........................ 39

పక్షులకు ముప్పుగా పారిశ్రామిక వ్యర్థాలు ........................ ఎసికె. శ్రీహరి ........................ 42

ఇక్కుర్తి -అగ్గలయ్య ........................................ శ్రీరామోజు హరగోపాల్ ............. 44

తీర్పుల్లో నవలలోని అంశాలు ........................................ మంగారి రాజేందర్ (జింబో) ............ 47

పుడమితల్లికి నిరంతర పురిటి నొప్పులు! - 9 ........................ డా॥ లచ్చయ్య గాండ్ల .................. 49

వారసత్వ సంపద ........................................ సువేగా ........................ 53

లాభసాటి పాడి పరిశ్రమ నిర్వహణ ........................ ఆనబోయిన స్వామి ........................ 55

మంచిపని ........................................ బాలచెలిమి ........................ 57


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిద్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్ ల్యాండ్'** లక్ష్యం.


సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

editordeccan@gmail.com

సహాయ సంపాదకులు

**కట్టా ప్రభాకర్**

**జుగాష్ విలి**

సర్క్యులేషన్

**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు

**సయ్యద్ ఖైజర్ భాష**

9030626288

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

8374995555

కవర్‌పేజీ

**డప్పు**

చిత్రాలు

**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @

**CHARITHA IMPRESSIONS**

printed @ **DECCAN PRESS**

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA

Mobile: 9030626288 Fax: 040-27635644

E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన **వివిధ రంగాల నిపుణులకు** మా కృతజ్ఞతలు.

# గులాం అహ్మద్

ఆయారాం, గయారాం అనే పదం భారత క్రికెట్‌లో గులాం అహ్మద్‌కే జరిగిందా అనిపిస్తుంది. తొలి టెస్ట్ మ్యాచ్ ఆడితే, మలి టెస్ట్‌లో ఆయనకు స్థానం ఉండదు. పోనీ ఆడిన టెస్ట్‌లో ప్రదర్శన బాగోలేదంటే అనుకోవచ్చు. బాగా ఆడినప్పటికీ ఆయనకు తదుపరి టెస్ట్‌లో చోటులేదు. ఇది గులాం అహ్మద్ టెస్ట్‌ల గురించిన విశేషం.

అప్పట్లో అంటే 1950ల్లో క్రికెట్ ఆణిముత్యంగా, తెలుగుతల్లి తేజంగా గులాం అహ్మద్ ప్రతిభను భారత క్రికెట్ బోర్డు ఆపలేకపోయింది. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని జట్టులోకి వచ్చినప్పటికీ రాకపోకలు ఆయన చేతిలోకాకుండ జట్టు నాయకుడి చేతిలోవుండేవి. అప్పట్లో, ఇప్పటికీ క్రికెట్‌లో దక్షిణాది, ఉత్తరాది అనే భేదభావం ఉంది. నిజానికి గులాం అహ్మద్ క్రికెటర్‌కాదు, ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి. రాష్ట్ర ప్రభుత్వంలో సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి.



గులాం అహ్మద్ జులై 4, 1922లో హైదరాబాదులో జన్మించారు. స్కూల్ చదువుతో పాటు క్రీడలపట్ల మక్కువతో అన్ని ఆటల్లో పాల్గొనేవారు. హైస్కూల్ చదువు ముగియగానే, నిజాం కళాశాల చదువుతోపాటు క్రికెట్ ఆటపై శ్రద్ధ చూపిస్తూ ఇంటర్ కాలేజ్ పోటీలలో ఆయన బౌలింగ్‌పై శ్రద్ధ వహించారు. తన స్పిన్ బౌలింగ్ ప్రతిభతో రంజీట్రోఫీలో 17 సంవత్సరాల వయస్సులోనే గులాం అహ్మద్ తొలి రంజీట్రోఫీ మ్యాచ్‌ను అప్పటి మద్రాసు జట్టుతో డిసెంబర్ 1, 1939లో ఆడారు. తొలి రంజీ మ్యాచ్‌లో ఆయన బౌలింగ్‌లో అద్భుతం చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో 95 పరుగులిచ్చి 5 వికెట్లు, రెండవ ఇన్నింగ్స్‌లో 62 పరుగులకు 4 వికెట్లు తీసుకున్నారు. తన బౌలింగ్ ప్రతిభతో మద్రాసు జట్టును ఆడించారు. దాదాపు 20 సంవత్సరాల వరకు ఆయన రంజీ మ్యాచులు ఆడారు.

20 సంవత్సరాలలో ఆయన బౌలింగ్‌తోను, బ్యాటింగ్‌తోను సత్తా చాటారు. 1939 నుండి 1959 వరకు హైదరాబాదు తరపున పోటీల్లో పాల్గొన్నారు. ఆయన ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లల్లో 407 వికెట్లు తీసుకున్నారు. బ్యాటింగ్‌లో ఆయన 1,379 పరుగులు సాధించారు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. ఫస్ట్ క్లాస్‌ల్లో గులాం అహ్మద్ అత్యధిక స్కోరు 90 పరుగులు.

రంజీ మ్యాచ్‌లలో ఆయన ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తో అద్భుతాలు చేయడంలో భారత్ క్రికెట్ బోర్డు ఆయనను భారత్ జట్టుకు ఎంపిక చేసారు. అప్పట్లో వెస్ట్ ఇండీస్ జట్టు భారతదేశంలో పర్యటిస్తూ ఐదు టెస్ట్ మ్యాచులు ఆడవలసివుంది. తొమ్మిది సంవత్సరాల తన శ్రమకు ఫలితం భారత జట్టులోకి వచ్చిన గులాం అహ్మద్ కొద్దిగా నీరసపడ్డారు. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లో గులాం అహ్మద్‌కు జట్టులో చోటు దక్కలేదు.

అయితే ప్రతి క్రికెటర్‌కి భారత్‌లోని కలకత్తా ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్ ఆడాలనే కోరిక. ఎందుకంటే స్టేడియంలో లక్షల మంది మ్యాచ్‌ను చూస్తారు. 'డ్రీం కం ట్రూ' వెస్ట్ ఇండీస్‌తో మూడవ టెస్ట్‌లో మొత్తానికి గులాం అహ్మద్‌కు చోటు దక్కింది. గులాం అహ్మద్ 1948 డిసెంబర్ 31న తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడారు. అయినా రంజీ, టెస్ట్ మ్యాచ్ డిసెంబర్‌లోనే ప్రారంభించారు.

తొలి టెస్ట్‌లో ఆయన బౌలింగ్‌లో వెస్ట్ ఇండీస్ మేటి బ్యాట్స్‌మెన్‌లైన వాల్‌కాట్, వీక్స్‌లను అవుట్ చేసారు. తొలి ఇన్నింగ్స్‌లో గులాం అహ్మద్ 94 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకున్నారు. రెండవ ఇన్నింగ్స్‌లో మరొక రెండు వికెట్లు తీయడంతో మూడవ టెస్ట్ వెస్ట్ ఇండీస్‌తో 'డ్రా' అయ్యింది. నాల్గవ, ఐదవ టెస్ట్‌ల్లో ఆయన ప్రదర్శన సరిగా చేయలేక పోయినా, భారత పర్యటనకు వచ్చిన ఇంగ్లాండు జట్టుతో ఆడే భారత జట్టులో సభ్యుడుగా వున్న మొదటి మూడు టెస్ట్ మ్యాచ్‌లో ఆడించలేదు.

నాల్గవ టెస్ట్ కాన్పూరులో జరిగింది. జట్టులోకి తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో గులాం అహ్మద్ 70 పరుగులిచ్చి అమూల్యమైన 5 వికెట్లు తీసుకున్నారు. తరువాత ఇండియా జట్టు ఇంగ్లాండు పర్యటన 1952లో జరిగింది. అప్పుడు ఇంగ్లండ్‌లో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 80 వికెట్లు సాధించి మొదటి స్పిన్నర్‌గా మిగిలాడు. అలాగే 4 టెస్ట్ మ్యాచ్‌లలో 15 వికెట్లు తీసి బౌలింగ్ సత్తా చాటారు.

1954–55లో భారత జట్టుతో పాకిస్తాన్‌లో పర్యటించారు. అయితే అప్పట్లో భారత జట్టులో అత్యధికంగా బొంబాయికి చెందిన ఆటగాళ్ళు ఉండేవారు. దక్షిణాది నుండి తక్కువమంది ప్రాతినిధ్యం వహించారు. జట్టులో ఉన్నా దక్షిణాది క్రీడాకారులుపై వారికి చిన్న చూపు ఉండేది.

కాని మైదానంలో ఎంతో స్నేహం ఉండేవారిలాగ ప్రవర్తించేవారు. గులాం అహ్మద్ అలాంటి ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొని, ఆటలో ఏమాత్రం తగ్గకుండా ప్రదర్శన ఇచ్చేవారు. ఏ క్రికెటర్‌కైనా భారత జట్టులో స్థానం సంపాదించాలనే కోరిక ఉంటుంది. దానితో పాటు తన జీవితకాలంలో కలకత్తాలోని ఈడెన్ గార్డెన్ స్టేడియంలో క్రికెట్ ఆడాలనే బలమైన కోరిక, అలాగే నాయకత్వం వహించాలనే కోరిక ఉంటుంది. అది గులాం అహ్మద్ జీవితంలో నెరవేరింది. తన జీవితంలో రెండు కోరికలను సాకారం చేసుకున్న వ్యక్తి గులాం అహ్మద్. ఈడెన్ గార్డెన్‌లో తన తొలి

(మిగతా 8వ పేజీలో)

# సమిష్టి కృషే మానవాళి మనుగడకి రక్షణ

సమసిపోతుందనుకున్న కరోనా సమస్య మళ్లీ మొదటికొచ్చింది. మరింత ఉధృతంగా వచ్చింది. అంతకు ముందెన్నడూ లేనంతగా రోజుకు మూడు లక్షలకు పైగా కేసులు నమోదవుతున్నాయి. 'టైమ్స్' సర్వే ప్రకారం ప్రభుత్వ లెక్కలకు ముప్పైరెట్లు కేసులున్నట్లు తెలుస్తోంది. సెకండ్ వేవ్ గురించి మొదటి నుంచీ పర్యావరణ శాస్త్రవేత్తలు, సామాజిక పరిశీలకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మొదటి కోవిడ్ సమయంలో దక్కన్‌ల్యాండ్ మాసపత్రిక ఇంటర్వ్యూలలో కూడా పలురంగాల మేధావులు యిదే చెప్పారు. ఇప్పుడు ఆరోగ్య అత్యవసర పరిస్థితి (హెల్త్ ఎమర్జెన్సీ)లో మనమున్నాం.

ఇంతకు ముందు డ్రాప్‌లెట్స్ ద్వారా మాత్రమే కరోనా వ్యాప్తి జరుగుతుందనుకున్నాం. ఈసారి గాలిద్వారా కూడా వ్యాపిస్తుందనడానికి ఆధారాలున్నట్లు సీసీఎంబీ కూడా వెల్లడించింది. ఇది మరింత ప్రమాదకరస్థితి.




"బతికుంటే బలుసాకు తినొచ్చు. ఆదాయం కోసం ప్రజల ప్రాణాలు బలిపెట్టలేమన్న" ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్లుగానే కరోనా నివారణకు కావాల్సిన చర్యలు పకడ్బందీగా నిర్వహించిన ఘనత కూడా మన తెలంగాణ ప్రభుత్వానిదే. ఇప్పుడు కూడా అదే చిత్త శుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. టెస్టులను ముమ్మరం చేసింది. వాక్సినేషన్‌లో ముందుంది. గాంధీ హాస్పిటల్‌ను పూర్తి స్థాయి కోవిడ్ సెంటర్‌గా మార్చింది. ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలను ప్రజల అందుబాటులోకి తెస్తుంది. దేశవ్యాప్తంగా ఆక్సిజన్ కొరత ఏర్పడిన సందర్భంలో యుద్ధవిమానాల ద్వారా బళ్లారి, ఒడిశాల నుంచి ఆక్సిజన్ తెప్పిస్తుంది. ఇవన్నీ ప్రభుత్వం వైపు నుంచి కరోనా కట్టడికి జరుగుతున్న చర్యలు. ఇవి మాత్రమే సమస్యను పరిష్కరించలేవు.

ప్రజల నిర్లక్ష్యమే సెకండ్‌వేవ్‌కి కారణమంటున్నారు. స్వీయ నియంత్రణ పాటించలేదని అంటున్నారు. ప్రజలెప్పుడూ వివిధ సమూహాలుగా విడిపోయి వుంటారు. దీనికి అనేక అసమానతలు కారణం. వీరి అవసరాలలోనూ, అవకాశాలలోనూ తీవ్రమైన తేడాలుంటాయి. అందువల్ల అందరూ ఒకే రకంగా ఆలోచించడం గానీ, ఆచరించడంగానీ సాధ్యంకాదు. స్వీయ నియంత్రణ పాటించడానికి యివన్నీ అవరోధాలే. ప్రజల స్వీయ నియంత్రణతో పాటు దీనికి వ్యవస్థాగతమైన కట్టడి చాలా అవసరం. జీవిత కార్యకలాపాలకి అవరోధం కలిగించని కట్టడి అవసరం. జీవిత అవసరాలకు తప్పనిసరికాని సామూహిక కార్యకలాపాలు, పబ్‌లు, బార్లు, రెస్టారెంట్స్, సినిమాలు వంటి వాటిపట్ల కట్టడి అవసరం. వీటిని అధికారయంత్రాంగం నిర్వహించవలసిన చర్యలు.

ఇది సమాజం ఉదాసీనంగా ఉండవలసిన సమయంకాదు. మౌనం ఎప్పుడూ నేరమే. ఇది మాట్లాడు కోవలసిన సమయం. ప్రభుత్వం, ప్రజలు, ప్రజలపట్ల సేవాదృక్పథం వున్న వ్యక్తులు, సంస్థలు, వైద్య, విద్య సంస్థలు, అధికార యంత్రాంగం, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్స్, వివిధరంగాల మేధావుల మధ్య అర్థవంతమైన సంభాషణ జరగాలి. ఈ ఉమ్మడి ఆలోచనలు, ప్రణాళికలు, సమిష్టి ఆచరణ మాత్రమే సమస్యను పరిష్కరించడంలో దోహదపడతాయి.

మానవాళి మనుగడకి అందరూ తమతమ రాజకీయాలను ప్రక్కనబెట్టి మాట్లాడుకోవాల్సిన సమయం. ఈ సమన్వయం చిత్తశుద్ధితో రాజకీయాల కతీతంగా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి. వాక్సిన్, ఆక్సిజన్ కొరతను అధిగమించాలి. ప్రజలందరికీ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ 2005ను సక్రమంగా అమలు చేయాలి.

సుప్రీంకోర్టు చెప్పినట్లు కోవిడ్ ఒక జాతీయ అత్యవసర పరిస్థితి అని గుర్తించి దాన్ని ఎదుర్కోవడానికి ఒక జాతీయ ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ సంక్షోభ సమయంలో రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలు కేంద్రం మధ్య నిజమైన సహకార సంబంధాలుండాలి. ఇప్పుడు సమిష్టి కృషి ఒక్కటే మానవాళికి రక్షణ.

వేదకుమార్.యం

(మణికొండ వేదకుమార్)

ఎడిటర్

*(6వ పేజీ తరువాయి)*

టెస్ట్ మ్యాచ్‌ని 1955-56 భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ తొలి టెస్ట్ మ్యాచ్‌కు నాయకత్వం బాధ్యతలు వహించారు. సొంత ఊరు హైదరాబాదులో న్యూజిలాండు తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడింది.

హైదరాబాదులో భారతజట్టుకు నాయకత్వం వహించిన గులాం అహ్మద్ జీవితంలో మర్చిపోలేనిరోజు. మిగత టెస్టలలో నాయకత్వ బాధ్యతల నుండి గులాం అహ్మద్‌ను తొలగించారు. గులాం అహ్మద్ మళ్ళీ 1958-59 వెస్ట్ ఇండీస్ పై రెండు టెస్ట్ మ్యాచ్‌లను కెప్టెన్‌గా కొనసాగారు. జీవితంలో పాకిస్తాన్‌తో టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలనే గులాం అహ్మద్ బలమైన కోరిక, అలాంటి అవకాశం 1958-59లో లభించింది. 4 టెస్ట్‌ల్లో ఆయన 15 వికెట్లు సాధించారు. బ్యాటింగ్‌లో ఆయన హేమూ అధికారితో కలిసి చివరి పదవ వికెట్టుకు రికార్డు స్థాయిలో 109 పరుగులు జోడించారు. ఇది పదవ వికెట్టు రికార్డు. ఆయన చివరి టెస్ట్ మ్యాచ్ వెస్ట్ ఇండీస్‌తో డిసెంబర్ 31, 1958లో ఆడారు. ఆయన తొలి టెస్ట్ చివరి టెస్ట్ ఆడింది డిసెంబర్ 31.

1952-53 పాకిస్తాన్ జట్టు భారత పర్యటనకు వచ్చింది. తొలి టెస్ట్ ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇండియా పాకిస్తాన్‌పై భారీ స్కోర్ (372) సాధించింది. నిజానికి టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అవుట్ అయినప్పటికీ చివరి మరియు 10వ వికెట్టు హేమూ అధికారితో కలిసి గులాం అహ్మద్ అమూల్యమైన 109 పరుగులు జోడించారు.

పాకిస్తాన్ సిరీస్‌లో శక్తివంచన లేకుండా ఆడినప్పటికి, మరుసటి సంవత్సరం భారత క్రికెట్ జట్టు వెస్ట్ ఇండీస్ పర్యటనకు బయలుదేరవలసింది. కాని గులాం అహ్మద్‌కు ఆ సిరీస్‌లో జట్టులో అవకాశం ఇవ్వలేదు. వెస్ట్ ఇండీస్ సిరీస్‌కు భారత జట్టులో అవకాశం రాకపోవడంతో గులాం అహ్మద్ బాగా నిరాశపడ్డారు. గులాం అహ్మద్ తనలో లోపం ఎక్కడ వుందని ఆత్మ విమర్శ చేసుకున్నారు. లోపం లేకున్నా జట్టు నుండి తొలగించడంపై, ఎంతోమంది క్రికెట్ మేధావులను అడిగారు.

*ప్రభుత్వ రంగ వివిధ శాఖల్లో పనిచేసిన గులాం అహ్మద్ నూతనంగా కొన్ని కొత్త పరిపాలనా విధానంతో, గొప్ప మార్పులు చేర్పులు చేసి పరిపాలన సులభతరంగా చేసారు. తన పరిపాలన అనుభవంతో హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌ను తీర్చిదిద్దారు. పరిపాలన దక్షతతో అసోసియేషన్‌ను మంచి దారిలో పెట్టారు. 17 సంవత్సరాలు గులాం అహ్మద్ సెక్రటరీ పదవిలో కొనసాగారు.*

అప్పట్లో స్వర్గీయ భూపతిగారు ఆయనకు కొన్ని బౌలింగ్ టిప్స్ అందించడం జరిగింది. దానిపై దృష్టిపెట్టి తీవ్రంగా కృషి చేసి తిరిగి జట్టులోకి ఏ విధంగా రావచ్చు అనే దృష్టితో సాధన చేసారు. వెస్ట్ ఇండీస్ పర్యటన పోతే పోయింది. తరువాత 1954-55లో పాకిస్తాన్ పర్యటనకు భారతజట్టులోకి గులాం అహ్మద్ తిరిగి వచ్చారు. పాకిస్తాన్ పర్యటనలో ఇండియా ఆడవలసినది 5 టెస్ట్‌ల సిరీస్.

పాకిస్తాన్ సిరీస్‌కి భారతజట్టు క్యాప్టెన్‌గా వినూమన్కడ్ నియమించబడ్డాడు. అప్పటికే గులాం అహ్మద్, వినూమన్కడ్‌ల మధ్య తీవ్రమైన విభేదాలు ఉండేవి. ఎన్ని విభేదాలున్నప్పటికి మైదానంలో మాత్రము ఆటగాళ్ళలో సమిష్టి పోరాటం కన్పించేది. వారు తమ రాష్ట్రాల కోసం కాదు, తమ దేశం కోసం ఆడుతున్నామనే ఆరాటం ఉండేది.

పాకిస్తాన్ పర్యటనలో గులాం అహ్మద్ ఐదు టెస్ట్‌ల్లో, నాలుగు టెస్ట్‌ల్లో మాత్రమే ఆడారు. అనుకున్నట్టు ఆయన బౌలింగ్‌లో ఏ అద్భుతం జరగలేదు. గెలవడానికి కావలసిన ప్రదర్శన చేయలేకపోయారు. తొలి టెస్ట్‌లో మాత్రమే ఐదు వికెట్లు తీసుకున్నప్పటికీ సిరీస్ మొత్తంలో 335 పరుగులిచ్చి 9 వికెట్లు తీసుకున్నారు. బ్యాటింగ్ అంతంత మాత్రమే. పాకిస్తాన్ పర్యటన స్వయంగా గులాం అహ్మద్‌కు తృప్తి కలిగించలేదు.

భారత జట్టులోకి రావడం, పోవడం ఆయనకు కొంత అసహనానికి గురి చేసింది. చివరకు తన ఇష్టమైన ఈడెన్ గార్డెన్స్‌లో వెస్ట్ ఇండీస్‌తో చివరి మ్యాచ్ ఆడారు. తనకిష్టమైన క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఎక్కడ నుండి మొదలుపెట్టారో, చివరకు అక్కడే తన రిటైర్డ్‌మెంటు ప్రకటించారు. ఐఏఎస్ అధికారి. గులాం అహ్మద్ ప్రభుత్వంలో ఉన్నత అధికారి, సెక్రటరీ హోదాలో పని చేసారు

ప్రభుత్వ రంగ వివిధ శాఖల్లో పనిచేసిన గులాం అహ్మద్ నూతనంగా కొన్ని కొత్త పరిపాలనా విధానాలతో, గొప్ప మార్పులు చేర్పులు చేసి పరిపాలన సులభతరం చేసారు. తన పరిపాలన అనుభవంతో హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్‌ను తీర్చిదిద్దారు. పరిపాలన దక్షతతో అసోసియేషన్‌ను మంచి దారిలో పెట్టారు. 17 సంవత్సరాలు గులాం అహ్మద్ సెక్రటరీ పదవిలో కొనసాగారు.

తరువాత హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా 1984-86 వరకు ఉన్నారు. భారత క్రికెట్ బోర్డులో వివిధ హోదాల్లో పనిచేసి బోర్డును చక్కదిద్దారు. ప్రభుత్వ ఉన్నతాధికారి, మంచి పరిపాలన దక్షకుడైన ఆయన ప్రయాణం క్రికెట్ అసోసియేషన్‌తో కొనసాగించి మంచి పేరు తెచ్చుకున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీగా 17 సంవత్సరాల పాటు 1959 నుండి 1976 వరకు కొనసాగారు. అధ్యక్షుడుగా 1984-86 ఉన్నారు.

గులాం అహ్మద్ ఇండియన్ క్రికెట్ బోర్డు సెక్రటరీగా 1975-76, మరియు 1979-80 రెండుసార్లు ఎన్నుకోబడ్డారు. జెయింట్ సెక్రటరీగా 1970-71, నుండి 1974-75 వరకు ఆ పదవిలో కొనసాగారు. ఆల్ ఇండియా సెలక్షన్ కమిటి సభ్యుడుగా 1963 నుండి 1967 వరకు కొనసాగిన గులాం అహ్మద్ ఐదు సంవత్సరాలపాటు పాకిస్తాన్‌లో నివాసం ఉన్నారు.

పాకిస్తాన్ మాజీ కెప్టెన్, తన మేనల్లుడైన అసిఫ్ ఇక్బాల్‌తోపాటు ఉన్నారు. ఐదు సంవత్సరాల అనంతరం తిరిగి వచ్చారు. క్రికెటర్‌గా క్రికెట్ పరిపాలనదక్షుడుగా గులాం అహ్మద్ క్రికెట్‌కు గొప్ప సేవలు అందించారు. క్రికెటర్స్‌లో మంచి పేరు సంపాదించిన గులాం అహ్మద్ అక్టోబరు 28, 1998లో హైదరాబాదులో మరణించారు. మరణించేటప్పుడు గులాం అహ్మద్ వయస్సు 78 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం గొప్ప క్రికెటర్, పరిపాలనాదక్షుడిని కోల్పోయింది.

*(తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన **'తెలంగాణ తేజోమూర్తులు'** నుంచి)*

**-భాను శ్రీదేవి**

# పక్కా హైదరాబాదీ వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ

అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాదీలు చూపిన ప్రతిభ, తెగువ చరిత్రలో అంతగా రికార్డు కాలేదు. తెలంగాణ గడ్డమీద పుట్టిన వాళ్లు ప్రాణాలకు తెగించి కొట్లాడిన విషయమూ అందరికీ తెలియదు. ఇట్లా విస్మరణకు గురైన వాళ్లు చాలా మంది ఉన్నారు. అయితే ఇవ్వాళ ఇక్కడ పక్కా హైదరాబాదీ వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ గురించి తెలుసుకుందాం. మాతృదేశ విముక్తి కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యూరప్ కేంద్రంగా విప్లవోద్యమాలు చేసిండు. రహస్యంగా విప్లవకారుల మద్ధతు కూడగడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారతీయుల వాణిని వినిపించిన విప్లవ వీరుడు వీరేంద్రనాథ్. హైదరాబాద్, కలకత్తాల్లో చదువుకున్న వీరేంద్రనాథ్ ఉన్నత చదువుల కోసం ఇంగ్లండ్ వెళ్ళి అక్కడ భారత విద్యార్థులను విప్లవ పోరాటాలకు సన్నద్ధం చేసిండు. అట్లాగే యూరప్ అంతటా రహస్యంగా తిరుగుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారిండు. జర్మనీలో మకాం వేసి 'బెర్లిన్ కమిటీ'ని ఏర్పాటు చేసిండు. సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన 'లీగ్'లో నెహ్రూ చేరడానికి ప్రధాన కారకుడు వీరేన్. ఈ కమిటీ తరపున విప్లవ కార్యక్రమాలు చేపట్టిండు. గదర్ ఉద్యమకారులు ఆయుధాలు సరఫరా చేయడానికి ప్రయత్నం చేసిండ్రు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం 'అక్టోబర్ రెవల్యూషన్'లో భాగమయిండు. 1917లో మాస్కోలో లెనిన్‌ని కలిసిండు. నిజానికి లెనిన్‌ని కలిసిన తొలి భారతీయుడు వీరేంద్రనాథ్. కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరిండు.



విప్లవకారులతో కలిసి పత్రికలు నిర్వహించిండు. జర్నలిస్టుగా, విప్లవవాదిగా, రచయితగా, సుప్రసిద్ధ రచయిత్రి ఎగ్నెస్ స్మెడ్లీ సహచరుడిగా, సరోజిని నాయుడు తమ్ముడిగా, బహుభాషావేత్తగా ఉర్దూ ప్రొఫెసర్‌గా, తెలంగాణ, హైదరాబాద్ తెహజీబ్‌ని, పోరాటాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన యోధుడుగా బహుముఖాలుగా పరిచయమైన వ్యక్తి వీరేంద్రనాథ్. మిత్రులు, దగ్గరి వారందరూ ఆయన్ని 'చట్టో' అని పిలిచేవారు. ఇంట్లో అంతా చిన్నప్పుడు బిన్ని అని పిలిచేవారు. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిండు.

జీవితం చివరి వరకూ మాతృదేశ విముక్తి కోసం పోరాటం జేసిండు. ప్రపంచ దేశాల్లోని విప్లవకారులను సంఘటితపరిచిండు. అట్లాంటి ఈ అవిశ్రాంత విప్లవయోధుడి గురించి చాలా మందికి తెలియదు. నీరద్ బారువ ఈయన జీవిత చరిత్రను రాసినప్పటికీ తెలుగువారికి అందులోని విషయాలు అంతగా తెలియవు. నిజానికి తెలంగాణ చరిత్రలో గౌరవప్రదమైన స్థానం ఆయనకు దక్కాల్సి ఉన్నది. అయితే ఇన్నేండ్లు తెలంగాణ చరిత్రను రాసింది పరాయివారు కావడంతో ఇక్కడివారి త్యాగాలకు, పోరాటాలకు విలువ లేకుండా పోయింది. అట్లా స్మరణకు నోచుకోకుండా పోయిన స్వాతంత్ర్య సమరయోధుడు వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ.

1880 అక్టోబర్ 31న హైదరాబాద్‌లో అఘోరనాథ్ చటోపాధ్యాయ, వరదాదేవి దంపతుల ఎనిమిది మంది సంతానంలో రెండో వాడిగా వీరేంద్రనాథ్ జన్మించిండు. అంతకుముందు అక్క సరోజిని నాయుడు జన్మించింది. ఈ కుటుంబంలో జన్మించిన వీరేంద్రనాథ్ సోదరుడు సుప్రసిద్ధ కవి, సినిమా నటుడు, సంగీతకారుడు హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, చెల్లెండ్లు సుహాసిని, మృణాళినిలు కూడా స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇట్లాంటి ఉద్యమకారుల కుటుంబంలో జన్మించిన వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ కలకత్తాలో బిఎ చదివిన తర్వాత ఉన్నత చదువుల కోసం ఇంగ్లండ్‌కు వెళ్ళిండు.

చట్టో తన 22వ యేట అంటే 1902లో 'లా' చదవడం కోసం ఇంగ్లండ్‌కు వెళ్ళిండు. మొదట అక్కడి ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చేరిండు. ఆ తర్వాత మిడిల్ టెంపుల్‌లో (మధ్యప్రాచ్యం) 'లా' కోర్సులో చేరిండు. అక్కడే ఇండియన్ సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం కోసం కొంత ప్రయత్నం చేసిండు. అయితే ఇండియాలో బ్రిటీష్‌వారి దోపిడీ, వలసాధిపత్యం నచ్చలేదు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవోద్యమం చేసేందుకుగాను ఇంగ్లండ్ వస్తున్న ఇండియన్ విద్యార్థుల మద్దతు కూడగట్టేందుకు గట్టి ప్రయత్నం చేసిండు. ఈ విప్లవోద్యమంలో భాగంగా వి.డి. సావర్కర్, బిపిన్ చంద్ర పాల్, లాలా హరదయాల్, మదన్‌లాల్ దింగ్రా, భయంకరా చారి, నంబియార్, పిళ్ళై తదితరులతో కలిసి పనిచేసిండు.

తాను ఇంగ్లండ్‌లో ఉంటున్న సమయంలోనే లండన్‌లో ఇండియాకు చెందిన శ్యామ్‌జీ కృష్ణవర్మ 'ఇండియన్ సోషియాలజిస్టు' అనే పత్రికను నడిపేవారు. ఆ పత్రికలో క్రమం తప్పకుండా చట్టో 'కాలమ్' రాసిండు. ఈ కాలమ్ ద్వారా విద్యార్థుల్లో చాలా పాపులర్ అయిండు. 1905లో వి.డి. సావర్కర్‌తో వీరేన్‌కు లండన్‌లో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాతి సంవత్సరం ఇండియాని దోచుకుంటున్న బ్రిటిష్‌వారిని చంపేయాలని సావర్కర్ పిలుపునిచ్చిండు. ఈ పిలుపుతో ప్రభావితుడైన మదన్‌లాల్ దింగ్రా అనే విప్లవకారుడు లండన్‌లో విలియమ్ కర్జన్‌ని 1909లో హత్య చేసిండు. అయితే ఈ విషయంలో వీరేంద్రనాథ్ 'టైమ్స్' పత్రికలో సావర్కర్‌ని, హత్యనూ సమర్థిస్తూ ఒక వ్యాసం రాసిండు. దీంతో ఇంగ్లండ్ ప్రభుత్వం ఆయన బారిస్టర్ అడ్మిషన్ (మిడిల్ టెంపుల్) కాన్సిల్ చేసింది. అంతేగాదు ఆయనపై నిఘా పెంచింది.

1907 ఆగస్టు 18–24 మధ్య కాలంలో జరిగిన 'స్టట్‌గార్ట్ కాంగ్రెస్ ఆఫ్ సోషియాలజిస్ట్ ఇంటర్నేషనల్' సదస్సులో పాల్గొన్నాడు. ఈ సదస్సులో ఇండియా నుంచి వచ్చిన మేడమ్ బికాజీ కామా, సర్దార్‌సింగ్ రావ్‌జీ రాణా కూడా పాల్గొన్నారు. ఈ సదస్సులో లెనిన్‌తో పాటుగా, బ్రిటన్‌కు చెందిన రామ్‌సె మెక్‌డొనాల్డ్, రొసా లక్సెంబర్గ్, హిండ్మాన్, జీన్ జారెస్ లాంటి ప్రపంచంలోని మహామహులు హాజరయిండ్రు. ఈ సమయంలో వీరేంద్రనాథ్ 'ఇండియన్ సోషియాలజిస్టు' పత్రిక సంపాదకవర్గ సభ్యుడిగా, కాలమిస్ట్‌గా ఉన్నాడు. ఈ దశలో బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఇండియాలోని చటో

బంధువుల ఇళ్ళపై కూడా నిఘా పెరిగింది. సోదరి సుహాసిని చేస్తున్న కళాశాల అధ్యాపకురాలి ఉద్యోగం పోయింది. ఇంగ్లండ్‌లో నిఘా పెరగడమే గాకుండా తన అరెస్టుకు వారెంటు కూడా జారీ కావడంతో వీరేంద్రనాథ్ మకాంని 1909లో పారిస్‌కు మార్చిండు. ఇదే సమయంలో పారిస్‌లో బికాజీ కామా 'తల్వార్', 'వందేమాతరం' అనే విప్లవ పత్రికలను నడిపించింది. ఈ పత్రికల నిర్వహణలో కూడా చట్టో చురుగ్గా పాల్గొన్నాడు. ఫ్రెంచ్ సోషలిస్టు పార్టీలో చేరిండు. 'అంతేకాదు ఇండియాలో విప్లవ కార్యకలాపాలకు ఊతమిచ్చే విధంగా వార్తలు, వ్యాసాలు రాసి అచ్చేసిండు. అందులో భాగంగా 'మర్యాదస్తులతో మర్యాదగా ఉండొచ్చు', 'స్కౌండ్రల్స్‌తో స్కౌండ్రల్స్'గానే వ్యవహరించాలని పరుషమైన వ్యాఖ్యలు రాసి అచ్చేసిండు. 1909-1914 మధ్యకాలంలో యూరప్ అంతటా తిరుగుతూ బ్రిటన్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసిండు. మరోవైపు పారిస్ నుంచి పత్రికలు తీసుకురావడం, వాటిని ప్రచురించి, పంపిణీ చేయడం పనిగా పెట్టుకున్నాడు.



1914లో మొదటి ప్రపంచ యుద్ధ ఛాయలు కమ్ముకుంటున్న సమయంలో ఇంగ్లండ్ మిత్రదేశమైన ఫ్రాన్స్‌లో నివసించడం శ్రేయస్కరం కాదని భావించిండు. అందుకే యుద్ధంలో ఇంగ్లండ్ ప్రత్యర్థి జర్మనీకి చేరుకుండు. బ్రిటన్‌కు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టే పనిచేసిండు. అందులో భాగంగానే 1917లో జర్మనీలో 'బెర్లిన్ కమిటీ'ని ఏర్పాటు చేసిండు. ఈ బెర్లిన్ కమిటీ విప్లవ భావజాలాన్ని ప్రచారం చేయడంలో కీలక భూమిక పోషించింది. అయితే యుద్ధం ముగిసిన తర్వాత జర్మనీ మీద బ్రిటిష్ ప్రభుత్వం వత్తిడి తీసుకొచ్చింది. చట్టోని దేశం నుంచి బహిష్కరించాలని సలహా ఇచ్చింది. జర్మన్ గడ్డపై ఎలాంటి బ్రిటిష్ వ్యతిరేక చర్యలకు స్థానం ఉండకూడదని హెచ్చరించింది. దీంతో జర్మనీలో కూడా వీరేంద్రనాథ్ కార్యకలాపాలపై ఆంక్షలు మొదలయ్యాయి. దీంతో తటస్థ దేశాలుగా ఉన్నటువంటి స్విట్జర్లాండ్, స్వీడెన్ దేశాలకు మకాం మార్చి తమ కార్యకలాపాలను నిర్వహించారు. స్టాక్‌హోమ్‌లో తటస్థ దేశాల సోషలిస్టులు నిర్వహించిన సదస్సులో పాల్గొంటూ భారతదేశ స్వయం పాలన కోసం పోరాటం చేయవలసిందిగా వీరేన్ పిలుపునిచ్చిండు. ఈ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన బోల్షివిక్ త్రొవాన్‌స్కితో పరిచయం పెంచుకున్నాడు. 'అక్టోబర్ విప్లవం' (1917) తర్వాత మాస్కో వెళ్ళి అక్కడ లెనిన్‌ని కలిసిండు.



1919 మేలో బెర్లిన్‌లో రహస్యంగా భారత విప్లవకారుల సమావేశాన్ని నిర్వహించాడు. తిరిగి 1920లో మాస్కో వెళ్ళి తాము చేస్తున్న ఉద్యమానికి ఆర్థిక సహకారాన్ని కమ్యూనిస్టుల నుంచి ఆశించిండు. 1921, 22 జూన్ 12 జూలై మధ్య కాలంలో మాస్కోలో జరిగిన మూడో అంతర్జాతీయ కమ్యూనిస్ట్ కాంగ్రెస్‌లో కూడా వీరేంద్రనాథ్ పాల్గొన్నాడు. ఈయనతో పాటు డాక్టర్ భూపేంద్రనాథ్ దత్తా, జిఎకె లూహాని, పి. కంకోజ్‌లతో పాటుగా అంతకుముందు సంవత్సరం నుంచే తాష్కెంట్‌లో ఉంటున్న ఎం.ఎన్.రాయ్, అబాని ముఖర్జీ, అబ్దుల్ రబ్, బర్కతుల్లా తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నిజానికి ఎం.ఎన్.రాయ్ కన్నా ముందునుంచే కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్నవాడిగా ఈయనకు గుర్తింపు దక్కాల్సి ఉన్నది. 1923లో ఇండియన్ న్యూస్ అండ్ ఇన్ఫర్మేషన్ బ్యూరోను బెర్లిన్‌లో ఏర్పాటు చేసిండు. దీని ద్వారా భారతదేశంలో జరుగుతున్న పోరాటాలను జర్మనీలో విద్యార్థులకు తెలియజేయడమే గాకుండా ఎప్పటికప్పుడు అవసరానికి అనుగుణంగా కర్తవ్య నిర్దేశాలు కూడా ఈ బ్యూరోద్వారా చేసేవారు. అంతేగాకుండా బెర్లిన్ కేంద్రంగా అమెరికా, అఫ్ఘనిస్తాన్, జపాన్‌లలో భారతీయులు నిర్వహిస్తున్న విప్లవ కార్యకలాపాలకు అండగా నిలిచిండ్రు. నిజానికి అమెరికాలోని గదర్ పార్టీకి ఆయుధాలు చేరవేసే పని కూడా ఈ సంస్థ చేపట్టింది. కానీ మధ్యలోనే రహస్యాలు వెల్లడి కావడంతో ఆయుధాలు గదర్‌పార్టీకి చేరలేదు. ఇది ఇలా ఉండగా చటోపాధ్యాయ 1923లో జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీలో చేరిండు. 1930-33 సంవత్సరాల మధ్య కాలంలో హిట్లర్ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించిండు. ఏషియన్ విప్లవకారుల సంఘం సభ్యుడిగా బెర్లిన్ నుంచి జపాన్, కొరియన్ విప్లవకారులతో కలిసి పనిచేసిండు.

వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ తన తండ్రి నుంచి విప్లవ భావాలను పుణికి పుచ్చుకున్నాడు. వీరేంద్రనాథ్ తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ నిజాం ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా, చాందా రైల్వే స్కీమ్ ప్రజాహితం కాదన్నందుకు దేశ బహిష్కరణకు గురయ్యిండు. భారతదేశం మొత్తంగా మొట్టమొదటి పిహెచ్‌డి గ్రహీత అయిన అఘోరనాథ్ నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేసిండు.

తాను పుట్టి పెరిగిన తెలంగాణ ప్రాంతంలోని తెలుగు, ఉర్దూలతో పాటుగా మాతృభాష బెంగాలీ, ఇంగ్లీషు, తమిళం, పర్షియన్, హిందీ భాషలతో పాటుగా విదేశాల్లోని ఫ్రెంచ్, ఇటాలియన్, జర్మన్, డచ్, రష్యన్, స్కాండనేవియన్ దేశాల భాషలను అవపోసన పట్టిండు. వీరేంద్రనాథ్ తమ్ముడు హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, మరదలు కమలా దేవి ఛటోపాధ్యాయ, సోదరి సుహాసిని, ఆమె భర్త ఎసిఎన్ నంబియార్ ఇట్లా ఎందరో ఆయన పోరాటాలకు ఇండియాలోనూ, విదేశాల్లోనూ మద్దతుగా నిలిచిండ్రు. వీరితో పాటు ఆనాడు హైదరాబాద్ నుంచి జర్మనీ,యూరప్ దేశాల్లో విద్యాభ్యాసం కోసం పోయిన రాయ్ శ్రీకిషన్ లాంటి అనేక మంది హైదరాబాదీలను కూడా విప్లవోద్యమంతో మమేకం చేసిండు.

చటోపాధ్యాయ అమెరికన్ జర్నలిస్టు ఎగ్నెస్ స్మెడ్లీని పెండ్లి చేసుకున్నడు. అంతకు ముందు ఐర్లాండ్ అమ్మాయి రినాల్డ్స్‌ని వివాహమాడిండు. అయితే ఆమె పూర్తిగా కాథలిక్ మతానికి అంకితం కావడంతో విడిపోయిండ్రు.

ఇంత పోరాటం చేసిన వీరేంద్రనాథ్ చటోపాధ్యాయ స్టాలిన్ ప్రభుత్వ హత్యాకాండకు బలయిండు. గూఢచారిగా వ్యవహరిస్తున్నాడు అనే ఆరోపణ చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం అతన్ని 1938 సెప్టెంబర్ రెండున కాల్చి చంపింది.

-సంగిశెట్టిశ్రీనివాస్, m:98492 20321
e: sangishettysrinivas@gmail.com

# చారిత్రక వీధి 'రెసిడెన్సీ బజార్'

ఎవరైనా గొప్పలు చెప్పుకుంటే "ఏంరా నిన్ను నువ్వు తురుంఖాన్ అనుకుంటున్నవా?" అనటం మనకు తెలిసిన సంగతే. మరి ఇంతకూ ఆ తురుం ఖాన్ ఎవరు? తుర్రేబాజ్ ఖాన్! వీరత్వానికి, త్యాగానికి మారుపేరు అతను. 1857 సిపాయిల తిరుగుబాటు హైద్రాబాద్ రాజ్యంలో కూడా జరిగింది. నగరంలో దానిని "జిహాద్" అన్నారు. దాని నాయకుడే తుర్రేబాజ్ ఖాన్.

ముస్లింలలో ఇతను రొహిల్లా తెగకు చెందిన వాడు. షాద్ నగర్ దగ్గరి కుందుర్గ్ ఇతని స్వగ్రామం. ఇతని ముఖ్య అనుచరుడు సయ్యద్ మౌల్వీ అల్లా వుద్దీన్. పాతనగరంలో మొగల్ పురా నివాసి. అక్కడ అతను కట్టించిన మసీదు ఇప్పటికీ ఉంది. ప్రజలు దానిని సయ్యద్ మౌల్వీ అల్లా వుద్దీన్ మసీద్ అనే పిలుస్తారు. చీతాఖాన్, అబ్బైన్ సాబ్‌లు మరో ముఖ్య అనుచరులు. కోఠీ బ్యాంకు స్ట్రీట్‌లో ఇప్పటికీ ఉన్న మసీదు పేరు "అబ్బైన్‌సాబ్" మసీదు. ఈ తిరుగు బాటులో ముస్లింలతో పాటు హిందువులు కూడా ఉన్నారు. నగరంలో ప్రముఖ ధనిక వర్తకులైన సేఠ్ జయగోపాల్ దాస్, పూరణ్‌మల్ సేఠ్‌లు వారిలో ముఖ్యులు. 1857లో హైద్రాబాద్ రాజ్యంలో ఫిరంగీలకు (అంగ్రేజ్‌లు) వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు హిందూ ముస్లిం ఐక్యతకు "గంగా జమునా తహెజీబ్"కు మంచి ఉదాహరణ.



వీరందరూ కోఠీలో ఉన్న రెసిడెంట్ (ప్రస్తుతం మహిళా కళాశాల) భవనంపై దాడి చేసారు. రెండు రోజులు సంకుల సమరం జరిగింది. కోఠీ బ్యాంక్ స్ట్రీట్‌లో రక్తం ఏరులై పారింది. ఆ వీధిలో ఉన్న సేఠ్ జయగోపాల్ దాస్ భవనంపై తిరుగుబాటు దారులు ఆశ్రయం పొంది రెసిడెంటు భవనంపై కాల్పులు జరిపారు. కాని ఏం ఫాయిదా? ఫిరంగుల బలం ముందు వారు ఓడిపోయారు.

బేగం బజారులోని హిందూ వర్తకుల సహాయంతో వారు బెంగుళూరుకు పారిపోయారు. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో వారిని బంధించి నగరానికి తీసుకు వచ్చారు. విచారణ జరుగుతున్న సమయంలో తుర్రేబాజ్‌ఖాన్ మళ్లీ తప్పించుకుని మెదక్‌జిల్లా తూప్రాన్ వద్ద పోలీసులతో జరిగిన ముఖాముఖి కాల్పులలో వీరమరణం చెందాడు. అతని శవాన్ని నగరానికి తీసుకొచ్చి కోఠీ చౌరస్తాలో మూడురోజులు వ్రేలాడదీసారు. సయ్యద్ మౌల్వీ అల్లా వుద్దీన్‌ను అండమాన్ జైలుకు పంపగా 27 సం॥ల తర్వాత 1885లో అక్కడే అల్లాకు ప్రియమైనాడు. కాకతాళీయంగా అదే సంవత్సరంలో దేశంలో కాంగ్రేసు పార్టీ ఆవిర్భవించింది. సేఠ్ జయగోపాల్‌దాస్, పూరణ్‌మల్ ఆస్తులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వారికి కూడా జీవితఖైదు విధించింది.

రెసిడెన్సీ - కోఠీ - బ్యాంకు స్ట్రీట్‌లోని ప్రతి రాయి, రప్పా ఇప్పటికీ ఆ వీరోచిత పోరాటాన్ని "మౌనగానం" చేస్తూనే ఉన్నాయి. చారిత్రిక స్పృహ ఉన్న వారికి ఇప్పుడు కూడా వినబడుతూనే ఉంది.

బ్రిటిష్ రెసిడెంట్ నివసిస్తున్నందున ఆరోజులలో ఆ ప్రాంతాన్ని రెసిడెన్సీ బజార్ అనేవారు. రాజా ప్రతాప్ గిర్‌జీ "కోఠీ" ఉన్నందున ప్రజలు ఆ వీధిని తర్వాత కాలంలో కోఠీ అన్నారు. కోఠీ అంటే భవనం అని అర్థం. ఆధునిక కాలంలో అనేక బ్యాంకులు అదే వీధిలో ఉండటం వలన ప్రస్తుతం బ్యాంక్ స్ట్రీట్ అని పిలుస్తున్నారు. నగర పాలక సంస్థ కోఠీ చౌరస్తాకు తుర్రేబాజ్ ఖాన్ రోడ్ అని నామకరణం చేసినా ఆ సంగతి ఎవరికి తెలియదు. చాలా కాలం పాటు ఆంధ్రా బ్యాంకు భవనం ముందు పసుపు పచ్చబోర్డుపై నల్లని అక్షరాలతో ఆ పేరు ఉండేది కాని ఇప్పుడు అది కూడా కనుమరుగు అయ్యింది.

ప్రస్తుతం ఇఎన్‌టి ప్రభుత్వ ఆసుపత్రి ఈ రాజాప్రతాప్ గిర్‌జీ కోఠీలోనే ఉన్నది. యూరోపియన్ వాస్తు శైలిలో ఉన్న అందమైన భవనం ఇది. లోపలి అలంకరణ అంతా నిలువెత్తు పాలరాతి శిల్పాలతో సజీవంగా ఉంటుంది. తొలుత ఈ భవనం వికాజీ-పెస్తోంజీ అను పార్సీ సోదరులకు సంబంధించింది. వీరి తండ్రి మొహర్జీ. వీరికి పెస్తోంజీ అండ్ సన్స్ అని ఒక బ్యాంకు మరియు ఒక కాటన్ మిల్లు ఉండేది. అంతేగాక నిజాంకు సంబంధించిన "బెరార్" ప్రాంతపు రెవెన్యూ వ్యవహారాలను వీరు పర్యవేక్షించేవారు. తర్వాత కాలంలో ఈ భవనాన్ని రాజా ప్రతాప్ గిర్జీ కొన్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించిన తర్వాత ఈ భవనాన్ని ప్రభుత్వాసుపత్రికి ఆయన దానం చేసాడు.

1953 డిసెంబర్ పదమూడవ తేదీ ఆదివారం రోజు ఈ ప్రాంగణంలో శ్రీశ్రీ అధ్యక్షతన తెలుగు రచయితలు, కవుల సభ జరిగింది. సురవరం ప్రతాపరెడ్డి ద్వారం నిర్మించబడింది. ఆరుద్ర, ఇంద్రగంటి, పుట్టపర్తి నారాయణాచార్యులు, అభినవపోతన వానమామలై వరదాచార్యులు, దాశరథి కృష్ణమాచార్య మొదలగు వారు హాజరైనారు.

ఈ బ్యాంక్ స్ట్రీట్ వీధిలోని అనేక అందమైన భవనాలు రాజా భగవాన్ దాస్‌కు సంబంధించినవి. ఆంధ్రాబ్యాంకు ఎదురుగా కోఠీ చౌరాస్తాలో ఉన్న మూడంతస్తుల భవనంలో ఈయన నివసించేవాడు. ఆ పక్కనే ఉన్న తాజ్‌మహల్ హోటల్ భవనం కూడా ఈయనదే.

అది చాలా అందమైన పాలరాతిభవనం. 1970లలో దానిని కూల్చి షాపింగ్ కాంప్లెక్సు చేసారు. వీరి పూర్వీకులు గుజరాత్‌లోని మొరేరా గ్రామస్థులు. మొగల్ చక్రవర్తుల కాలంలో ఢిల్లీకి వచ్చి వజ్రాల వ్యాపారం మరియు బ్యాంకు లావాదేవీలు నడిపేవారు. రాజా హరిదాస్ అన్నతను మొదటి నిజాం వెంబడి 1728లో హైద్రాబాద్ నగరానికి వచ్చి కార్వాన్ ప్రాంతంలో స్థిరపడి వజ్రాల వ్యాపారమే కాక నవాబులకు వడ్డీలకు అప్పులిచ్చేవాడు. అతని నలుగురు కొడుకులలో ఒకతనే రాజా బహద్దూర్ భగవాన్ దాస్. ఇతను తన పూర్వీకుల వ్యాపారమే గాక మచిలీపట్నం ఓడరేవు నిర్మాణంలో తెలంగాణా అడవుల నుండి కలపను సరఫరా చేసి కోట్లు గడించాడు. మచిలీపట్నం ఓడరేవును కుతుబ్‌షాహీ నవాబులు నిర్మించారు. ఆ కాలంలో గోల్కొండ నుండి మచిలీపట్నానికి చక్కటి రహదారి ఉండేది. నిజాంల పరిపాలనలో రాజా చందూలాల్ ప్రధానమంత్రి కాలంలో ప్రభుత్వ ఖజానా దివాలా తీసినపుడు ఈ భగ్‌వాన్‌దాస్ కుటుంబానికి సంబంధించిన "సేట్లు" అప్పులిచ్చి ఆదుకున్నారు. కార్వాన్ ప్రాంతంలో వీరికి విలాసవంతమైన అందమైన భవనాలు ఉండేవి. అందుకే వీరిని షావుకార్లు, సేట్లు అనేవారు. 1908లో పురానాపూల్ తెగిపోయి వరదలు వచ్చి కార్వాన్ అంతా మునిగిపోగానే షావుకార్లందరూ భయపడి కోఠీలోని "గుజరాతీ గల్లీ"లో నివసించసాగారు. ఆ విధంగా కోఠీ బ్యాంక్‌స్ట్రీట్‌లోని భవనాలన్నీ రాజా భగవాన్‌దాస్ కుటుంబ సభ్యులవే! గుజరాతీ గల్లీలో ఉన్న ప్రగతి మహా విద్యాలయం, గుజరాతీ బాలబాలికల పాఠశాల వీరు నిర్మించినవే.

వేణీ చిత్రశాల అనే ఫోటోస్టూడియో ఒక చరిత్ర శకలమే. 1947 డిసెంబరు నాల్గవ తేదీన కింగ్‌కోఠీలో నిజాం కూర్చున్న కారుపై ముగ్గురు విప్లవ వీరులు బాంబు వేసారు. వారు నారాయణ్‌రావ్ పవార్, జగదీష్‌ఆర్య, గండయ్యలు. ఆ ముందు రోజు ముగ్గురు తమ మైత్రీ చిహ్నంగా ఈ స్టూడియోకు వెళ్లి ఫోటో దిగారు. ఒకవేళ తాము ఉరికంభం ఎక్కితే ఈ ఫోటో పనికి వస్తుందనుకుని విజయవాడలోని పత్రికా కార్యాలయాలకు పోస్టు చేసారు. అదృష్టం కొద్దీ ఆ ముగ్గురు బ్రతికి బట్ట కట్టినారు.

ఆంధ్రాబ్యాంకు ఎదురుగా నీలకంఠం నర్సిమ్ములు బట్టల దుకాణం యాభై సంవత్సరాల క్రితం చాలా ఫేమస్. పెళ్లిళ్లకు సంబంధించిన పట్టుచీరెలు, పట్టుబట్టలు గ్రామాల నుండి వచ్చి ఇక్కడే కొనేవారు. తర్వాత వలసల వరదలో చందనా బ్రదర్స్, బొమ్మనా బ్రదర్స్, కళానికేతన్లు వచ్చి స్థానికుల దుఖాణాలన్నీ దెబ్బతిన్నాయి. ఆ పక్కనే తాజ్‌మహల్ హోటల్. ఆ విశాలమైన భవనం పాలరాతి మెట్లు ఎక్కి కమ్మని మసాలా దోసె ఘుమఘుమలతో లోపలికి ప్రవేశిస్తుంటేనే తబ్యత్ ఖుష్ ఐపోయేది. ఈ హోటల్‌లో ప్రతి సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు కలుసుకుని జాతీయ అంతర్జాతీయ రాజకీయాలపై చర్చించేవారు. ఇప్పటి కాంగ్రేసు నాయకుడు జైపాల్‌రెడ్డి అప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు క్రమం తప్పకుండా వచ్చేవాడు. ఇప్పుడు ఆ వైభవం మాయమై అగ్గిపెట్టె లాంటి తాజ్‌మహల్ మిగిలిపోయింది.

ఇంకొక నాలుగడుగులేస్తే అక్కడ వేణీ చిత్రశాల అనే ఫోటోస్టూడియో ఉండేది. అది కూడా ఒక చరిత్ర శకలమే. 1947 డిసెంబరు నాల్గవ తేదీన కింగ్‌కోఠీలో నిజాం కూర్చున్న కారుపై ముగ్గురు విప్లవ వీరులు బాంబు వేసారు. వారు నారాయణ్‌రావ్ పవార్, జగదీష్‌ఆర్య, గండయ్యలు. ఆ ముందురోజు ముగ్గురు తమ మైత్రీ చిహ్నంగా ఈ స్టూడియోకు వెళ్లి ఫోటో దిగారు. ఒకవేళ తాము ఉరికంభం ఎక్కితే ఈ ఫోటో పనికి వస్తుందనుకుని విజయవాడలోని పత్రికా కార్యాలయాలకు పోస్టు చేసారు. అదృష్టం కొద్దీ ఆ ముగ్గురు బ్రతికి బట్ట కట్టినారు.

కొంచెం దూరంలో దానికి ఎదురుగా ఫిరోజ్ గాంధీ పార్కు. దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భర్త పేరుతో వెలిసింది. ఇప్పటికీ చమన్ ఉంది కాని ఆ పేరు ఎవరికీ తెలియదు. తర్వాత నాలుగడుగులు నడిస్తే ఎడమవైపు చింతలూరి ఆయుర్వేదం వైద్యశాల. దీని పక్కన సెంట్రల్ బ్యాంకులోపల రావూస్ ట్యుటోరియల్. దానికి సరిగ్గా ఎదురువైపు మేడమీద యస్.యస్.ఆర్ ట్యుటోరియల్. నగర ప్రజలకు అక్షర భిక్ష పెట్టిన ట్యుటోరియల్స్ ఇవి. యస్.యస్.ఆర్. ట్యుటోరియల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావ్. జాతీయోద్యమంలో పాల్గొన్న దేశభక్తుడు. సుల్తాన్ బజార్ ప్రభుత్వ పాఠశాలకు హెడ్‌మాస్టర్‌గా పనిచేసాడు. వీటన్నింటినీ దాటి ఆబిడ్స్ వైపు కొంచెం ముందుకెళ్తే కుడివైపున్న భవనంలో రుస్తుం బార్ అండ్ రెస్టారెంట్ ఉండేది. అది 1885లో ప్రారంభం అయ్యింది. ఆంగ్లేయుల కోసం అది స్థాపించబడి నాలుగైదేళ్ల క్రితం వరకు నడిచి ఇప్పుడు మూలబడింది. దీని ప్రత్యేకతలు చాలా ఉండేవి. మైనర్లకు అందులో అనుమతి లేకపోకపోయేది. మేలిమి రకాలైన విదేశీ మద్యాలు సరసమైన ధరలకు సరఫరా అయ్యేవి. కౌంటర్లో యజమానే స్వయంగా కూచునేవాడు. ఎవరైనా మూడోపెగ్గు దాటితే ఇక వారికి మళ్లీ ఇచ్చేవాడు కాదు. ఎవరైనా అతిగా తూలుతుంటే లేదా స్పృహ తప్పే దశలో ఉంటే రిక్షా పిలిపించి అందులో కూచోబెట్టి జాగ్రత్తగా ఇంటికి చేర్చేవాడు.

రుస్తుం బార్ దాటితే ఎడమ వైపు ట్రూప్స్ బజార్ చౌరాస్తాలో అబ్బన్ సాబ్ మసీద్. 1857 విప్లవ వీరుడు. కట్టించిన మసీదు అది. కొంచెం ముందుకు పోతే సాగర్ టాకీస్. (అది ఇప్పుడు లేదు) ఆ తర్వాత ఆబిడ్స్ చౌరాస్తా.

రెసిడెన్సీ బజార్ - కోఠీ - బ్యాంక్ స్ట్రీట్ ఇవన్నీ కాదని ఇప్పటికైనా **"తుర్రేబాజ్ ఖాన్ రోడ్" అని పిలుద్దామా?**

*(షహర్ నామా (హైద్రాబాద్ వీధులు - గాథలు) పుస్తకం నుంచి)*

**-పరవస్తు లోకేశ్వర్,**
m: 91606 80847
e : lokeshwar.hyderabadi@gmail.com

## అలనాటిమేటి తెలంగాణ శాసనాలు-9

# విష్ణుకుండిన గోవిందవర్మ

## హైదరాబాదు ప్రాకృత బౌద్ధశాసనం (క్రీ.శ.4వ శతాబ్ది)

సిద్ధార్థుడు బుద్ధుడైన తరువాత శుద్ధోధనుని కోరికపై కపిలవస్తు మహానగరాన్ని సందర్శించటానికి అంగీకరించాడు. సిద్ధార్థ - గౌతముడు మళ్ళీ మనమధ్యకొస్తున్నాడని తెలుసుకొన్న శాక్యులంతా ఆనందపరవశులైనారు. ఆనోటా, ఈనోటా విన్న రాహులుడు, ఏడేళ్ల తరువాత తన తండ్రిని మొదటిసారిగా చూడబోతున్నందుకు ఆక్షణం ఎప్పుడొస్తుందా అని ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాడు. ఈ సంగతి తెలిసి పరమానందభరితయైన యశోధర ఇల్లూ, వాకిలీ అందంగా అలంకరించటంలో నిమగ్నమై తన్ను తాను మరచిపోయింది. 'అమ్మా నా తండ్రి, బుద్ధ భగవానులవారొస్తు న్నారటగా ఆయన ఎలా ఉంటారో కొంచెం చెప్పవా' అని రాహులుడు అడిగినపుడుగానీ యశోధర మళ్లీ ఈలోకంలోకి రాలేదు. 'అవును రాహులా! నీ తండ్రి బుద్ధ భగవానులు మన నగరానికి వస్తున్నార'ని సంతోషం వెళ్లబుచ్చుతూ చెప్పింది యశోధర. 'బుద్ధ భగవానులు ఎలా ఉంటారో చెప్పమ్మ' అని మళ్లీ అడిగిన రాహులునితో 'నాయనా నీ తండ్రి నరసీహుడు. నరుల్లో సింహంలాంటి వాడు' అని చెప్పి తన పనిలో తాను మునిగిపోయింది. ఈ వివరాలన్ని ఉన్న నరసీహగాథను విన్న బౌద్ధేతర వాదులు 'నరసీహ' పదాన్ని గ్రహించి సగం నరుడు, సగం సింహం రూపాలను కలగలిపి నరసింహుడెవరోకాదు విష్ణుమూర్తి మరో అవతారమే నన్నారు. అప్పట్నించి నరసింహుడు మహా బలవంతుడ (అహోబలుడ)ని, ఉగ్రుడైన నరసింహుడు చల్లబడటానికి కొండ గుహల్లోనే నివసించాడంటారు. ప్రతి సంవత్సరం వైశాఖ పున్నమినాడు ప్రజలందరూ కలిసి ఉత్సాహంగా జరుపుకొనే బుద్ధజయంతి ఉత్సవాలనాడే నృసింహజయంతిని జరుపుకొనే సంప్రదాయం వచ్చింది. అహోబిలం, మంగళగిరి, భీమునిపట్నం (పావురాళ్ళ కొండ), సింహాచలం మొదలైన నరసింహ క్షేత్రాలన్నీ ఒకనాటి బౌద్ధ స్థావరాలే.



ప్రాకృత శాసనం ఉన్న కొనగుండ్ల

హైదరాబాదు నగరం నడిబొడ్డున మూసీ తీరానగల చైతన్యపురిలోని కొండగుహల దగ్గరున్న క్రీ.శ.నాలుగో శతాబ్దం నాటి బౌద్ధారామం ముప్పయ్యేళ్ళ క్రితం (1979-80 ప్రాంతంలో) కొసగుండ్ల నరసింహస్వామి ఆలయమైంది.

చైతన్యపురికి దక్షిణానున్న మూసీ ఒడ్డున వెలసిన న్యూమారుతీనగర్, ఫణిగిరి, గౌడ్ కాలనీల్లో ఇళ్ల కోసం పునాదులు తీసినప్పుడల్లా పగిలిన ఇటుకలు నలుపు-ఎరుపు, ఎరుపు రంగు నగీషీగల కుండపెంకులు బయటపడుతూనే ఉన్నాయి. శాత వాహన, ఇక్ష్వాకు, విష్ణుకుండిన (క్రీ.శ. 2 నుంచి క్రీ.శ.5వ శతాబ్దాలు) కాలాలకు చెందిన ఈ పురావస్తువులు ఈ ప్రాంతం ప్రాచీన జనావాసంగా ఉండేదని రుజువు చేస్తున్నాయి.

1979-80 సం॥లో స్థానికులు కొసగుండ్లపై ఏవో రాతలున్నాయని గుర్తించి, పురావస్తుశాఖకు తెలియ జేయగా, ప్రముఖ శాసన పరిశోధకులు పి.వి.పరబ్రహ్మశాస్త్రి, ఆ శాసనం నకలు తీసి పరిశోధించి, అది క్రీ.శ.4వ శతాబ్దానికి చెందిన బ్రాహ్మీ అక్షరాలతో నున్న ప్రాకృత శాసనమని తేల్చి చెప్పారు. అంతేకాదు. అక్కడొక బౌద్ధ విహారముండేదని విష్ణుకుండిన రాజ్య స్థాపకుడైన గోవిందవర్మ తన పేర నిర్మించిన బౌద్ధ విహార నిర్వహణకు కొన్ని దానాలను కూడా చేశాడని తెలియజేశారు.

శాతవాహన, ఇక్ష్వాకుల తరువాత బౌద్ధానికి రాజాదరణ లభించింది విష్ణుకుండినుల కాలంలోనే. విష్ణుకుండిన మొదటి గోవిందవర్మ పట్టపురాణి పరమభట్టారిక మహాదేవి ఇంద్రపాలపురం (నల్లగొండజిల్లా తుమ్మలగూడెం)లో తన పేరిట ఒక మహావిహారాన్ని నిర్మించి, అక్కడ నివసించే చతుర్దిశార్యవరభిక్షు సంఘానికి భోజనం,



చైతన్యపురి (ఫణిగిరి)లోని గోవిందరాజ బౌద్ధ విహారం దగ్గర కనుగొన్న ప్రాకృతశాసనంలో ఇలా ఉంది.

***'పురిమివిదాలపాదం హులావాసం పుబగిరి మహా***

***విహారపతిథాపకస వసుదేవసిరిదామస మహా***

***వీతరాగస పిండపాతిక ధమధరస***

***పరంపరాగతన బంరదేవ థవిర శిసేన భదంత***

***సంఘదేవేన గోవిద్దం రాజవిహారస గంధక చీవరక***

***...త సెల సంవాసధ ఘరంపతిథాపితమ్'***

నీటి ఏర్పాట్లు, ధూప. దీప, గంధ, పుష్పాలకు, కట్టడాల మరమ్మతులకూ అవసరమైన నిధుల కోసం తన భర్త గోవిందవర్మ చేత ఎర్మదల, పెన్కపఋ అనే గ్రామాలను దానం చేయించింది. ఇంతేకాదు, ఇతరచోట్ల కూడా ఆమె ఇంకా స్థూప, చైత్య, విహారాలను నిర్మించి బౌద్ధ భిక్షువుల కోసం శయనాసనాలను కూడా కల్పించి సర్వజీవరాసుల హితాన్ని కోరే బౌద్ధం పట్ల తన మక్కువను తెలియజేసింది.

సిద్ధార్థ గౌతముని జీవితాన్నీ, అంతకు మించి బౌద్ధాన్నీ బాగా చదువుకొన్న గోవిందరాజు గొప్ప బౌద్ధమతాభిమాని. బౌద్ధ ధమ్మ ప్రచారానికి పూనుకొని, తన పాలనలోని అన్ని జిల్లాలోనూ, స్థూపాలను మనోహరంగా నిర్మించాడు. చైత్యాలను చక్కగా అలంకరించాడు. తాను "సకల సత్వధాతుత్రాణాయోత్పాదిత మహాబోధి చిత్తుడనని" శాసనాల్లో ప్రకటించుకొన్నాడు. విష్ణుకుండిన చివరి రాజైన రెండవ విక్రమేంద్రవర్మ (క్రీ.శ.6వ శతాబ్ది) పరమభట్టారిక మహాదేవి నిర్మించిన విహారంలో నివసించే భిక్షవుల కోసం ఇరుండేర అనే గ్రామాన్ని దానం చేశాడు. అంతేకాదు. ఒక శాసనంలో గోవిందవర్మ గుణగణాలను వివరిస్తూ, అతడు "షడభిజ్ఞ ప్రాతీహార్యదర్శనాను గ్రహజనిత సుగతశాసనాభి ప్రసాదుడనియూ, మహా విహార ప్రతిష్ఠాపనాధిగత అనంత పుణ్యసంభారుడనీ" విక్రమేంద్రవర్మ పేర్కొన్నాడు. ఇతని సామంతుల్లో ముఖ్యుడైన పృథ్వీమూలుని కొడుకు హరివర్మ కూడ గుణపాశపురంలో ఒక విహారాన్ని నిర్మించాడు. విష్ణుకుండినుల కాలంలో వైదిక మతం పుంజుకొన్నా బౌద్ధమతం జనరంజకంగానే కొనసాగింది.

చైతన్యపురి (ఫణిగిరి)లోని గోవిందరాజ బౌద్ధ విహారం దగ్గర కనుగొన్న ప్రాకృత శాసనంలో..

***'పురిమివిదాలపాదం హులావాసం పుబగిరి మహా***

***విహారపతిథాపకస వసుదేవసిరిదామస మహా***

***వీతరాగస పిండపాతిక ధమధరస***

***పరంపరాగతన బంరదేవ థవిర శిసేన భదంత***

***సంఘదేవేన గోవిద్దం రాజవిహారస గంధక చీవరక***

***...త సెల సంవాసధ ఘరంపతిథాపితమ్'*** అని ఉంది.

క్రీ.శ. 4వ శతాబ్దినాటి ఈ శాసనంలో అక్కడ గోవిందరాజ విహారముందనీ, అందులో పిండపాతకశాఖకు చెందిన థేరవాద బౌద్ధ భిక్షులుండేవారనీ, పిండపాతిక, ధమ్మధరుల పరంపరకు చెందిన బంరదేవుడనే బౌద్ధాచార్యుని శిష్యుడైన భదన్తసంఘదేవుని ఆధ్వర్యంలోనున్న భిక్షువులకు అవసరమైన గంధం, చీవరాల (భిక్షువు వంటిని కప్పుకొనే ఉత్తరాసంగ, నడుముకు చుట్టుకొనే అంతరవాసక, భుజాలమీదుగా పైన కప్పుకొనే సంఘాటి అనే మూడు బట్టల్ని త్రిచీవరాలంటారు) నందించే వారికోసం రాతితో కట్టిన ఆవాసాన్ని దానం చేసిన వివరాలున్నాయి.

విష్ణుకుండినులు, శాసనాల్లో వారు శ్రీపర్వతస్వామి పాదానుద్యాతులమని చెప్పుకొన్నారు. మహాయాన బౌద్ధ కేంద్రంగా అంతర్జాతీయఖ్యాతి గడించిన నాగార్జునకొండకు శ్రీపర్వతమని పేరున్నట్లు ఇక్ష్వాకుల శాసనాలు కోడైకూస్తున్నాయి. మహాకారుణికుడైన బుద్ధభగవానుడే శ్రీపర్వతస్వామి. అతడే వారి కులదైవం. సర్వస్వం పరిత్యాగం చేసిన గోవిందవర్మ తన ఆదాయాన్ని భిక్షు ద్విజానాథయాచక వ్యాధిత దీనకృపణజనోపభుజ్యమానంగా ఖర్చుపెట్టి వారి కోసం అనేక ఆయతన, విహారాలను నిర్మించిన పరమసౌగతికుడు.

ఇటీవల మల్‌తుమ్మెద వద్ద ఎం.ఎ.శ్రీనివాసన్, శంకరరెడ్డిల బృందం కనుగొన్న క్రీ.పూ.3వ శతాబ్ది శాసనం మునులగుట్ట వద్ద సునీల్ సముద్రాల, శ్రీరామోజు హరగోపాల్ వెలుగులోకి తెచ్చి క్రీ.పూ.2-1నాటి బ్రాహ్మీశాసనాలు నుంచి కోటలింగాల, ధూళికట్ట, మొక్కాట్రావుపల్లి, ఫణిగిరి, పెద్దబంకూరు, నేలకొండపల్లి, బెక్కల్లు, కరీంనగర్‌లలో దొరికిన బ్రాహ్మీ, సంస్కృత, తెలుగు బౌద్ధ శాసనాలు. తెలంగాణలో బౌద్ధ ధర్మం వేళ్లూనుకొని, విస్తరించిన నేపథ్యాన్ని వివరిస్తున్నాయి. చైతన్యపురిలోని గోవిందరాజ విహార ఉనికి, హైదరాబాదు నగర చరిత్రకు తిరుగులేని సాక్ష్యాన్నందించింది. ఈ శాసనంలో పిండపాతిక (బుద్ధుడు చెప్పిన 13 ధూతంగాలలో (ప్రమాణాలు)) ఒకటి. అంటే బౌద్ధ భిక్షువులు భిక్ష కోసం వెళ్లటం. గృహపతులు తమ భిక్షాపాత్ర (పట్టి)లో జారవిడిచే (పిండాలను) భోజన పదార్థాలను స్వీకరించటం. అన్ని బౌద్ధ శాఖల భిక్షువులు ఆనాడు పిండపాతిక ఆచారాన్ని పాటించారు. ఈ శాసనంలోని మరో పదం

– పుబగిరి మహా విహారం. పూర్వగిరి మహావిహారం. దీన్ని చాలా మంది ఒడిషాలోని పుబ్బగిరి గానూ, మరికొందరు విజయవాడ దగ్గరి ఫెనుమాక – ఉండవెల్లి కొండగానూ, మరికొందరు కడపజిల్లా పుష్పగిరి గానూ గుర్తించారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం రావాల్సి ఉంది. ఆ పుష్పగిరి మరో విహారాన్ని ప్రతిష్టాపించిన వసుదేవసిరిదాముడు, ధమధర (బుద్ధ ధర్మం తెలుసుకొని ప్రచారం చేసే ఆచార్యుల పరంపరకు చెందిన వాడని, అతడు మహావీతరాగుడని (అన్ని బంధాల నుంచి విముక్తుడైన వాడని), ఇంకా బంర(హ)దేవ స్థ విరుని శిష్యుడైన భదంత (గౌరవనీయ) సంఘ దేవుని ప్రస్తావన తొలిసారిగ ఈ శాసనంలోనే ఉంది. గంధం అన్న పదం, బుద్ధ, స్థూప, బుద్ధపాద వందన సందర్భాల్లో ధూప, దీప, గంధ సమర్పణ అనే మహాయాన సంప్రదాయాన్ని సూచిస్తున్నందున, గోవిందరాజ విహారంలో థేరవాద, మహాయాన బౌద్ధశాఖలు తమ కార్యకలాపాలు నిర్వహించేవని చెప్పొచ్చు. తొలిసారిగ, క్రీ.శ.4వ శతాబ్ది బ్రాహ్మీ శాసనం, ఇంకా పిండపాతిక పరంపరను, ఆనాటి తెలంగాణలో బౌద్ధం గురించి, బౌద్ధాచార్యుల గురించి తెలియజేస్తున్నందున, **ఈ శాసనం తెలంగాణ శాసనాల్లో మేటి శాసనం.**

ఈ శాసనంపై పరిశోధన చేసిన డా. పి.వి.పరబ్రహ్మశాస్త్రి, డా. ఎన్. ముకుందరావు, శ్రీ బి.యన్.శాస్త్రి, పునఃపరిశోధన చేసిన ద్యావనపల్లి సత్యనారాయణ, శ్రీరామోజు హరగోపాల్‌గార్లకు ధన్యవాదాలు.

విష్ణుకుండిన రాజుల తొలినాళ్లలో నిర్మించిన ఈ బౌద్ధ విహారం వద్ద గల ఈ శాసనం వల్ల హైదరాబాదు నగర చరిత్ర నాలుగు వందల సం॥ల నుంచి 16 వందల సంవత్సరాలకు పోయింది.

–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి
m : 9848598446
e : nagireddy@malaxmi.in




పై పుస్తకాలు లభించు చిరునామా :
టీఆర్‌సి 3-6-712/2, స్ట్రీట్ నెం.12, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88. Email: trchyd@gmail.com







# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ

హైదరాబాద్ (Regd. 720/1982)

## బాల చెలిమి

పిల్లల వికాస పత్రిక

### తెలంగాణ బడి పిల్లల కథలు







పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు – ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం. పిల్లలలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాల సాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. **'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ'** తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో వెలువరించింది.







**10 పుస్తకాల సెట్ ధర రూ. 330 • తగ్గింపు ధర రూ. 300**

ప్రతులకు

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.
మరియు
'భూపతి సదన్' 3-6-716,
స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88

*email: edit.chelimi@gmail.com*
*website : www.balachelimi.com*













## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు
























# సామ్యవాద శాస్త్రవేత్త - సైన్స్ రచయిత

జీవితంలో పొందలేకపోయిన వాటి గురించి చాలామంది విచారిస్తూ ఉంటారు. సాధించలేకపోయిన వాటిని పదే పదే తలచుకుని దిగులు చెందుతూ ఉంటారు. గతం గుర్తుచేసుకుని, బాధను దిగమింగుకుంటూ కూడా కొందరు ఉంటారు. అట్లాంటివారు ఎప్పుడైనా శాస్త్రవేత్తల గురించి, సైన్సు రచనలు చేసే వారి గురించి కొద్దిగా చదివితే ఊరట పొందవచ్చుననిపిస్తుంది. పాపులర్ సైన్సు రచనలో ఎంతో పేరు ప్రఖ్యాతి పొందిన, స్వయంగా పలు శాస్త్ర సంబంధిత అంశాల గురించి శోధించి చెప్పిన జేబీఎస్ హాల్డేన్‌ను చదివినప్పుడు చాలా విషయాలు గురించి బెంగ తొలగిపోయింది నాకు. జీవితపు ఏ మూలనో ఏర్పడ్డ వెలితి, అసంతృప్తి మటుమాయమై పోయింది.



నాకు నేను జీవితం గురించి ఏమి ఆలోచిస్తాను? ఏమి ఆశిస్తున్నాను అనే ప్రశ్నవేసుకుని ఆయన ఎంతో సరళమైన సమాధానం చెప్పుకున్నాడు. జీవితానికి కావలసింది తిండి, నీరు, బట్టలు, ఆవాసం అని తేల్చి చెప్పాడాయన. ఇందుకోసం ఆయన మొట్ట మొదట పని కావాలంటాడు. అలాగే పనికి గౌరవప్రదమైన వేతనం కూడా అవసరమంటాడు. ఆనందమంటే మరి ఏమిటో అనుకునేరు – అది చిన్న చిన్న సంతోషాల మొత్తం కాదు. అసలు ఆనందమంటే ఆటంకం, అవరోధం లేకుండా సాగాల్సిన పని లేదా కార్యక్రమం అన్నాడు. ఆ విధంగా పనిని తొలి ప్రాధాన్యంగా గుర్తించాడు. పని చేయటం ద్వారా ఆనందం, సౌఖ్యాలు రెండూ దొరుకుతాయని కూడా భావించాడు హాల్డేన్ మహనీయుడు. కఠినమైనదే అయినా పని, శ్రమ ఆసక్తికరంగా ఉంటుందంటాడు. పని ఎప్పుడూ ఫలాలను అందజేస్తుందని ఆయన అభిమతం. తాను అనుకున్న పనిని ఎంచుకుని చేసుకోగలిగిన వెసులుబాటు, అదృష్టం తనకు దక్కిందని చెపుతూ సైన్సు రచయితల నుంచి వైదొలగదలిస్తే, యుద్ధ వార్తలను అందించే పాత్రికేయుడిగా అది కాదనుకుంటే పిల్లలు కథలు రాసే బాల సాహితీవేత్తగా అది కూడా వద్దనుకుంటే రాజకీయ ఉపన్యాసకుడిగా పనిచేయగల వెసులు బాటు తనకుందని సంతోషిస్తాడు.

జీవితంలో పని తరువాత ఆయన కోరుకున్నది స్వేచ్ఛ. ఎక్కువ మంది కంటే మరింత అధిక స్వేచ్ఛను ఆశించాడు. ముఖ్యంగా భావప్రకటనా స్వేచ్ఛను కోరుకున్నాడు. తాను ఏమనుకుంటున్ననది ఏమి ఆలోచిస్తున్నది రాసే, మాట్లాడే స్వేచ్ఛను హాల్డేన్ అభిలషించాడు.

స్వేచ్ఛ తరువాత హాల్డేన్ ఆరోగ్యం కావాలంటాడు. అడపా దడపా వచ్చే తలనొప్పి, పంటినొప్పులతో ఇబ్బంది ఏమీ లేదంటాడు. ఆ మాటకొస్తే ప్రతి ఏడేళ్లకు ఏదైనా తీవ్ర అనారోగ్యం కలిగినా ఫరవాలేదంటాడు. ఏ అనారోగ్యం ఎట్లా కలిగినా పని చేసే శక్తి సామర్థ్యాలతో ఉండాలంటాడు. పని నుంచి కొంత సేదదీరే స్వల్ప ఆనంద సంతోషాలుండాలి. నేను పనిచేసే స్థితిలో లేనప్పుడు మరణించటం పెద్ద విషయమేమీ కాదంటాడు. పని పట్ల ఆ శాస్త్రవేత్తకున్న నిబద్ధత అటువంటిది.

స్వేచ్ఛ ఆరోగ్య విషయాల తరువాత హాల్డేన్ పండితుడు స్నేహాన్ని అధికంగా కోరుకున్నాడు. స్నేహితులు కూడా తాను కలిసిపనిచేసే రంగాలయిన శాస్త్ర, రాజకీయ రంగాలతో సన్నిహితులు, కాబ్రేడ్లు వీరి స్నేహం ఆశించాడు. అంతా సమస్కంధులుగా ఉంటే సమాజాన్ని కోరుకున్న హాల్డేన్ తాను ఇతరులను విమర్శించే, ఇతరులు తనను విమర్శ చేయగల సమానత్వం ఉండాలంటాడు అందరి మధ్య. ముందుగానీ, తరువాత గానీ ఎటువంటి విమర్శ, చర్చ లేకుండా ఎవరో ఒకరు ఆదేశిస్తే విధేయంగా అంగీకరించాలనుకునే వారితో నాకు స్నేహం పొసగదు. అలాగే నా ఆదేశాలను విమర్శకు పెట్టకుండా అంగీకరించే వారితో కూడా నాకు స్నేహం కుదరదు అని నిక్కచ్చిగా చెపుతాడు. తనకంటే అతి పేదలతో లేదా ధనికులతో స్నేహం చేయడం చాలా కష్టంగా ఉంటుందంటాడు. ఈ నాలుగంశాలు సాధారణ మానవ అవసరాలు అనే అవగాహన హాల్డేన్ కలిగి ఉన్నాడు.

వీటితోపాటు సాహసం కూడా ఉండాలంటాడు. ప్రమాదం, సాహసవంతం కాని ఈ జీవితం తాలింపు లేని కూరలాంటిదని భావిస్తాడు. అయితే ఎవరైనా తమ జీవితం ఉపయోగకరం, ఫలప్రదం అని భావించినప్పుడు రిస్క్‌కోసం రిస్క్ చేయటం తగదనే హితవు కూడా చెపుతాడు.

తాను డిమాండ్ చేయకుండా అభిలషించే అంశాలు కూడా కొన్ని ఉన్నాయి. కొన్ని పుస్తకాలతో కూడిన సొంత గది, మంచి పొగాకు, ఓ కారు, రోజు వారీ స్నానం, చిన్న ఉద్యానవనం, స్నానం

చేయడానికి పూల్, బీచ్ లేదా నది సమీపంలో ఉంటే చాలు. అయితే ఇవి అందుబాటులో లేకపోయినా సంతోషంగానే ఉంటానంటాడు.

తాను కోరుకున్నది, అభిలషించినవన్నీ దొరికినందున తాను అదృష్టవంతుడిననే భావిస్తాడు. తాను వేటిని ముఖ్య అవసరాలు అని భావిస్తాడో అవి తన సహచరులు ఆనందించలేరు. వారికవి అందుబాటులోనూ లేవంటాడు. వారు అసంతోషంగా ఉండటం తనకేమీ సంతోషదాయకం కాదంటాడు.

భూమండలం మీద ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు పని చేయడాన్ని అమితంగా ఇష్టపడ్డాడు. శ్రామికులు తమ శ్రమ ఫలాన్ని తామే అనుభవించటం కావాలి తప్ప తమ శ్రమ ఇతరులకు లాభాలను సంపాదించిపెట్టేది కాకూడదు అని భావించాడు. తాను శాస్త్రవేత్త అయినప్పటికీ తన పని పట్ల తనకొక ఫిర్యాదు కూడా ఉండిపోయింది. అదేమంటే తన పని అనుప్రయుక్తం కాదు. తాను జీవశాస్త్రవేత్తగా ఎన్నో నూతన సత్యాలను / వాస్తవాలను ఆవిష్కరించాడు. కానీ వాటి నుండి ఏ ఉపయోగమూ పొందలేకపోయింది. సమాజం మొత్తానికి అవి ఉపకరించినా విడి వ్యక్తులను తాను ఆవిష్కరించిన సత్యాల వల్ల ఏ ప్రయోజనమూ లబ్ధీ లేకుండా పోయింది.

తాను చేసే పనులు, పరిస్థితులను తానెలా నియంత్రణలో ఉంచగలుగుతున్నాడో, శ్రామికులు కూడా తమ పని స్థలాల్లో పరిస్థితులను నియంత్రించగలిగి ఉండటాన్ని చూడాలని భావించాడు. తనను తాను సామ్యవాదిగా ప్రకటించుకున్న హాల్డేన్ పరిశ్రమలను పారిశ్రామికులు నియంత్రిస్తూ ఉండాలంటాడు. స్వేచ్ఛ వర్క్‌షాప్ నుండే మొదలు కావాలంటాడు. సాధ్యమైనంతగా స్త్రీ పురుషులు ఆరోగ్యవంతులుగా ఉండాలంటాడు. కూడు, గూడు, వైద్య సదుపాయం అటు రాశిలోనూ వాసిలోనూ ఉండాలి. ఆధునిక సాంకేతిక మానవ జీవశాస్త్రం కోరినది సమకూర్చ గలిగేదిగా ఉండాలని భావించాడు.

తాను వర్గ పీడనను, లైంగిక పీడనను అంతం చేయాలని భావించాడు. వర్గ, లింగ బానిసత్వం అంతమైనప్పుడే నిజమైన సోదరత్వ భావన పుడుతుందని అప్పుడే సమానత సాధ్యమవుతుందని భావిస్తాడు. అటు వర్గ పీడన, ఇటు స్త్రీల అణచివేత కొనసాగటానికి కారణం ఆర్థికమేనని చెపుతూ, ఇవి అంతం కావాలంటే ఆర్థిక రంగంలో విప్లవం రావాలని ఆశించాడు.

తాను ఏమే వెసులుబాట్లు, సౌకర్యాలు పొందుతూ ఉన్నాడో అవన్నీ తన సోదర ప్రజానీకం పొందాలని ఆశించడం ద్వారా తాను సోషలిస్టునని హాల్డేన్ నిర్ద్వంద్వంగా పేర్కొంటాడు. అయితే సోషలిజం తక్షణమే అన్నిటినీ సమకూర్చి పెట్టదు. యూరప్ అంతటా పెట్టుబడిదారీ విధానం కూలదోయబడి శ్రామికులు అధికారంలోకి వస్తే చూసి పరమానందంగా కన్ను మూస్తానంటాడు.

తనకు కావలసిన జాబితాలోంచి కొన్ని లోపించాయి అని చెపుతాడు హాల్డేన్. వాటిల్లో శాంతి, భద్రత. వీటిని సాధించటం క్లిష్టమైన పరిస్థితులలో ఇవి ఉండాలని ఆశించటం నిరర్ధకం అంటాడు. ఫాసిజం అనేది ఒక సజీవ వాస్తవికత. హిట్లర్, ముస్సోలినీలు బహిరంగంగా ప్రకటించి, వారి చర్యల ద్వారా నిరూపించింది ఒక్కటే. అది యుద్ధం.

యుద్ధం వ్యాపిస్తోంది ప్రస్తుతం. అది ప్రపంచం మొత్తానికీ ప్రాకదని, అది 1914 నుండి 1917 వరకు ప్రాకినట్లు వ్యాప్తిచెందదని విశ్వసించాడు. ఫాసిజం అంతమయ్యే దాకా పరిపూర్ణ శాంతి చేకూరదనే బలంగా హాల్డేన్ విశ్వసించాడు.

పని, ఆహారం, స్వేచ్ఛ, ఆరోగ్యం, స్నేహం ఇవి ఆయన ఆశించినవి. తాను నివసించే సమాజానికి సామ్యవాద అవసరం ఎంతయినా ఉందన్నాడు. ఆ నిబద్ధతతోనే అనేక శాస్త్ర సత్యాలను ఆవిష్కరిస్తూ, సైన్సు రచనలతో సుప్రసిద్ధుడయ్యాడు. అట్లాంటి శాస్త్రవేత్తలు, సైన్సు రచయితలు అరుదు.

– డా॥ ఆర్. సీతారామారావు
m : 9866563519
e: sitametaphor@gmail.com

## పర్యావరణంపై ప్రత్యేక వ్యాసాలు




మన **దక్కన్‌ల్యాండ్** మాసపత్రికలో పర్యావరణం, వారసత్వం, విపత్తుల నివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల పట్ల దృష్టి సారించాలని దక్కన్‌ల్యాండ్ ఎడిటోరియల్ బోర్డు భావిస్తున్నది. ఇందుకు మీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం.

**రచయితలు పై అంశాల మీద లోతైన విశ్లేషణలు, విషయాలతో తమ కథనాలను పంపగలరు.**

**చిరునామా :**

TELANGANA RESOURCE CENTRE

**DECCAN LAND : "CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com www.deccanland.com

# అంగారకుడిపై తరగని మానవుని మమకారం..!!

## జీవాన్వేషణ కోసం వరుస కడుతున్న అంతరిక్ష నౌకలు..!!



(గత సంచిక తరువాయి)

ఈ నేపథ్యంలో ఇటీవల యూఏఈ, చైనా, అమెరికాలు అంగారకుని మీదకు అంతరిక్ష నౌకలు పంపించాయి. వాటి గురించి కాస్త వివరంగా తెలుసుకుందాం.

### యూఏఈ మొట్టమొదటి మార్స్ మిషన్ – హోప్

10 లక్షల జనాభా (1 మిలియన్) కలిగిన అతిచిన్న మరియు ధనిక దేశం యూఏఈ అంగారకుడి మీదకు అంతరిక్ష నౌకను పంపి, ఆ ఘనత సాధించిన 5వ దేశంగా (అమెరికా, రష్యా, యూరోపియన్ యూనియన్, ఇండియాల తర్వాత) చరిత్ర సృష్టించింది. యూఈఏ అంగారకుడి మీదకు పంపిన అంతరిక్ష నౌక (Space Craft)పేరు **అల్ అమల్**. దీనినే ఆంగ్లంలో **"హోప్"** (విశ్వాసం) అని పిలుస్తారు.

యూఏఈ మొదట తన మార్స్ మిషన్‌ని జులై 2014లో ప్రకటించింది. తర్వాత యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, అరిజోనా, బర్క్లీ, కొలరెడో తదితర అమెరికా విశ్వవిద్యాలయాల సహకారంతో యూఏఈలోని మొహమ్మద్ బిన్ రషీద్ స్పేస్ సెంటర్ నందు దీనిని అభివృద్ధి పరిచారు. 2020, జులైలో జపాన్‌లోని తనెగషిమా అంతరిక్ష కేంద్రం నుండి H-IIA రాకెట్ ద్వారా ప్రయోగించారు. హై రిజల్యూషన్ కెమెరా, స్పెక్ట్రోమీటర్‌తో పాటు మూడు రకాలైన పరికరాలను అంతరిక్ష నౌక తనతో పాటు మోసుకెళ్ళింది.

"హోప్" అనేది యూఏఈ యొక్క మొదటి గ్రహాంతర మరియు నాల్గవ స్పేస్ మిషన్‌గా చెప్పవచ్చు. మిగిలిన మూడు భూపరిశీలక ఉపగ్రహాలు (Earth observation satellites). హోప్ మిషన్ అంగారకుడిని చేరిన వెంటనే దాని కక్ష్యలో తిరగడం ప్రారంభిస్తుంది. దీని జీవిత కాలం ఒక మార్షియన్ సంవత్సరం, అనగా 687 రోజులు.

### హోప్ మిషన్ ఎందుకు??

అంగారకుడి వాతావరణం యొక్క గతిశీలతను అధ్యయనం చేయడం హోప్ మిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యంగా శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అదేవిధంగా అంగారకుడి యొక్క ఎగువ మరియు దిగువ వాతావరణాల మధ్య గల సహ సంబంధాన్ని కూడా పరిశీలిస్తుంది.

ప్రధానంగా అంగారకుడిపై గతంలో మన భూమి లాంటి వాతావరణం ఉండేదని శాస్త్రజ్ఞుల నమ్మకం. అయితే కాలగమనంలో అంగారకుడు ఆ వాతావరణాన్ని ఎందుకు ఎలా కోల్పోయాడనేది ఇప్పటికీ అంతుచిక్కడంలేదు. వాతావరణం కోల్పోవడం వల్ల అంగారకుడి ఉపరితలంపై నున్న నీరు కూడా అదృశ్యమైంది. తద్వారా జీవులు నివసించేందుకు అనుకూల పరిస్థితులు అక్కడ లేవు.

హోప్ మిషన్ అంగారకుడిపై గల ఆక్సిజన్, హైడ్రోజన్‌లు అదృశ్యమయ్యేందుకు అక్కడి వాతావరణంలో కల్గిన ప్రధాన

మార్పులను కనుగొనే ప్రయత్నం చేస్తుంది. ఎంత పరిమాణంలో ఆక్సిజన్ మరియు హైడ్రోజన్‌లు అంగారకుడి ఉపరితలం నుండి విశ్వాంతరాళంలోకి వెదజల్లబడ్డాయన్న విషయాన్ని ఆధారంగా చేసుకొని అంగారకుడు తన ఉపరితలంపై నున్న వాతావరణాన్ని మరియు నీటిని ఎలా కోల్పోయాడన్న దిశగా శాస్త్రజ్ఞులు ఒక నిర్ధారణకు వచ్చే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో హెూప్ అంగారకుడి కక్ష్యలో 20,000 నుండి 43,000 కి.మీ. ఎత్తులో తిరుగుతూ తనలోని మిగిలిన మూడు పరికరాలను కూడా గరిష్ఠంగా వినియోగించుకుంటూ అంగారకుడి వాతావరణానికి సంబంధించి రాబోయే రెండు సం॥రాలలో ప్రతి 9 రోజులకొకసారి సమగ్ర పరిశోధనను చేపట్టి ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది.

అంగారకుడి ఉపరితలం మరియు దానిపై నున్న వాతావరణ పరిస్థితులను సమగ్రంగా అవగాహన చేసుకొనేందుకు శాస్త్రజ్ఞులకు హెూప్ మిషన్ ఇతోధిక తోడ్పాటునందిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని యూఏఈ ప్రగాఢంగా విశ్వసిస్తోంది.

### చైనా తొలి అంగారక యాత్ర

చైనా ఏప్రిల్ 24, 1970న **డాంగ్ ఫాన్‌గాంగ్-1** అన్న ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా తన అంతరిక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత సం॥ 2020 ఏప్రిల్ 24 నాటికి చైనా స్పేస్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించి 50 సం॥రాలు దాటింది. అదేవిధంగా 2003లో అంతరిక్షంలోకి మానవుడిని పంపిన మూడవ దేశంగా (రష్యా, యూఎస్‌ఏల తర్వాత) చైనా రికార్డు సృష్టించింది. **చాంగే-4** అంతరిక్ష నౌకను చంద్రుడి యొక్క దక్షిణ ధ్రువంలో **Aitken Basin**లో సురక్షితంగా దించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ప్రపంచంలో మరే దేశము అంతరిక్ష నౌకలను సురక్షితంగా ల్యాండ్ చేయించలేదు. అంతరిక్ష కార్యక్రమాల్లో ఇటువంటి గొప్ప ట్రాక్ రికార్డ్ కలిగిన చైనా అంగారకుడిపైకి మాత్రం ఇంతవరకూ ఎలాంటి అంతరిక్షనౌకను పంపలేదు.

ఈ కొరతను కూడా తీరుస్తూ టియాన్ వెన్-1 అన్న అంతరిక్షనౌకను గత జులై 2020న చైనా లాంగ్‌మార్చ్-5 రాకెట్ ద్వారా, చైనా హైవన్ దీవుల్లోని వెన్‌బాంగ్ లాంచింగ్ స్టేషన్ నుండి విజయవంతంగా ప్రయోగించింది.

### టియాన్ వెన్ అనగా

ప్రాచీన చైనా రచయిత క్యుయువాన్ రచించిన దీర్ఘ పద్యం నుండి టియాన్ వెన్ అన్న పదం తీసుకోబడింది. "టి యాన్ వెన్" అనగా **"స్వర్గానికి ప్రశ్నలు"** (Questions to Heaven) అని అర్థం.

టియాన్‌వెన్-1లో ఆర్బిటార్‌తో పాటు రోవర్, ల్యాండర్ కూడా ఉంటాయి. తనతోపాటు 13 రకాల పరికరాలను టియాన్ వెన్ అంగారకుడి మీదకు తీసుకువెళ్ళింది. ఆర్బిటార్ గత ఫిబ్రవరి 10న అంగారకుడి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించగా, రోవర్ ప్రస్తుత మే నెలలో అంగారకుడి ఉపరితలంపై దిగనుంది. రిమోట్ సెన్సింగ్ కెమెరా, ఉపరితలాన్ని త్రవ్వే రాడార్ (Surface Penetrating Radar-SPR), ఇంకా Martian Surface magnetic field detector మరియు Climate detector మొ॥నవి కొన్ని ప్రధానమైన పరికరాలు. రోవర్ బరువు సుమారు 200 కేజీలు ఉంటుంది. సోలార్ ప్యానెల్స్ ద్వారా తనకు కావాల్సిన ఇంధనాన్ని సమకూర్చుకుంటుంది.

### మిషన్ ప్రధాన లక్ష్యం

ఇది వరకే చెప్పుకున్నట్లు అంగారకుడి ఉపరితలం సుమారు 4 బిలియన్ సం॥రాల క్రితం ఎన్నో మార్పులకు గురైనదని, తత్ఫలితంగా అంగారకుడి ఉపరితలంపై గల నీరంతా ఆవిరై పోయింది. అయితే అంగారకుడి అంతర్భాగంలో ఇప్పటికీ నీటి నిల్వలు ఉండవచ్చనేది కొంతమంది శాస్త్రజ్ఞుల నమ్మకం. దీనినే **Sub Surface Water**గా వ్యవహరిస్తున్నారు. అంగారకుడి ఉపరితలం పై నున్న **Utopia planitia** అన్న ప్రాంతం యొక్క అంతర్భాగంలో పెద్దమొత్తంలో మంచు నిల్వలు ఉన్నాయని, దీని ద్వారా వచ్చేనీరు భూమిపై నున్న సుపీరియర్ సరస్సు నీటితో సమానంగా ఉంటుంది అని 2016, నవంబర్‌లో నాసా ప్రకటించింది. దీంతో చైనా కూడా Utopia planitia అన్న ప్రాంతంలోనే తన ల్యాండర్‌ను ల్యాండ్ చేయించనుంది. ల్యాండర్, రోవర్ మిషన్ నుండి విడిపోగానే SPR పరికరం అంగారకుడి ఉపరితలాన్ని తవ్వి, ఉపరితలం యొక్క స్వరూపం అంగారకుడి అంతర్భాగంలోని ఖనిజాలు - వాటి మిశ్రమాలు, అంతర్భాగం యొక్క మందం మరియు అంగారకుడి నేలలోని రసాయనాలను విశ్లేషించడంతో పాటు, జీవం ఉనికికి సంబంధించి Biomolecules, biosignatures తదితరాలను కూడా అన్వేషించనుంది.

### అమెరికా పర్సీవరెన్స్



1997లో ప్రయోగించిన **పాత్ ఫైండర్ మిషన్**తో ప్రారంభమైన అమెరికా అంగారకయాత్ర, 2004లో మార్స్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ద్వారా స్పిరిట్ మరియు ఆపర్చ్యూనిటీ మరియు 2012లో మార్స్‌సైన్స్ ల్యాబొరేటరీ ద్వారా క్యూరియాసిటీ రోవర్‌ను ప్రయోగించగా, ప్రస్తుతం గత ఫిబ్రవరి 18న అంగారక గ్రహంపై వాలిన పర్సీవరెన్స్ అత్యంత అధునాతనమైన 4వ తరానికి (4th Generation) చెందిన రోవర్‌గా శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు.

అంగారక గ్రహయాత్ర అత్యంత సంక్లిష్టమైనది. దానిపైకి ఇంత వరకు పంపిన అంతరిక్ష నౌకల్లో 50 శాతం వరకూ విఫలమయ్యాయి. అందుకే పర్సీవరెన్స్‌ను ప్రయోగించిన దగ్గర నుండి అది గత ఫిబ్రవరిలో అరుణగ్రహంపై దిగేంత వరకూ రోవర్ గమనాన్ని నిశితంగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు ఇస్తూ అది సజావుగా గమనస్థానానికి చేరేలా శాస్త్రజ్ఞులు తగు చర్యలు తీసుకున్నారు. ఇదంతా ఎంతో ఓర్పుతో, పట్టుదలతో జరగాల్సిన సుదీర్ఘ ప్రక్రియ అందుకే పర్సీవరెన్స్‌కు (తెలుగులో పట్టుదల) ఆపేరు పెట్టడం సరైనదేనని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

### పర్సీవరెన్స్ - అందులోని భాగాలు

ఇంతవరకూ వివిధ దేశాలు పంపిన రోవర్‌ల కన్నా పర్సీవరెన్స్ చాలా పెద్దది. ఒక కారు సైజున్న ఈ రోవర్‌కు **ఇన్‌జెన్యుటీ** అన్న మినీ హెలీకాప్టర్‌ను అమర్చారు. అక్కడి మట్టి నమూనాలను సేకరించడానికి, వాటిని విశ్లేషించి ఎప్పటికప్పుడు సమాచారం నాసాకు చేరవేయడానికి, అందులో అత్యాధునికమైన ఏడురకాల ఉపకరణాలున్నాయి. ఛాయా చిత్రాలు తీసేందుకు, వాటిని జూమ్ చేసేందుకు వీలుగా ఇరవై త్రీడీ కెమెరాలు, ఆ రోవర్‌ను తాకుతూ వీచే గాలుల ధ్వనిని, మట్టిని సేకరించడానికి రాళ్ళను తొలిచినప్పుడు వెలువడే శబ్దాలను రికార్డు చేసేందుకు మైక్రోఫోన్‌లు, ఇతర సెన్సార్లు కూడా అమర్చారు. అలాగే అది సేకరించిన నమూనాలను భద్రపరచడానికి 43 కంటెయినర్లు ఉన్నాయి. అందుకే దీనిని రోవర్ అనడం ఒక రకంగా చిన్నబుచ్చడమేనని శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. **ఇది ఏకకాలంలో భిన్నమైన పనులు చేయగల బుద్ధికుశలతను సొంతం చేసుకున్న ఒక అద్భుత వాహనంగా చెప్పవచ్చు.** ఒకటి, రెండు నెలలు గడిచాక రోవర్‌కి అమర్చిన హెలికాప్టర్‌ను విడిపోయేలా చేస్తారు. అన్నీ సక్రమంగా పనిచేసి రోవర్ నిర్దేశించిన కర్తవ్యాలను పూర్తిచేస్తే, అది ఇంత వరకూ మానవాళి సాధించిన విజయాల్లోకెల్లా తలమానికమైనదౌతుంది.

### కీలక ప్రదేశంలో దిగిన పర్సీవరెన్స్



అరుణగ్రహం ఒకప్పుడు నీటితో అలరారిందని, వరదలు కూడా సంభవించాయని తద్వారా జీవరాశికి అనువైన పరిస్థితులుండేవన్నది



### గాలిలోకి ఎగిరిన ఇన్‌జెన్యుటీ

పర్సీవరెన్స్‌మిషన్‌తో పాటుగా అంగారకుడి పైకి వెళ్ళిన ఇన్‌జెన్యుటీ హెలికాప్టర్ ఏప్రిల్ 19న సాయంకాలం సరిగ్గా 3.34ని॥లకు అంగారకుని గాలిలోకి ఎగిరి 3 మీ॥ ఎత్తుకు చేరుకుని 39.1 సెకన్ల పాటు గాల్లో విహరించి అనంతరం తిరిగి కిందికి దిగింది. దీని బరువు 1.8 కిలోలు, 8.5 కోట్ల డాలర్ల వ్యయంతో దీన్ని నిర్మించారు. ఏప్రిల్ 3న పర్సీవరెన్స్ నుండి విడిపోయిన ఇన్‌జెన్యుటీ అంగారకుని ఉపరితలంపై దిగింది. పరీక్షలన్నీ పూర్తిచేసుకొని ఏప్రిల్ 19న తొలిసారి గగనయానం చేసింది. భూమిపై నున్న వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంలోనే అప్పుడప్పుడు తడబడుతున్న తరుణంలో ఎక్కడో సుదూరంలో అంగారకుడిపై నున్న వాతావరణ పరిస్థితులను మరియు గురుత్వాకర్షణ శక్తిని ఖచ్చితంగా అంచనా వేసి ఇన్‌జెన్యుటీని అంగారకుడి గాలిలో ఎగిరించడం ఖచ్చితంగా ఘన విజయమేనని శాస్త్రజ్ఞులు విశ్లేషిస్తున్నారు. మరికొంత మంది శాస్త్రవేత్తలు ఈ అద్భుతాన్ని 1903లో రైట్ సోదరులు తొలిసారి పుడమిపై ఆకాశయానం చేసిన ఘట్టంతో పోల్చారు. భూమి తర్వాత ఇతర గ్రహాల మీద ఎగిరిన మొదటి హెలికాప్టర్‌గా ఇన్‌జెన్యుటీ రికార్డు సృష్టించింది.

### భవిష్యత్ పరిశోధనలపై ఇన్‌జెన్యుటీ ప్రభావం

ఇన్‌జెన్యుటీని 'హెలిక్టాపర్' అని పిలవడంతో పాటు డ్రోన్ అని కూడా సంభోధించవచ్చు. అందువల్ల దీనిని **మార్స్ డ్రోన్**గా వ్యవహరిస్తారు. ప్రస్తుతం ఇతర గ్రహాల పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఆ గ్రహాల యొక్క కక్ష్యల్లోకి ఆర్బిటార్‌లను ప్రయోగించి ఒక నిర్దిష్ట ఎత్తునుండి ఆ గ్రహ స్థితిగతులను తెలుసుకున్నారు. ఇన్‌జెన్యుటీ ప్రయోగం విజయవంతమైతే, డ్రోన్‌లను ప్రయోగించి వాటిని కావలసినంత ఎత్తులో ఎగిరేటట్లుగా నియంత్రించి ఆ గ్రహం యొక్క వాతావరణం, భూస్వరూపం లాంటి విషయాలపై పరిశోధనలు చేపట్టే అవకాశం ఉంటుంది. తద్వారా ఇతర గ్రహాలపై చేసే పరిశోధనలు మరింత వేగిరమౌతాయి.



### అంగారకుడిపైకి ఎలన్‌మస్క్ స్టార్‌షిప్

పారిశ్రామికవేత్త, అపరకుబేరుడు ఎలన్‌మస్క్ అంతరిక్షాన్వేషణలో దూసుకుపోతున్నారు. ఆయన నాయకత్వంలోని **స్పేస్‌ఎక్స్** సంస్థ మానవులను అంగారకుడి పైకి పంపి, భూమికి తిరిగి తీసుకురాగల స్టార్‌షిప్‌ను నిర్మించే పనిలో నిమగ్నమైంది. చంద్రుని వద్దకు వెళ్ళడానికి మూడు రోజులు పడితే, అంగారకునిపైకి చేరడానికి ఏడునెలలు ప్రయాణించాల్సి ఉంటుంది. అంగారకుడి కక్ష్యలో స్టార్‌షిప్ తిరిగి ఇంధనం నింపుకోవడం, అంగారకుడి ఉపరితలం పైనే ఇంధనం తయారు చేయడం వంటి అంశాలపై స్పేస్‌ఎక్స్ ప్రయోగాలు చేస్తోంది. పర్సీవరెన్స్ కుజ వాతావరణంపై ఆక్సిజన్ తయారు చేయడం ద్వారా అక్కడ మానవుల నివాసానికి అనువైన పరిస్థితుల సృష్టికి తోడ్పడనున్నది. రానున్న సం॥రాల్లో స్పేస్‌ఎక్స్ మొదట సామాగ్రిని, పరికరాలను కుజుని వద్దకు పంపి, ఆ తరువాత మానవులను చేరుస్తుంది.

అంగారకుడు మానవ నివాసయోగ్యంగా మారితే భారత్, చైనా వంటి దేశాలు భవిష్యత్‌లో జనాభా ఒత్తిడి తగ్గించుకో గలుగుతాయి. అందుకే భారత్ **మంగళ్‌యాన్-2**, చైనా **టియాన్‌వెన్-2** రోవర్లను కుజునిపైకి పంపి శిలా నమూనాలను భూమికి తీసుకు వచ్చేందుకు సమాయత్త మవుతున్నాయి. ఇవన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే మానవాళి కలలు సాకరమయ్యేందుకు మరెంతో కాలం పట్టదు.

శాస్త్రజ్ఞుల నమ్మకం. అయితే ప్రస్తుతం అందుకు సంబంధించిన ఆనవాళ్ళు మాత్రం మిగిలాయి. అయితే గ్రహం లోపలి పొరల్లో ఇంకా ఎంతో కొంత నీటి జాడలు ఉండవచ్చని శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు పర్సీవరెన్స్‌ను కూడా సరిగ్గా అలాంటి ప్రాంతాన్ని చూసుకునే దించారు. 350 కోట్ల సం॥రాల క్రితం అతి పెద్ద సరస్సు ఉన్నదని భావించే బిలం అంచుల్లో పర్సీవరెన్స్ సురక్షితంగా దిగడం శాస్త్రవేత్తల ఘనవిజయంగానే చెప్పవచ్చు. ఆ దిగిన ప్రాంతానికి శాస్త్రవేత్తలు **"బోస్నియా- హెర్జెగోవినా"** లోని ఒక పట్టణం పేరైన **జెజిరో**గా నామకరణం చేశారు. సరస్సు అని దాని అర్థం. ఒక పెద్ద స్నానాల తొట్టె ఆకారంలో ఉన్న ఆ ప్రాంతంలోని రాళ్ళలో రహస్యాలెన్నో దాగి ఉన్నాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాటి రసాయన నిర్మాణాన్ని ఛేదిస్తే కోట్లాది సం॥రాల క్రితం ఆ సరస్సు ఎలాంటి పరిస్థితుల్లో అంతరించి పోయిందో అంచనావేయవచ్చు నన్నది శాస్త్రజ్ఞుల విశ్వాసం. **ఈ భూగోళంపై కూడా మనిషితో పాటు జీవులన్నీ నదీతీరాలను ఆశ్రయించుకొని ఉండేవి. అక్కడే తొలి నాగరికతలు వర్ధిల్లాయి. అంగారకుడిపై సైతం అదే జరిగి ఉంటుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.**

### పర్సీవరెన్స్ మిషన్ - ప్రధాన ఉద్దేశ్యం

ప్రధానంగా పర్సీవరెన్స్ రోవర్ అరుణగ్రహ ఉపరితలంపై జీవం ఉనికికి సంబంధించిన అంశాలను పరిశీలించడంతో పాటు **ఆ గ్రహ వాతావరణంలో నున్న బొగ్గు పులుసు వాయువు (CO2)నుపయోగించి ఆమ్లజని (O2)ని ఉత్పత్తి చేయబోతోంది.** ముందే చెప్పుకున్నట్లు జెజెరో బిలం 350 కోట్ల సం॥ల క్రితం పెద్ద సరస్సు. అక్కడి నీటిలో పురాతన జీవజాలం ఉండి ఉంటే, జెజెరో శిలాజాల్లో కానీ, అక్కడి నేల రసాయన స్వభావంలో గానీ జీవం ఆనవాళ్ళు దొరకవచ్చు. ఆ జీవం యొక్క ఉనికిని కనిపెట్టగల ఉపకరణాలు పర్సీవరెన్స్‌లో ఉన్నాయి. అరుణ గ్రహంపై ఇంతకు ముందు దింపిన ఏ రోవర్‌కూ ప్రాచీన జీవం ఆనవాళ్ళను కనిపెట్టే బాధ్యత అప్పగించలేదు. అవి ప్రధానంగా కుజగర్భంలోని నీటి జాడలను కనిపెట్టడంలో మాత్రమే నిమగ్నమయ్యాయి.

పర్సీవరెన్స్ జెజెరోబిలంలో 40చోట్ల తవ్వి కుజుని శిలలను వెలికితీస్తుంది. ఈ 40 శిలా నమూనాలను ఒక గొట్టంలో ఉంచి కుజ ఉపరితలం మీద భద్రపరుస్తుంది. భవిష్యత్తులో కుజుని మీద దిగే అమెరికా, ఈయూ అంతరిక్ష నౌకల్లో ఏదో ఒకటి ఆ గొట్టాన్ని కుజ కక్ష్యకు చేరుస్తుంది. ఈ కార్యక్రమమంతా 2026 నాటికి పూర్తికావచ్చు. అక్కడి నుండి ఆ శిలల గొట్టాన్ని మరోనౌక 2030లో భూమికి తీసుకొస్తుంది. వాటిని పరిశీలించాక కుజునిపై ఒకప్పుడు జీవం ఉన్నదో లేదో నిర్ధారించవచ్చు. భూమి మీద 380 కోట్ల సం॥రాల క్రితం జీవం పుట్టింది. అరుణగ్రహంపై 400 కోట్ల సం॥ క్రితం అచ్చం భూమిలాగానే దట్టమైన వాతావరణం, నీరు ఉండేవి. ఆ పరిస్థితులు జీవం పుట్టుకకు దారితీసే అవకాశాలే ఎక్కువ. ఆ సంగతి నిర్ధారించుకోవడానికి పర్సీవరెన్స్ తోడ్పడనుంది.

జెజిరో బిలంలో దాదాపు రెండు భూ సంవత్సరాలు (ఒక కుజ సంవత్సరం) పాటు సంచరించిన తరువాత పర్సీవరెన్స్ 610 మీ॥ ఎత్తయిన బిలం అంచును ఎక్కి బయటకు వెళుతుంది. పర్సీవరెన్స్ 2023 ఏప్రిల్ వరకూ కుజుని మీద సంచరిస్తుందని శాస్త్రజ్ఞులు చెబుతున్నా, వాస్తవంలో అంతకన్నా ఎక్కువ కాలమే, అది కార్యకలాపాలు నిర్వహించే అవకాశముంది.

### చరిత్ర సృష్టించిన పర్సీవరెన్స్

పర్సీవరెన్స్ రోవర్ అంగారకుడిపై చరిత్ర సృష్టించిది. గత ఏప్రిల్ 21న అంగారకుడి వాతావరణంలో నున్న కార్బన్‌డై ఆక్సైడ్‌ను కొద్ది మొత్తంలో తీసుకొని దానిని ఆక్సిజన్‌గా మార్చింది. **దీంతో భూమిపై కాకుండా ఇతర గ్రహాలపై ఆక్సిజన్ తయారు చేసిన మొట్టమొదటి రోవర్‌గా పర్సీవరెన్స్ చరిత్రకెక్కింది.** అంగారకుడిపై పర్సీవరెన్స్ రోవర్ పరిశోధనా ప్రయాణంలో దీనిని **ఫస్ట్ క్రిటికల్ స్టెప్**గా నాసా స్పేస్ టెక్నాలజీ మిషన్ డైరెక్టర్ జిమ్‌రాయిటర్ అభివర్ణించారు. పర్సీవరెన్స్ 5 గ్రా॥ ఆక్సిజన్‌ని తయారు చేసిందని, ఇది ఒక వ్యోమగామి 10 ని॥ల పాటు శ్వాసించడానికి సమానమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పర్సీవరెన్స్ అంగారకుడిపై ఆక్సిజన్ తయారుచేసేందుకు రోవర్ ముందు భాగంలో కుడివైపు కారు బ్యాటరీ పరిమాణంలో నున్న గోల్డెన్ బాక్స్ సహకారం మందిస్తుంది. దీనిని **మెకానికల్ ట్రీ** అని వ్యవహరిస్తారు. ఈ బాక్సు $CO_2$ పరిమాణువులను వెదజల్లేందుకు విద్యుత్ మరియు కెమిస్ట్రీని వినియోగించుకొని తద్వారా $O_2$ను తయారుచేస్తుంది. ఈ బాక్సుకు మరిన్ని పరీక్షలు జరిపి $O_2$ ఉత్పత్తిని పెంచేందుకు శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. గంటకు 10 గ్రా॥ $O_2$ను ఉత్పత్తి చేయాలన్నది వీరి లక్ష్యం.

### ప్రయోజనాలు:

పర్సీవరెన్స్ అంగారకుడిపై ఆక్సిజన్ తయారు చేయడంలో సఫలీకృతమయ్యింది. దీని ఫలితంగా అంగారకుడిపైకి వెళ్ళే వ్యోమగాములు, తమ శ్వాసక్రియ కోసం ప్రత్యేకంగా ఆక్సిజన్ సిలిండర్లు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా రాకెట్ భూమి పైకి తిరుగు ప్రయాణం చేసేందుకు గానూ పెద్ద మొత్తంలో ఆక్సిజన్‌ను రాకెట్ ప్రొపెల్లర్స్‌తో అంగారకుడిపైకి తీసుకెళ్ళాల్సిన అవసరం తప్పుతుంది. రాకెట్ రిటర్న్ జర్నీకి అవసరమైన ఆక్సిజన్ అంగారకుడి ఉపరితలంపైనే తయారు చేసుకోవచ్చు. తద్వారా ఇంధన ఖర్చులు భారీగా తగ్గుతాయి.



పర్సీవరెన్స్‌రోవర్‌ను 28 మైళ్ళ వ్యాసమున్న జెజిరో బిలంలో సురక్షితంగా దించిన శాస్త్రజ్ఞుల బృందంలో భారత్‌కు చెందిన డాక్టర్ స్వాతీ మోహన్ ఉండడం గమనార్హం.

### చివరిగా

పర్సీవరెన్స్ ద్వారా రమారమి ఒక దశాబ్ద కాలం పాటు వివిధ దశల్లో జరిగే ప్రయోగాలన్నీ అనుకున్నవి అనుకున్నట్టుగా జరిగితే ఆ పరిశోధనల ద్వారా వెలుగులోకొచ్చే అంశాలు రాగల రెండు, మూడు దశాబ్దాల పాటు కుజునిపై పరిశోధనలకు ప్రాతిపదికగా నిలుస్తాయి. అక్కడ సేకరించిన మట్టి నమూనాలు జయప్రదంగా వెనక్కి తీసుకురాగలిగితే అరుణ గ్రహంతో పాటు, మొత్తంగా సౌర కుటుంబ నిర్మాణంపై ఇప్పటి వరకూ మనకుండే అవగాహన మరిన్నిరెట్లు విస్తరిస్తుంది. మన భూగోళం పుట్టుక గురించి మనకుండే జ్ఞానం సైతం మరింత పదునెక్కుతుంది. ఆ దిశగా యుఎస్ఏ, యుఏఈ, చైనా దేశాలు అంగారక గ్రహంపై చేస్తున్న పరిశోధనలు విజయవంతమై శాస్త్రవిజ్ఞానంపై కొత్త వెలుగులు ప్రసరించేందుకు దోహదపడాలని మనమూ ఆశిద్దాం.

-పుట్టా పెద్ద ఓబులేసు,
m : 9550290047
e : obu.jmd@gmail.com

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrarchitecture.com




# సదాశివపేట- తెలంగాణ రాష్ట్ర

# ప్రాచీన నగర నిర్మాణ నమూనా

**నడిమధ్యన సదాశివుడు,**
**నలువైపులా ద్వారబంధాలు,**
**నలుచెరుగులా కందకం,**
**నలుదిక్కుల చందరంగ శైలి విస్తరణ,**
**కూర్మ పృష్ట వాస్తు నిర్మాణ కౌశలం,**
**సదాశివరెడ్డి ఏలిన నేల అదే సదాశివపేట.**

భారతదేశం అనాది కాలం నుండి గొప్ప సంస్కృతి వారసత్వానికి పెట్టింది పేరు. ప్రాచీన భారతదేశం సందడిగా ఉన్న పట్టణాలు, గంభీరమైన రాజధానులు, సౌందర్య నిర్మాణాలకు నెలకొలువు. శతాబ్దాల నుండి గొప్ప కట్టడాలు, నిర్మాణ శైలి ఉన్న నగరాలు విలసిల్లుతున్నాయి. చండీఘర్, జైపూర్, మధురై లాంటి నగరాలు ఈ విధమైన నిర్మాణ శైలికి మచ్చుతునక. అలాంటి ఒక పట్టణమే సదాశివపేట.

సదాశివపేట పట్టణం తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుండి ముంబాయి వెళ్ళే రహదారి పక్కన ఉంది. సదాశివపేట 2011 జనాభా లెక్కల ప్రకారం 42,950. పట్టణ వైశాల్యం 21.74చ.కి.మీ. ఈ పట్టణం హైదరాబాద్' నుండి 65కి.మీ. దూరంలో ఉంది. ఈ పట్టణం 17.400 ఉత్తర అక్షాంశం, 77.580 తూర్పు రేఖాంశం మధ్య విస్తరించింది. దీనిలో 7 రెవిన్యూ వార్డులు, 26 ఎలక్షన్ వార్డులు ఉన్నాయి. మధ్య యుగం నాటి చారిత్రక పట్టణమైన దీని గురించి తెలుసుకోవడం తెలంగాణ సంస్కృతి వారసులుగా మన కర్తవ్యం.







ఇలాంటి పట్టణాలు ఆధునిక నిర్మాణలకు మార్గదర్శి కూడా.

ఈ పట్టణం 17వ శతాబ్దంలో వాస్తు శాస్త్రం ఆధారంగా జైపూర్‌కి ముందే నిర్మింపబడింది. గొప్ప నగర నిర్మాణ శైలితో వాస్తు కట్టడాలతో ప్రత్యేకతను సంతరించుకుంది. నేటి రోజులలో కూడా నగర నిర్మాణానికి ఒక నమూనాగా తన స్థానాన్ని పదిలపరుచుకుంది. చరిత్రలో కనుమరుగైన ఎన్నో నగరాలకు మంచి వాస్తు విశిష్టత ఉంది. మనం దృష్టి సారించాల్సిన వాస్తు శైలి, నిర్మాణ విశిష్టత దీని సొంతం. ఈ పట్టణ నిర్మాణం' మనసారా' వాస్తు శాస్త్రం ప్రకారం, సర్వతోభద్ర ఆకృతిలో నిర్మించారు. వీధుల నిర్మాణం చెస్ బోర్డును తలపిస్తుంది.

వివిధ రాజవంశాలు పాలించడం వల్ల సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిగి ఉంది. 12 శ.లో కాలచూరి రాజవంశ సైన్యాధిపతి, వీరశైవ లింగాయత్ మత స్థాపకుడు బసవేశ్వరుడు పాలించాడు. ఈ మత ప్రభావం' వల్ల ఇక్కడ ఇప్పటికి లింగాయతులు అధికంగా ఉన్నారు. ఈ నగర నిర్మాణం గూర్చి 'అభోన' రాతి పలకల శాసనాలపై కాలచూరి రాజ వంశ రాజులు రాయించారు. బ్రహ్మాస్థానం (నడి బొడ్డున) శివాలయం నిర్మించారు. ఆధునిక కాలంలో నూతన ఇళ్ల నిర్మాణాలు ఎన్ని జరిగినా ఈ పట్టణం మూల వాస్తు శైలిని కోల్పోలేదు. ఈ సంస్థాన చరిత్ర అందోలు రాజుల చరిత్ర, మెదక్ రాజుల చరిత్ర, రంగంపేట చరిత్ర గ్రంథాలలో తాళపత్ర గ్రంథాల పై రాణి లింగాయమ్మ చే వ్రాయబడిన 'మా పూర్వ వంశావళి', చిదిరే లక్ష్మణ శాస్త్రి రచించిన 'మెదక్ రాజుల చరిత్ర', మొ.గా గల గ్రంథాలు తెలియచేస్తున్నాయి. సురవరం ప్రతాపరెడ్డి గారు తన గోల్కొండ పత్రిక రాణి శంకరమ్మ, సదాశివరెడ్డి ధైర్య, సాహసాల గూర్చి వర్ణించాడు. శౌర్య రాజ వంశ రామినేడు, ముసలా రెడ్డి, పెద్దారెడ్డి, అల్లమయ్య రెడ్డి, రామిరెడ్డి, సదాశివ రెడ్డి, పెద్ద నరసింహ రెడ్డి, లింగాయమ్మ, నరసింహ రెడ్డి, రాణి శంకరమ్మ, సదాశివరెడ్డి II ఈ సంస్థాన పాలకులు.


సదాశివపేట నగరంలోని గాంధీ విగ్రహం

17శ.లో రాణి లింగాయమ్మచే నగర శంకుస్థాపన జరిగినప్పుడు సర్వతోభద్ర నిర్మాణ పథకం రచన జరిగింది. చదరంగం బల్ల లాగా వాస్తు సూత్రాల ఆధారంగా పట్టణ నిర్మాణం ప్రారంభించబడింది. తర్వాత పాలకుడైన రామదుర్గ వెంకట నరసింహ రెడ్డి శంకరమ్మ ధైర్యసాహసాలను మెచ్చి వివాహం చేసుకున్నాడు. మెతుకుసీమ సివంగిగా చరిత్రకెక్కిన ఈ రాణి ఖుల్దా యుద్ధంలో పేష్వాలను ఎదిరించి, నిజాం నవాబ్ నుండి 'రాయభాగిన్' బిరుదు పొందింది. చరిత్రకారులు ఆమెను రుద్రమదేవి, అహల్య భాయిలతో పోల్చారు. చిన్న వయసులో వైధవ్యం పొందిన శంకరమ్మ కు సంతానం లేనందున సదాశివరెడ్డిIIను దత్తత తీసుకున్నది. గొప్ప వీరుడు సదాశివరెడ్డి. గద్వాల సోమనాథ భూపాలుడు తన కుమార్తెలు శివాయమ్మ, లింగాయమ్మలనిచ్చి వివాహం జరిపించాడు. పార్వతి మరొక సతీమణి. సదాశివపేట అనే పేరు ఈ రాజు పేరుతో గణతికెక్కిన ఈ రాజు పాలనలోనే పట్టణ నిర్మాణం పూర్తయింది.

1946లో సివిల్ ఇంజనీర్ ఫయాజుద్దీన్ సదాశివపేటను సర్వే చేశారు. సదాశివపేట మ్యాప్ మొదటి సారిగా ప్రచురించారు. చెస్ బోర్డు ఆకృతిలో పట్టణ నిర్మాణం ఉందని కనుగొన్నది కూడా ఇతనే.



అప్పటి గృహ నిర్మాణ శైలి



ప్రభుత్వ పాఠశాల

మనసారా శిల్ప శైలి ప్రకారం 8 రకాల నిర్మాణ పద్ధతులు ఉన్నాయి.

అవి దండక, చతుర్ముఖ, నంద్యవర్త, స్వస్తిక, ప్రస్తార, సర్వతోభద్ర, కార్ముక, పద్మక.

ఈ పట్టణ పథకం రూపురేఖలు సర్వతోభద్ర నమూనాలో, వాస్తు శాస్త్ర సూత్రాలపై ఆధారపడి నిర్మింపబడింది. నగరం నడి మధ్యన ఎక్కువగా, చివరన తక్కువగా విస్తరించి ప్రకృతి యొక్క పూర్తి ప్రయోజనాలను పొందే విధంగా ఉంది. దక్షిణ భారతదేశంలోని నగర నిర్మాణాలలోనే పేరెన్నదగిన వాస్తు శైలి దీని లక్షణం. వీధుల అమరిక 64 గదులతో చదరంగం బల్లను తలపించేలా ఉంది. చిన్న వీధులన్నీ ప్రధాన వీధితో కలిసి నడి మధ్యలో ముగుస్తాయి. ప్రతి చతురస్రాకారపు వీధి 240 అడుగులు విస్తరించింది. చండీగఢ్ కూడా అలాగే దీర్ఘచతురస్రాకారంగా వీధుల నిర్మాణాన్ని కలిగి ఉంది. నీటి ఉధృతికి తట్టుకునే విధంగా పట్టణ నిర్మాణం నడి మధ్యన ఎత్తుగా విస్తరించింది. దక్షిణాన ఉన్న గుండమ్మ భావి, ఊబ చెరువులు నీటి అవసరాలను తీర్చేవి. ఇప్పటి మున్సిపాలిటీ కూడా తన విధులను సులువుగా నిర్వర్తించేందుకు అనుకూలంగా ఈ పట్టణ స్థూలరూపం ఉంది.

చుట్టూ సరిహద్దు గోడ, దాని తరువాత' కందకం, నలువైపులా సింహద్వారాలను కలిగి ఉంది. 'మనసారా' శిల్ప శైలి లో చెస్ బోర్డు లాంటి కచ్చితమైన కొలతలతో వీధుల నిర్మాణం ఉంది. ఈ రకమైన నిర్మాణ శైలి సాధారణంగా పూర్వ కాలంలో పెద్ద, పెద్ద నగర నిర్మాణాలలో చూడగలం. అయితే' దీని కోసం' కచ్చితంగా చతురస్రాకారం లేదా దీర్ఘచతురస్రాకారంగా ఉన్న స్థలాన్ని ఎంచుకుంటారు. నిర్మాణశైలిలో సర్వతోభద్ర అంటేనే అందరికి ఆహ్లాదం కలిగించేది. దీని మరొక గొప్ప లక్షణం ఏంటంటే మధ్యయుగాలనాటి కొలత 'నివర్తన' 40x40 అడుగులుగా వార్డుల నిర్మాణం జరిగింది. పూర్వ కాలంలో వార్డులు వారి వారి వృత్తుల ఆధారంగా ఏర్పడ్డాయి. బ్రాహ్మణులు. వైశ్యులు, సువర్ణకారులు, కుమ్మరులు, వడ్డెరాలు, కటిక కులస్తులు మొ. వారి కోసం ప్రత్యేక వాడలు ఉన్నాయి. గడి కోట పాలకుల కోసం నిర్మించారు.

కూర్మపృష్ఠ వాస్తు అంటే మధ్యలో విస్తరణ ఎక్కువగా, అంచులలో తక్కువగా ఉండే విధంగా నగర నిర్మాణం ఉంది. పట్టణం మధ్య' నిర్మాణాలు కందకం ఉన్న స్థలం కంటే 8 మీ. ఎత్తుగా ఉన్నాయి. అంటే బ్రహ్మ స్థానం ఆకృతి స్థాయి 550 మీ., పిశాచ స్థానం( సరిహద్దులు) 542 మీ.లో ఉన్నాయి. నైరుతి ఎత్తు ఉండి, ఈశాన్యం తక్కువ ఉండాలనే ప్రస్తుత వాస్తు శైలిని ఎప్పుడో గ్రహించి అనుసరించారు. రహదారులు ఉత్తర దక్షిణాలుగా, తూర్పు పడమరలుగా విస్తరించాయి. నగరం మధ్యలో వచ్చే రెండు పెద్ద రోడ్డు 6 దండాలు అంటే (36 అడుగులు) గా ఉన్నాయి.

ఇళ్ళ నిర్మాణాలలో అద్భుత వాస్తు శైలిని పాటించారు. ఒకటి లేదా రెండు అంతస్తులతో మధ్యలో అంగడం, చుట్టూ గదులతో కట్టారు. ప్రాకృతిక గాలి, వెలుతురు ప్రసరించే ఈ ఇండ్లు ఉష్ణ తాపం నుండి సంరక్షిస్తాయి. ఇండ్ల ద్వారాలు పెద్దగా పశువులు కూడా వెళ్ళేలా నిర్మించారు. ఈ తలపుల పై చెక్కిన శిల్పాలను బట్టి వీరు చేసే వృత్తిని గుర్తించవచ్చు. ఇంటి నిర్మాణంలో దంగు సున్నం విరివిగా ఉపయోగించారు. సున్నపురాయి, ఇసుక, బెల్లం, జనపనార, మారేడు పండు, కరక్కాయ మొ. కలిపి దంగు సున్నం చేస్తారు. దీనికీ కార్బన్-డై-ఆక్సైడ్ పీల్చుకుని ఇంటి లోపల చల్లగా ఉంచే సహజ లక్షణం ఉంటుంది.

ఆధునిక కాలంలో నూతన పోకడలతో ఎన్నో కట్టడాలు, ఇండ్లు నిర్మించినా దాని పూర్వ ప్రాదేశిక నిర్మాణ కౌశలం, పొందిక ఎన్నదగినదే. ఇలాంటి పట్టణాల చరిత్రను వెలికి తీసి చరిత్రలో తగు స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది.

**ఆధార గ్రంథాలు:**


- Sadashivapeta- Ancient Town of Telangana written by Gayathri Pakala
- తెలంగాణ వీరుడు సదాశివరెడ్డి- బిరుదు రాజు రామరాజు


- కె. క్రిష్ణప్రియ

e : kp210231@gmail.com



## కొత్త పంచాయతీ రాజ్ చట్టంతో

# గ్రామాలలో పునరుజ్జీవనం

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

స్వాతంత్ర్యం పొంది 74వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నప్పటికీ, గ్రామాల స్థితి ఇంకా సరిగ్గా లేదు. ఎక్కువగా శిథిలమైన ఇళ్ళు, పశువుల గడ్డిబీడులు, కలుపు మొక్కలు, పేడ, దోమలు, మురికి నీటి గుంటలు, నిర్లక్ష్యం చేయబడిన బోర్‌వెల్లు, పిచ్చి కుక్కలు, పందులు, కోతులు, వంగిన విద్యుత్ స్తంభాలు ఇదీ మన గ్రామీణ దృశ్యం.



ఇది మన రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాదు. మొత్తం దేశంలోనే ఈ స్థితి ఉంది. గ్రామీణాభివృద్ధికి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గ్రామ పునరుత్థానం మరియు పునరుజ్జీవనం యొక్క భారీ పనిని చేపట్టారు. కొత్త పంచాయతీ రాజ్ చట్టం మౌలిక లక్ష్యం గ్రామాలలో గుణాత్మక మార్పును తీసుకు రావడం, గ్రామ అభివృద్ధిని సాధించడం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పల్లెల అభివృద్ధికి ముఖ్యమంత్రి కె.సి.ఆర్. నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా దేశానికి పల్లెలే పట్టు కొమ్మలన్న నానుడిని నిజం చేయబోతున్నామని చెప్తూ కొత్త పంచాయితీరాజ్ చట్ట విశిష్టతను, ప్రభుత్వం చేసిన, చేస్తున్న కృషిని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం యొక్క అచంచలమైన సంకల్పం కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించడంలో కనిపిస్తుంది. గ్రామ స్వరాజ్య లక్ష్యం పంచాయతీరాజ్ కొత్త చట్టం నెరవేర్చ నుంది. ప్రతి గ్రామాన్ని ప్రగతిశీల, సంపన్నమైన, ఆదర్శవంతమైన ప్రదేశంగా








మార్చడం ఈ చట్టం లక్ష్యం. ఎన్నికైన ప్రతినిధులు, అధికారుల బాధ్యతలను స్పష్టంగా వివరించడం ద్వారా, ఇది ప్రభుత్వ సమగ్ర అవగాహనను చూపుతుంది. గ్రామ పరిపాలనలో కావలసిన గుణాత్మక మార్పును తీసుకురావడానికి ప్రజల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ఈ చట్టం లక్ష్యం.

గ్రామ పురోగతి, అభివృద్ధి యొక్క ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టంలో తన స్వంత అధికారాలను తగ్గించింది. ఉదాహరణకు సర్పంచ్ యొక్క సస్పెన్షన్ ఉత్తర్వులను కొనసాగించడంలో ఇంతకుముందు ఉన్న అధికారం ఇప్పుడు తొలగించబడింది. ఈ చట్టంతో కలెక్టర్ సర్వశక్తిమంతుడు.

గతంలో ఇష్టానుసారంగా నిధులు కేటాయింపు జరిగేవి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు తప్పనిసరి. ఒక నిర్దిష్ట సంవత్సరంలో విడుదల చేయని నిధులను మరుసటి సంవత్సరం వరకు ముందుకు తీసుకెళ్లడం కూడా తప్పనిసరి చేసింది. దాదాపు అన్ని అధికారాలు వికేంద్రీకరించబడ్డాయి. స్థానిక సంస్థలకే అప్పగించబడ్డాయి. ప్రజల ప్రతినిధులకు స్పష్టమైన బాధ్యతలు ఇచ్చిన తరువాత, నిధుల విడుదల తప్పనిసరి చేసిన తరువాత, ప్రభుత్వం తమ విధులను నిర్వర్తించే విషయంలో స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులతో ఖచ్చితత్వంగా ఉంటుంది.

పల్లెల ప్రగతి కోసం చేపట్టిన పల్లె ప్రగతి –30 రోజుల ప్రణాళిక కార్యక్రమం దేశంలోనే వినూత్నం. అలాంటి కార్యక్రమం ఇప్పటి వరకు ఎవరూ చేపట్టలేదు. సిఎం కెసిఆర్ ఆలోచనల్లోంచి వచ్చిన ఈ పథకం వల్ల పల్లెల్లో పచ్చదనం-పరిశుభ్రత నెలకొంది. ప్రజలే స్వచ్ఛందంగా పాలుపంచుకునే ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా ప్రతి గ్రామానికి ఒక ట్రాక్టర్, ఓ నర్సరీ, ఒక స్మశానం, డంప్ యార్డులు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. పల్లె ప్రగతి, ఆ తర్వాత చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాలను విప్లవాత్మక కార్యక్రమాలని మంత్రి ఎర్రబెల్లి అభివర్ణించారు.

### కష్టపడ్డవారికి అవార్డు

ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప-సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులను తిరిగి ఎన్నుకున్నారు. కొత్త పంచాయతీ కార్యదర్శులను కూడా నియమించారు. పిఆర్ చట్టం ఒక నిబంధనను వివరిస్తుంది. ఇందులో పదేళ్లపాటు రిజర్వేషన్లు వర్తించబడతాయి. సిట్టింగ్ సర్పంచ్ తిరిగి ఎన్నికయ్యేలా చేస్తుంది. కష్టపడి, నిస్వార్థంగా పనిచేసే వారికి అవార్డుతో గుర్తింపు కల్పిస్తుంది.

సర్పంచ్ ఒంటరిగా ఒక గ్రామంలో సర్వశక్తిమంతుడు అనే పూర్వపు భావన తప్పు. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప-సర్పంచ్, వార్డ్ సభ్యుల కలయిక. వారితో పాటు, ప్రతి పంచాయతీలో గ్రామ అభివృద్ధికి ప్రేరణగా ఒక రిటైర్డ్ ఉద్యోగి లేదా ఒక సీనియర్ సిటిజన్‌తో కూడిన ముగ్గురు సహ-సభ్యులు ఉంటారు. గ్రామ స్థాయి సంఘాల అధ్యక్షులలో ఒకరు, గ్రామ అభివృద్ధికి కాబోయే దాత. ఓటింగ్ హక్కు మినహా, ఈ సహకార సభ్యులు ఎన్నుకోబడిన సభ్యుల మాదిరిగానే అధికారాలను పొందుతారు.

### నాలుగు కమిటీలు

పంచాయతీకి సూచనలు చేయడానికి పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామ లైట్ల నిర్వహణ, తోటల పెంపకం, గ్రామ పెద్దలతో కూడిన గ్రామ మార్కెట్ కమిటీలపై నాలుగు స్టాండింగ్ కమిటీలు కూడా ఉంటాయి. ప్రతి కమిటీలో 15, 20 లేదా 30 మంది సభ్యులు ఉంటారు. గ్రామ పరిమాణాన్ని బట్టి మొత్తం 60 నుండి 120 మంది ఉంటారు. వారికి అప్పగించిన అన్ని విషయాలను సమీక్షించే అధికారం వారికి ఉంటుంది. ఈ కమిటీల సిఫార్సులు తప్పనిసరి.

ఈ కమిటీలను ఏర్పాటు చేయడానికి గంగదేవిపల్లి గ్రామం ప్రేరణ. గ్రామానికి సంబంధించిన అన్ని పనులను సమీక్షించే అధికారం గ్రామసభకు ఉంది. పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది. గ్రామసభ నుండి ఏదైనా అభ్యంతరం చెల్లుబాటు అవుతుంది. పంచాయతీ కట్టుబడి ఉంటుంది. అందువల్ల సర్పంచ్ ఉప-సర్పంచ్, వార్డ్ సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, స్టాండింగ్ కమిటీ సభ్యులతో సన్నిహిత సమన్వయంతో పనిచేయాలి.

### చెక్ పవర్

చెక్ పవర్ సర్పంచ్ మరియు ఉప-సర్పంచ్‌లకు సంయుక్తంగా ఇవ్వబడుతుంది. గ్రామ పంచాయతీ ఆమోదంతో చేపట్టిన పనులకు మాత్రమే బిల్లులు క్లియర్ చేయబడతాయి. వ్యక్తిగత ఇష్టాలకు, అభిరుచులకు అవకాశం లేదు. గ్రామ పంచాయతీ నిధుల నుండి సర్పంచ్, ఉప-సర్పంచ్ లేదా ఒక వార్డు సభ్యుడు వారు అమలు చేసిన పనులకు చెల్లింపును పొందలేరు.

వాస్తవానికి, వార్డు సభ్యులు కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా, గతంలో మాదిరిగా, ఇప్పుడు సర్పంచ్ కోరుకున్నట్లుగా చెక్కులు









ఇవ్వడానికి అవకాశం లేదు. ఈ చట్టం యొక్క నిబంధనలకు అనుగుణంగా, ప్రభుత్వం ప్రకటించిన 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను త్వరలో అమలు చేయనున్నారు. ఇది చెల్లింపులు మరియు చెక్కుల విడుదలను కూడా నియంత్రిస్తుంది.

పంచాయతీలపై భారం పడకుండా ప్రభుత్వం నేరుగా గ్రామాల్లో అవసరమైన అనేక సేవలు, సౌకర్యాలను అందిస్తుంది. మిషన్ భగీరథలో భాగంగా, గ్రామీణ నీటి సరఫరా ద్వారా, ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించబడుతుంది. 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయబడుతుంది. రైతు బంధు ద్వారా పెట్టుబడి సహాయాన్ని వ్యవసాయ శాఖ అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆసరా పెన్షన్లు చెల్లిస్తుంది. మరెన్నో పనులు పంచాయతీలు, గ్రామ నిధుల ప్రమేయం లేకుండా నేరుగా జరుగుతాయి.

**పంచాయతీల బాధ్యతలు**

గ్రామ పంచాయతీలు ఇతర బాధ్యతలతో పాటు పారిశుధ్యం, చెత్త క్లియరెన్స్‌పై దృష్టి పెట్టాలి. చెత్తను డంపింగ్ యార్డులకు తీసుకెళ్లడం మరియు కంపోస్ట్ ఎరువుగా మార్చడం పంచాయతీల బాధ్యత. రహదారిపై వ్యర్థాలను వదిలివేసినందుకు కొత్త చట్టం ప్రకారం రూ.500 జరిమానా విధిస్తారు. ఈ చట్టం యొక్క నిబంధనలను ఉపయోగించడం ద్వారా, పంచాయతీలు తమ గ్రామాలను మరింత విస్తారంగా మార్చడానికి ప్రయత్నించాలి. తోటల పెంపకం, వాటి రక్షణ మరొక ముఖ్యమైన బాధ్యత. విలేజ్ లైట్ల నిర్వహణ, పన్ను వసూలు కూడా వారి డొమైన్ పరిధిలోకి వస్తాయి.

వీటితో గ్రామ పరిపాలనలో గుణాత్మక మార్పు ఉంటుంది. గ్రామాలను మెరుగుపరచాలి. తెలంగాణ గ్రామాలు మోడల్ గ్రామాలుగా మారాలని ప్రభుత్వం గట్టిగా ఉంది. ఈ చట్టం అక్షరాలా ఆత్మతో అమలు అయ్యేలా చూడటం ప్రతి వ్యక్తి యొక్క బాధ్యత. మన గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాలి.

**అతి చిన్న గ్రామ పంచాయతీలకు కూడా కనీసం రూ.5 లక్షల నిధులు విడుదల:**

తెలంగాణ సీఎం కేసీఆర్ స్ఫూర్తితో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలు పల్లెల రూపు రేఖలను మార్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నర్సరీలు, తడి పొడి చెత్తను వేరు చేసే డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు అమలు జరుగుతున్నాయి. రైతు కల్లాలు, రైతు వేదికలు నిర్మితమయ్యాయని చెప్పారు. గ్రామాలకు కేంద్ర నిధులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.308 కోట్లు విడుదల చేస్తుందని చెప్పారు. అతి చిన్న గ్రామ పంచాయతీలకు కూడా కనీసం రూ.5 లక్షల నిధులు విడుదల అవుతున్నాయని చెప్పారు. గ్రామాల్లో నిరంతర పారిశుధ్యం ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతుందని మంత్రి వివరించారు. గ్రామాలకు ట్రాక్టర్లు, ట్రాలీలు, నీటి ట్యాంకర్లు, శుద్ధి చేసిన మిషన్ భగీరథ మంచినీరు ఇంటింటికి నల్లాల ద్వారా అందుతున్నాయని మంత్రి చెప్పారు. ఈ పథకాలన్నీ దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పారు.

**జీపీల అభివృద్ధి :**

గ్రామ పంచాయతీ (జీపీ)ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.339 కోట్లు విడుదల చేస్తోంది. సరైన రోడ్లు, డంప్ యార్డ్, స్మశానవాటిక, నీటి గుంటలతో పాటు గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత ఉండేలా సీఎం కేసీఆర్ చేసిన ప్రణాళికలను మంత్రి గుర్తు చేశారు.

ఉపాధి హామీ పథకం నిధులను జీపీల అభివృద్ధికి ఉపయోగించుకోనున్నామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పూర్తయిన పనుల కోసం ప్రభుత్వం 84 కోట్ల రూపాయలను విడుదల చేసింది. గ్రామాల అభివృద్ధికి పరోపకారి నుండి విరాళాలు సేకరించాల్సిన అవసరాన్ని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం తగినంత నీటిపారుదల సదుపాయాన్ని కల్పించడంతో రైతులకు మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను గుర్తు చేశారు.

**పంచాయతీరాజ్ బలోపేతానికి చర్యలు**

తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం మారాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్కరణలు అమలుచేసింది. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆశాఖ స్వరూపాన్నే మార్చేసింది. రాష్ట్రంలో 8,690 గ్రామపంచాయతీలు ఉంటే వాటి సంఖ్యను 12,751కి పెంచింది. గిరిజనులు, ఆదివాసీలు ఎప్పట్నుంచో కోరుతున్నవిధంగా ఎస్టీ ప్రాంతాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేసింది. దీనివల్ల రాష్ట్రంలో 3,146 గ్రామాల్లో ఎస్టీలు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు. డీపీవోల సంఖ్యను 9నుంచి 32కు, డీఎల్పీవోలను 28 నుంచి 68కి,









మండల పంచాయతీ అధికారులను 438 నుంచి 539కి ప్రభుత్వం పెంచింది. గతంలో 3,396 మంది గ్రామ కార్యదర్శులుండే వారు. ప్రతి గ్రామానికి కచ్చితంగా ఒక గ్రామ కార్యదర్శి ఉండాలన్న ఉద్దేశంతో ఒకేసారి 9,355 మందిని నియమించింది. పంచాయతీ సిబ్బంది వేతనాలు రూ.8,500కు పెంచింది. వారికి రూ.2 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది.

**కొత్త పంచాయతీరాజ్‌చట్టం**

గ్రామాభివృద్ధిలో పంచాయతీల పాత్రను ప్రభుత్వం క్రియాశీలం చేసింది. అధికారులు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, కర్తవ్యాలను స్పష్టంగా పేర్కొంటూ కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తెచ్చింది. కొత్త చట్టంద్వారా ఎవరి గ్రామాన్ని వారు గొప్పగా తీర్చిదిద్దుకొనేందుకు వార్షిక, పంచవర్ష ప్రణాళికలు రూపొందించుకొనే కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించింది. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించడానికి చర్యలు తీసుకుంటున్నది. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలకు కూడా చట్టంలో కఠిన నిబంధనలు పొందుపరచడంద్వారా పరిపాలనలో జవాబుదారీ తనాన్ని పెంచింది.

**'పల్లెప్రగతి' సాధించిన విజయాలు**

ప్రజలు సంఘటితంగా ఉండి గ్రామాలను తీర్చిదిద్దుకొనే ఒరవడి అలవాటుకావడానికి రాష్ట్రంలో రెండు విడుతలుగా.. గత ఏడాది సెప్టెంబర్ 6 నుంచి అక్టోబర్ 5 వరకు 30 రోజులు, ఈ ఏడాది జనవరి 2 నుంచి 12 వరకు పదిరోజులు పల్లెప్రగతి కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, శ్రమదానం చేసి గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచే పనుల్లో భాగస్వాములయ్యారు. ఏ ఊరికి ఆ ఊరిప్రజలు తమ గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యాలు నిర్ణయించుకుని వార్షిక, పంచవర్ష ప్రణాళికలు, హరిత ప్రణాళిక తయారుచేసుకున్నారు. పారిశుధ్యపనులు నిర్వహించారు.

**ప్రతి గ్రామానికి వైకుంఠధామం**

-దేశంలో మరెక్కడాలేని విధంగా ప్రతి గ్రామానికి వైకుంఠధామం, నర్సరీ, డంప్‌యార్డు, ట్రాక్టర్ ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. పల్లెప్రగతిలో వీటి ఏర్పాటుకు గట్టి ప్రయత్నం జరిగింది. వైకుంఠధామాల నిర్మాణానికి 11,982 గ్రామాల్లో ఇప్పటికే స్థలాల గుర్తింపు జరిగింది. 11,828 గ్రామాల్లో నిర్మాణం ప్రారంభమైంది. మిగతా 154 గ్రామాల్లో త్వరలో వైకుంఠధామాల నిర్మాణం ప్రారంభమవుతుంది. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలోని వందశాతం గ్రామాలు వైకుంఠధామాలు కల్గి ఉంటాయి.

-12616 గ్రామాల్లో డంప్‌యార్డుల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు జరిగింది. 12,124 గ్రామాల్లో నిర్మాణ పనులు మొదలయ్యాయి. 492 గ్రామాల్లో త్వరలోనే స్థలాలు గుర్తిస్తారు. ప్రతిఇంటినుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, దాన్ని డంప్‌యార్డుకు తరలించి ఆ చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

-12738 గ్రామాల్లో నర్సరీల ఏర్పాటు పూర్తయింది. మిగిలిన 13 గ్రామాలు వివిధ సాగునీటి ప్రాజెక్టులకింద ముంపునకు గురవుతున్నందున అక్కడ నర్సరీలు ఏర్పాటుచేయలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో 10.90 కోట్ల మొక్కలు నాటి 86% సంరక్షించడం జరిగింది. పల్లెల్లో పచ్చదనం పెంచడానికి ఈ ఏడాది రూ.237 కోట్లు ఖర్చయింది. గ్రామబడ్జెట్‌లో 10% పచ్చదనానికి కేటాయించాలన్న నిబంధన వల్ల 2020-21లో రూ.369 కోట్లు గ్రీన్ బడ్జెట్‌గా ఏర్పడుతుంది.

-మొక్కలకు నీళ్లుపోయడం, చెత్త సేకరణ కోసం 12,331 గ్రామాల్లో ట్రాక్టర్లు కొనుగోలు చేశారు. మిగతా 420 గ్రామాలకు త్వరలోనే ట్రాక్టర్లు చేరుకొంటాయి.

-పల్లెప్రగతిలో అన్ని గ్రామాల్లో విద్యుత్ సంబంధ సమస్యలు తొలగిపోయాయి. దేశంలోనే తొలిసారిగా 12,751 గ్రామాల్లో ప్రభుత్వం ప్రజాభాగస్వామ్యంతో నాలుగు స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసింది. వీటిలో 8,20,727 మంది సభ్యులుగా ఉన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేందుకు 45 మంది సీనియర్ అధికారులతో ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశాం.

**పంచాయతీరాజ్‌లో ఖాళీలన్నీ భర్తీచేస్తున్నం**

30 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలులో









గ్రామస్థాయిలో ఎవరి బాధ్యత ఏమిటో చెప్పడానికిముందే ప్రభుత్వం తన బాధ్యతలను నెరవేర్చి ఆదర్శంగా నిలిచింది. సీఎం కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టం తీసుకొచ్చింది. పంచాయతీరాజ్‌శాఖలో అన్ని ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీచేస్తున్నది. ఆర్థికసంఘం నిధులకు రాష్ట్రప్రభుత్వ నిధులుకూడా కలిపి.. గ్రామపంచాయతీలకు నెలకు రూ.339 కోట్ల చొప్పున విడుదలచేస్తున్నది. ఒక ఏడాది ఖర్చుచేయగా మిగిలిన నిధులను వచ్చే ఏడాది బదిలీచేసేలా చట్టంలో నిబంధన పెట్టింది. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న 36వేల మంది సఫాయీ కర్మచారుల జీవనస్థితిగతులను పరిగణనలోకి తీసుకుని, వారికి నెలకు రూ.8,500 వేతనం చెల్లించాలని నిర్ణయించింది. చెత్త సేకరణ, చెట్లకు నీళ్లపోయడానికి ట్రాక్టర్లు కొనుగోలుచేసే వెసులుబాటు గ్రామపంచాయతీలకు కల్పించింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సర్పంచ్‌లపై కలెక్టర్లు చర్యతీసుకుంటే, స్టే ఇచ్చే అధికారం మంత్రులకు లేకుండా చట్టంలోనే నిబంధనలున్నాయి. సర్పంచ్‌లు, అధికారుల అధికారాలు, బాధ్యతలు, విధులను స్పష్టంగా పేర్కొన్నది.

## పంచాయతీలపై గురుతర బాధ్యత

గ్రామపంచాయతీలపై కొన్ని నిర్దిష్ట, ముఖ్యమైన పనులు నిర్వహించే బాధ్యత ఉన్నది. ప్రజల విస్తృత భాగస్వామ్యాన్ని పెంపొందించటం, పచ్చదనం పెంచి, పరిశుభ్రతను కాపాడటం, వార్షిక, పంచవర్ష ప్రణాళికలు రూపొందించటం, వాటికి అనుగుణంగా బడ్జెట్ రూపొందించటం, నియంత్రిత పద్ధతిలో నిధుల వినియోగం, క్రమంతప్పకుండా పన్నుల వసూలు, విద్యుత్ బిల్లులవంటివి చెల్లించటం, వీధిలైట్లను సరిగ్గా నిర్వహించటం వంటివి గ్రామస్థాయిలో పంచాయతీల ముఖ్యమైన విధులు.

## పారిశుద్ధ్య విధులు

-గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ గ్రామపంచాయతీలపై ఉన్న ప్రధాన బాధ్యత. -కూలిపోయిన ఇండ్లు, పాడుబడిన పశువుల కొట్టాల శిథిలాలు తొలిగించాలి. -సర్కారుతుమ్మ, జిల్లేడు, వయ్యారిభామ లాంటి పిచ్చిచెట్లను తొలిగించాలి. -పాడుబడిన బావులను, వాడకంలోలేని బోర్లను, లోతట్టు ప్రాంతాల్లోని నీటిగుంతలను పూడ్చివేయాలి. -ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా, వాటిని ఉపయోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలి. -దోమల మందు పిచికారీచేయాలి. -డ్రైనేజీలను శుభ్రంచేయాలి. మురికికాల్వల్లో ఇరుక్కుపోయిన చెత్తాచెదారం తొలిగించాలి. -రోడ్లపై గుంతలను పూడ్చాలి. -పాఠశాలలు, దవాఖానలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య పనులు గ్రామపంచాయతీ చేయాలి. -సంతలు, మార్కెట్ ప్రదేశాలను శుభ్రపరచాలి. -ప్రతీ ఇంట్లో చెత్తబుట్ట ఉండేలా ప్రజలను ప్రోత్సహించాలి. -చెత్తను ఎత్తి, డంపింగ్ యార్డులో వేసి, ఆ చెత్తను కంపోస్టు ఎరువుగా వినియోగించేలా బాధ్యత తీసుకోవాలి. -అవకాశం ఉన్నచోట బందెలదొడ్డి ఏర్పాటుచేయాలి. -సఫాయీ కర్మచారులకు జీతాలు పెంచినందున, వారిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. -ఎవరైనా రోడ్డుపై చెత్తవేస్తే రూ.500 జరిమానా విధించే నిబంధన కూడా చట్టంలో ఉన్నది. దీన్ని గ్రామపంచాయతీలు వినియోగించుకుని, ప్రజల్లో చైతన్యం కలిగించి, గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దాలి. -దహనవాటికలు, ఖననవాటికలు (వైకుంఠధామం), డంపింగ్ యార్డులకు కావాల్సిన స్థలం ఎంపికచేయాలి. -దహనవాటికలకు ప్రభుత్వస్థలం లేకుంటే గ్రామపంచాయతీ నిధులతో స్థలం కొనుగోలు చేయాలి. దాతల విరాళాలద్వారా కూడా స్థలం కొనుగోలుకు ప్రయత్నించాలి.

విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి పవర్‌వీక్ నిర్వహించాలి

గ్రామంలో పవర్ వీక్ నిర్వహించాలి. విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామంలోనే ఉండి సహకరిస్తారు. -వేలాడుతున్న, వదులుగా ఉండే కరంట్ వైర్లు, విద్యుత్ స్తంభాలను సరిచేయాలి. -వంగిన స్తంభాలను సరిచేయాలి. తుప్పుపట్టిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటుచేయాలి. -ఎల్‌ఈడీ లైట్లను అమర్చాలి. -వీధిదీపాల సమర్థ నిర్వహణకు థర్డ్‌వైర్, సపరేట్ మీటర్, స్విచ్చులు బిగించాలి. -పగలు వీధిలైట్లు వెలుగకుండా చూడాలి. చలికాలంలో సాయంత్రం 6 గంటలనుంచి ఉదయం 6.30 వరకు, ఇతర సమయాల్లో సాయంత్రం 7 గంటలనుంచి ఉదయం 5.30 వరకు వీధి లైట్లు వేయాలి.









### ఆర్థికపరమైన విధులు

వార్షిక, పంచవర్ష ప్రణాళికలను రూపొందించాలి. వాటికి గ్రామసభ ఆమోదం తీసుకోవాలి. -ఈ ప్రణాళికలకు అనుగుణంగానే బడ్జెట్ రూపొందించాలి. -అప్పులు, జీతాల చెల్లింపు, కరంట్ బిల్లుల చెల్లింపు తదితర ఖర్చులను తప్పనిసరిగా చేయాల్సిన వ్యయం (చార్జ్డ్‌అకౌంట్)లో చేర్చాలి. -ప్రతీ ఇంటికీ, ప్రతీ ఆస్తికి సరైన విలువ కట్టాలి. క్రమంతప్పకుండా ఆస్తుల విలువ మదింపుచేయాలి. -పన్నులు క్రమంతప్పకుండా వసూలుచేయాలి. పన్నులు వందశాతం వసూలుచేయని గ్రామ కార్యదర్శిపై చర్యలుంటాయి. -మొక్కలు నాటడం, శ్మశానవాటిక నిర్మాణం, డంపు యార్డు నిర్మాణం తదితర పనులకు సరిగ్గా నిధులు వినియోగించాలి.

ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద 4 వేల కిలోమీటర్ల రోడ్లను మంజూరు చేయాలని తాను కేంద్రాన్ని కోరినట్లు దయాకర్ రావు వెల్లడించారు.

కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి డివి సదానంద గౌడ నుంచి పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు స్వచ్ఛ గ్రామీణ్ అవార్డు 2019 లభించింది.

దయాకర్ రావు మాట్లాడుతూ మూడోసారి రాష్ట్రానికి స్వచ్ఛ పురస్కారం లభించింది. "ప్రజా ప్రతినిధుల నిరంతర కృషి కారణంగా, రాష్ట్రం ఈ అవార్డును అందుకుంది, దీనిని మహాత్మా గాంధీ 150 వ జయంతి సందర్భంగా ప్రదానం చేశారు" అని అన్నారు.

గ్రామ అభివృద్ధికి 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర మంత్రి ప్రశంసించారని, అయితే గ్రామీణాభివృద్ధి కార్యకలాపాలను అమలు చేయడానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి తగినన్ని నిధులు అందడం లేదని ఆయన అన్నారు.

### 57 ఏళ్ల నుంచే పెన్షన్!

గతంలో హామీయిచ్చినట్లుగా 57 ఏళ్ల నుంచే పెన్షన్ సౌకర్యం త్వరలో అందుబాటులోకి వస్తుందని వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసును మూడేళ్లు తగ్గించి.. అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలనేది సీఎం ఆలోచనని, కరోనా కారణంగా కొద్దిగా ఆలస్యమైందని పేర్కొన్నారు. పెన్షన్లకు కేంద్రం ఇచ్చే సొమ్ము చాలా తక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లకు ఏడాదికి రూ. 11,724 కోట్లు ఖర్చు చేస్తే, కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 210 కోట్లే ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 39.36 లక్షల మందికి ఇస్తే, కేంద్రం 6 లక్షల మందికే ఇస్తోందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో వృద్ధులు, వికలాంగులు, చేనేత, బీడీ కార్మికులకు న్యాయం జరుగుతోందన్నారు. ఒంటరి మహిళలకు 2015 నుంచే పెన్షన్ ఇస్తున్నామన్నారు. కరోనా వల్ల ఏడాది నుంచి కొద్దిగా గ్యాప్ ఏర్పడిందన్నారు.

### 24 గంటల కరెంట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

దేశంలో రైతులకు వ్యవసాయ సాగు కోసం 24 గంటల కరెంట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఆ ఘనత దేశంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ అభివృద్ధి పథకాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

### మిషన్ భగీరథ

దేశంలో ఎక్కడాలేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని రూ.46 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టామని, అయితే రూ.38 వేల కోట్లతోనే ప్రాజెక్టు మొత్తం పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో మొదలుపెట్టిన మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలో 24 వేల 543 జనావాసాలకు మంచినీరు సరఫరా జరుగుతున్నదని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 18,175 వాటర్ ట్యాంకులలో, ఇప్పటికి 18,076 పూర్తయ్యాయని, మిగిలిన 99 ట్యాంకులు కూడా నవంబర్ 30 వరకు పూర్తి చేస్తామని వివరించారు. మిషన్ భగీరథ పథకం మౌలిక సదుపాయాల కల్పనలో వినూత్న పథకం అని హడ్కో 3సార్లు అవార్డు అందజేసిందని, నీటి వినియోగ సామర్థ్యం 20 శాతం పెంచినందుకు, జాతీయ వాటర్ మిషన్-2019లో మిషన్ భగీరథకు మొదటి బహుమతి లభించిందని మంత్రి తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన వాళ్ళతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 1,514 ఆవాసాలు ఉన్నాయని, వాటిలో 1,440 నివాసాలకు ఇప్పటికే నీరు అందుతుండగా, మిగిలిన 74 ఆవాసాలకు అతిత్వరలోనే అందిస్తామన్నారు.





కరెంట్ లేని ప్రాంతాల్లో సోలార్ పవర్ ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. కుండలు, బిందెల ప్రదర్శనలు ఇప్పుడు లేవని, మిషన్ భగీరథ పథకానికి ముఖ్యమంత్రే ఇంజినీర్ అని, కేసీఆర్ డైరెక్షన్‌లోనే ఈ పథకం అమలవుతుందని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మిషన్ భగీరథ పథకానికి దేశ స్థాయిలో వచ్చిన అనేక అవార్డులు, కేంద్రమే జల్ జీవన్ మిషన్ పేరుతో మన పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. సీఎం కెసిఆర్ రూపొందించిన ఈ పథకాన్ని దేశంలోని అనేక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. నీతి అయోగ్ చెప్పినా, కేంద్రం నిధులు ఇవ్వలేదని, పనులు ఇంకా ప్రారంభం కానీ ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు డబ్బులు విడుదల చేస్తున్నదని కానీ మన రాష్ట్రానికి ఇవ్వలేదన్నారు.

**రూపాయికే నల్లా కనెక్షన్**

మున్సిపాలిటీల్లో మిషన్ భగీరథ పనులు తుదిదశకు చేరుకొన్నాయి. రాబోయే కొద్ది రోజుల్లో రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తూ.. ఇంటింటికీ మంచినీళ్లు ఇవ్వబోతున్నాం.

**ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా..**

మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించి రాష్ట్రాన్ని ఫ్లోరైడ్ రహితంగా తీర్చిదిద్దామని గవర్నర్ అసెంబ్లీలో చెప్పారు. ఈ పథకం దేశానికి ఆదర్శంగా మారిందని, గత పాలకులు 60 ఏండ్లలో సాధించలేనిది.. తన ప్రభుత్వం అతి తక్కువ కాలంలో సాధించిందని తెలిపారు. మిషన్ కాకతీయ ద్వారా కాకతీయరాజులు నిర్మించిన 45 వేల పురాతన చెరువులను పునరుద్ధరించే మహాయజ్ఞాన్ని విజయవంతంగా పూర్తిచేశామని, దీంతో భూగర్భ జలాలు పైకొచ్చాయని, చేపల పెంపకం జోరందుకున్నదని పేర్కొన్నారు. నదీజలాల వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించి పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేశామని.. 20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని వివరించారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులను రీ డిజైన్‌చేసి, అంతర్రాష్ట్ర వివాదాలను పరిష్కరించుకొని కాళేశ్వరం నిర్మించుకొన్నామని, పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తవు తున్నాయని తెలిపారు. ఒకనాడు కరువుకాటకాలకు చిరునామాగా మారిన తెలంగాణ, ఇవాళ దేశానికి అన్నంపెట్టే స్థాయికి ఎదిగిందని గవర్నర్ చెప్పారు. తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో 1.41 కోట్ల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు చేయగలిగితే.. నేడు ఏడాదికి 2.10 కోట్ల ఎకరాల భూమిలో పంటలు పండిస్తున్నామని పేర్కొన్నారు. 1.04 కోట్ల ఎకరాల్లో వరి సాగయిందని, పత్తిసాగులో తెలంగాణ దేశంలో రెండోస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. రైతుబంధు, రైతుబీమా ద్వారా అన్నదాతలకు అండగా నిలిచామని చెప్పారు.

**స్వచ్ఛ భారత్ అవార్డులో తెలంగాణ హ్యాట్రిక్**

స్వచ్ఛభారత్‌లో తెలంగాణ మరోసారి నంబర్ వన్‌గా నిలిచింది. వరుసగా మూడోసారి ఈ అవార్డును దక్కించుకుని సరి కొత్త రికార్డును నమోదు చేసింది. అలాగే, జిల్లాల కేటగిరీలో కరీంనగర్ జిల్లా జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. ప్రతి ఏటా స్వచ్ఛ భారత్ కింద కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాలు, జిల్లాలు, బ్లాక్‌లు, గ్రామ పంచాయతీలవారీగా అవార్డులు అందజేస్తోంది. రక్షిత తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ విభాగంలో పనితీరును మదింపు చేసి ఈ పురస్కారాలకు ఎంపిక చేస్తోంది. స్వచ్ఛ సుందర్ సముదాయిక్ సౌచాలయ (ఎస్ఎస్ఎస్ఎస్), సముదాయిక్ సౌచాలయ అభియాన్ (ఎస్ఎస్ఎ) చెత్త, వ్యర్థాలను తొలగించేందుకు గందగీ ముక్త్ భారత్ (డీడీడబ్ల్యూఎస్) కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది.

ఈ మూడు కేటగిరీల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు తెలంగాణను స్వచ్ఛభారత్ అవార్డుకు ఎంపిక చేసినట్లు గందగీ ముక్త్ భారత్ డైరెక్టర్ యుగల్ జోషి తెలిపారు. అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా వర్చువల్ పద్ధతిలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈ అవార్డులను అందజేయనున్నారు.









స్వచ్ఛభారత్ అవార్డును వరుసగా మూడో సారి దక్కించుకోవడంపై పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆనందం వ్యక్తం చేస్తూ, దేశ స్థాయిలో మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమే ఈ అవార్డులు గుర్తింపు అని తెలియజేశారు.

**ఉపాధిహామీలో తెలంగాణనే దేశంలో నెంబర్ వన్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ క్యాలెండర్-2021ని హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో గల తన కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో అత్యంత విజయవంతంగా నిర్వహించి, తెలంగాణను దేశంలో నెంబర్ వన్‌గా నిలిపిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధి కూలీలు అందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో అత్యధికంగా 18కోట్ల పని దినాలను పూర్తి చేసిన ఘనత తెలంగాణది. ఇది చరిత్రాత్మకం. ఈ ఘనత మన అందరిదీ. దీన్ని సాధించిన తీరు అమోఘం. గతంలో ఉపాధి పనులు అతి తక్కువగా జరిగేవి. కొద్ది మందికి మాత్రమే ఉపాధి దక్కేది. ఇప్పుడు ఉత్పాదక రంగాలు, వ్యవసాయం, కాలువలు, రోడ్లు వంటి ఉపయోగపడే పనులు జరిగాయని మంత్రి చెప్పారు.

"ఈసారి అడిగిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించాం. కరోనా సమయంలో నగరాలు, పట్టణాల నుంచి పల్లెలకు తిరిగొచ్చిన వాళ్ళందరికి ఉపాధి కల్పించడం ఓ రికార్డ్. అలాగే లక్షలాది ఉపాధి హామీ జాబ్ కార్డులు కూడా కొత్తగా ఇచ్చాం. ఇది కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సాధించిన అద్భుతం. అయితే, ఇదంతా కేవలం మేం చెబుతున్న లెక్కలు కావు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన లెక్కలు. కేంద్ర పరిశీలకులు సైతం, తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనేక సార్లు అభినందించారు. అలాగే, ప్రధాన మంత్రి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సైతం అభినందించారు" అని మంత్రి తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ఆర్థిక సంఘం నిధులతో పాటు దానికి సమానంగా అంతే మొత్తాన్ని కలిపి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు అందిస్తుందని మంత్రి చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరిగే పనుల్లో వస్తు సామగ్రి వ్యయం కోసం ప్రతి నెలా 65 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తుంది. 600 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామాల్లో ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది. పంచాయతీల్లో 36 వేల మంది పారిశుధ్య కర్మచారుల వేతనాలకు 8500/- రూపాయలకు పెంచింది. గ్రామ పంచాయతీల్లో పని చేసే సిబ్బందికి 2 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించింది. ఇక

**పంచాయతీలు ఏకీకృతంగా ఉండరాదు**

గ్రామపంచాయతీలు నేలవిడిచి సాముచేయవద్దని, ఏకీకృతంగా కాకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో వ్యవస్థీకృతంగా గ్రామాల రూపురేఖలు మార్చాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రభుత్వమే చాలా పనులు నిర్వహిస్తున్నది. మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, విద్యుత్‌శాఖ ద్వారా నిరంతర విద్యుత్ అందిస్తున్నది. వ్యవసాయశాఖ ద్వారా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలుచేస్తున్నది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించింది. గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆర్థికప్రేరణను ప్రభుత్వమే అందిస్తున్నది. పాఠశాలల్లో విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడుతున్నది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నది. రేషన్‌షాపుల ద్వారా బియ్యం, ఇతర సరుకులు అందిస్తున్నది. ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్స్, కల్యాణలక్ష్మి లబ్ధి ప్రభుత్వ యంత్రాంగం ద్వారానే జరుగుతున్నది. రహదారులు, వంతెనలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం తదితర పనులన్నీ ప్రభుత్వమే గ్రామపంచాయతీలపై ఎలాంటి భారం పడకుండా నిర్వహిస్తున్నది అని సీఎం వివరించారు.





## నీరే ప్రాణము జగతికి : కేటీఆర్



నీటి విలువను డబ్బుతో లెక్కకట్టలేము. నీరే సమస్తం. తొలకరి జల్లుల స్పర్శకే పుడమి తల్లి పులకరిస్తూ మట్టి పరిమళాలను వెదజల్లుతుంది. తడి తగలని మట్టి జీవాన్ని కోల్పోయి నిస్సారంగా మారుతుంది. నీటి పదను అంటీ అంటగానే విత్తనం భూమి పొరలను చీల్చుకుని మొక్కగా మారుతుంది, వేల విత్తనాలకు పురుడు పోస్తుంది.

జలం అంటే సంస్కృతంలో జీవనం. పంచభూతాల్లో (ఆకాశం, వాయువు, భూమి, అగ్ని, నీరు) ఒకటి. సమస్త ప్రాణులు మొక్కలు నీటి వల్లనే జనిస్తాయి, జీవిస్తాయి. మనిషి పుట్టుక నుంచి చావుదాకా నీటితోనే గమనం. తినే తిండి, తాగే నీరు, పీల్చేగాలి అన్నీ నీటి రూపాలే. మొక్కలు కార్బన్ డై ఆక్సయిడ్‌ను, విష వాయువులను పీల్చుకొని నీటితో శుద్ధి చేసి ఆక్సిజన్‌ను మానవాళికి అందిస్తాయి. భూగర్భంలోని ప్రతి ఖనిజం, ప్రతి రసాయనం, ప్రతి మూలకం జల సంబంధమే. భూమి తాపాన్ని చల్లార్చేది నీరే. జ్వలించే లావా (అగ్ని పర్వతాలు)ను చల్లార్చేదీ నీరే. ఆరు ఖండాలను సముద్రాలతో ఆవరించి సూర్యతాపాన్ని భూమిపై సమతుల్యంగా (బ్యాలెన్స్) ఉండేలా చూసేదీ, సకల జీవుల మనుగడకు ఆధారం నీరే. ప్రాణకోటిని ప్రకృతితో అనుసంధానం చేసేదీ నీరే. మండుటెండలో దప్పికతో సొమ్మసిల్లిన మనిషి గొంతును తడిపి ఆ ప్రాణాన్ని నిలబెట్టే నీటికి వెలకట్టగలమా?

చేలను తడిపే నీటి జాడ కోసం తపించి తపించి వందల అడుగుల లోతుకు బోర్లు వేసి వేసి ఆ అప్పులతో బలవన్మరణాలకు పాల్పడిన వేలకొద్ది రైతుల భార్యాబిడ్డలకు తెలుసు నీటి విలువ ఎంతో? పసిడి పంటలు పండే భూములున్నా నీటి కోసం గోసపడి దుబాయికి, బొంబాయికి వలసబోయి అష్టకష్టాలు పడుతూ నగరాల్లో జీవచ్ఛవాలుగా ఉంటూ, కల్వకుర్తి, కాళేశ్వరం నీళ్ళు తమ భూములను ముద్దాడుతున్నాయని, శిశిరంలో సైతం జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయని తెలుసుకొని తిరుగు ప్రయాణమైన పాలమూరు, మెతుకుసీమ వలసజీవుల కళ్ళల్లోని ఆనంద బాష్పాలకు వెలకట్టగలమా? దోసెడు నీళ్ళ కోసం కోసెడు దూరం నెత్తిపైన కుండలను పెట్టుకొని నడిచిన తెలంగాణ అక్క చెల్లెళ్ళ అడుగు జాడలను వెదుక్కుంటూ తమ గడప ముందుకు వచ్చిన 'మిషన్ భగీరథ' పైపుల నల్లాల్లోంచి ఒలుకుతున్న స్వచ్ఛమైన తాగునీటి సవ్వడుల వెనుక దాగిన కేసీఆర్ విజన్‌కు వెలకట్టగలమా? నీరు పల్లమెరుగు సామెతను తలకిందులు చేస్తూ బాహుబలి పంపులతో ఐదువందల మీటర్ల ఎత్తుకు ప్రాణహిత జలాలను ఎదురెక్కిస్తున్న భగీరథ ప్రయత్నానికి ధర నిర్ణయించగలమా?

గతంలో నేను తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా దక్షిణ అమెరికాలోని బ్రెజిల్ దేశంలో జరిగిన 8వ ప్రపంచ జల సదస్సుకు హాజరైనప్పుడు తెలిసింది సమస్త దేశాల్లో, నాలుగు వందల కోట్ల జనం తాగునీటి కోసం, సాగునీటి కోసం ఎంత గోసపడుతున్నారోనని! నదుల నీటి కోసం దేశాల మధ్య యుద్ధ పరిస్థితి నెలకొని ఉందని అర్థమైంది. ప్రపంచంలోని 150 దేశాలు మరో దేశంతో నదుల నీటిని పంచుకుంటూ పరస్పరం ఘర్షణలకు దిగుతున్న దుస్థితి గమనిస్తే పొరుగు రాష్ట్రాలతో చర్చల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకుంటున్న కేసీఆర్ రాజనీతిజ్ఞత ఎంత గొప్పదో తెలిసింది. మరో వందేండ్ల దాకానైనా తెలంగాణకు నీటి గోస రాకుండా, దారి పొడవునా జలాశయాలను నిర్మిస్తూ 'తెలంగాణ బిడ్డను నేన'ని మనమంతా గర్వపడేలా ప్రపంచ పటంలో తెలంగాణ కీర్తిని సుస్థిరం చేసిన సందర్భం.

నీటిని వాణిజ్య వస్తువుగా మార్చుతూ ఇతరులకు చెందనివ్వకుండా, స్వార్థబుద్ధితో, లాభార్జనకు జల వనరులను బంధిస్తున్న మనుషులకు తనలాగే కుళ్ళును, కంపును కడుక్కొని పవిత్రులు కావాలని సందేశాన్నిస్తుంది నీరు. హిమగిరులలో జాలువారినప్పటి స్వచ్ఛతే బంగాళాఖాతంలో కలిసేదాకా తనకుండాలని కోరుకుంటున్నది నీరు. నీరు నాగరికతలను నిర్మిస్తుంది. ఆగ్రహిస్తే నాగరికతలను ధ్వంసం చేస్తుంది. నీరు పరిష్కారమే తప్ప సమస్య కారాదు. జల వివాదాలను సృష్టించేది మనుషులే తప్ప ప్రకృతి కాదు. ఐరాస స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో ఆరవ లక్ష్యం- ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత 2030 నాటికి అందించాలనేది. ఈ లక్ష్య సాధన కోసం పునరంకితమవుదాం. జల సంరక్షణే మన సంరక్షణ!









పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి కోసం ఈ బడ్జెట్ లో రూ. 23,005 కోట్లు ప్రతిపాదించడం పట్ల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హర్షం వ్యక్తం చేశారు.

### రాజకీయ నాయకులు కాదు... గ్రామాలు శాశ్వతం: కేటీఆర్

కొత్త భవనాల నిర్మాణం, రోడ్లు వేయడం, డ్రైనేజీలు మరియు ఇతర పనులు నిజమైన అభివృద్ధి కాదు. ప్రభుత్వం కోటి రూపాయలు కురిపించినా స్థానిక ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రామాల వృద్ధి సాధ్యం కాలేదు. యువత, మహిళలు, వార్డ్ సభ్యులు, సర్పంచ్‌లు మరియు ఇతరులు ముందుకు వచ్చి వారి ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి.

ప్రజలకు నిధులు చేరేందుకు చర్యలు తీసుకోవడం సర్పంచ్‌లు, ఎంపిటిసిల బాధ్యత అని కెటిఆర్ అన్నారు. వారి గ్రామాల అభివృద్ధికి సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. అప్పుడు మాత్రమే గ్రామాలు మోడల్ నివాసాలుగా మారతాయి.

"రాజకీయ నాయకులు శాశ్వతం కాదు. పదవీకాలం పూర్తయిన తర్వాత వారు పదవీవిరమణ చేస్తారు. కానీ గ్రామాలు శాశ్వతంగా ఉంటాయి"అని ఆయన అన్నారు.

### పల్లె దరికి పరిశ్రమ

ఏ జిల్లాలో ఏ పంట పండుతుందో అందుకు అనుగుణంగా అక్కడ సంబంధిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలనే ఉద్దేశంతో మహబూబాబాద్‌లో మిర్చి పంటకు సంబంధించిన ల్యాన్ క్లిపర్ సంస్థను ఏర్పాటుచేశాం. తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి భారీగా పెరిగింది. దేశం మొత్తానికి ధాన్యాగారంగా మారింది. ఈ నేపథ్యంలో రైస్ మిల్లుల సంఖ్య పెంచేందుకు సీఎం స్వయంగా రైస్‌మిల్లర్లతో చర్చించారు.

తెలంగాణలో పారిశ్రామీకరణ వేగంగా విస్తరిస్తున్నదని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల వికేంద్రీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలనే ఎజెండాతో ముందుకు పోతున్నామన్నారు. ఏరోస్పేస్ ఇండస్ట్రీ తూర్పు హైదరాబాద్ ఆదిబట్లలో పరిమితమైందని, ఎయిర్‌పోర్టుకు దగ్గర్లో ఎలక్ట్రానిక్ పరిశ్రమలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలోనే పారిశ్రామికరంగం వికేంద్రీకరణపై దృష్టిసారించామని తెలిపారు. 70% ఉద్యోగాలు స్థానికులకు ఇచ్చే కంపెనీలకు అదనపు రాయితీలు కల్పిస్తామని పేర్కొన్నారు. టీఎస్ ఐపాస్‌లో వచ్చే రాయితీలకు అదనంగా క్యాపిటల్ సబ్సిడీలో 5%, పవర్ రిబేట్‌లో 5%, ఎస్‌జీఎస్టీలో 10% అదనంగా రాయితీ కల్పిస్తున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్

### జవాబుదారీతనం పెంచేలా కొత్త చట్టం

ప్రభుత్వం భారీ పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చిందని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. కొత్తగా జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటుచేసింది. తండాలు, గూడేలు, శివారుపల్లెలు ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. గ్రామపంచాయతీల సంఖ్య 8,690 నుంచి 12,751కు పెరిగింది. 3,146 మంది ఎస్టీలు సర్పంచ్‌లు అయ్యే అవకాశం కలిగింది. గ్రామీణ పరిపాలనా విభాగాలు పరిపాలనకు, ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు అనువుగా ఉన్నాయి. పరిపాలనా సంస్కరణకు కొనసాగింపుగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారాలు, విధులు, నిధుల వినియోగంలో సంపూర్ణ స్పష్టత ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టం తెచ్చింది. ఎస్కే డే కృషివల్ల ఒకనాడు ఉద్యమంగా కొనసాగిన పంచాయతీరాజ్ వ్యవస్థకు పునర్వైభవం తేవటం, గ్రామవికాసంలో విస్తృత ప్రజాభాగస్వామ్యం కల్పించటం, గ్రామాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి బాటలువేయటం, పచ్చని, పరిశుభ్రమైన పల్లెసీమల నిర్మాణం, ప్రణాళికాబద్ధంగా నిధులు వినియోగించటం, అజాగ్రత్త, అలసత్వానికి ఆస్కారంలేని పాలన అందించటం, ప్రజాప్రతినిధులు, అధికారుల్లో జవాబుదారీతనం పెంచటానికి ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టం తెచ్చింది అని సీఎం కేసీఆర్ వివరించారు.





# 2,30,826 కోట్ల భారీ బడ్జెట్‌తో

**పల్లె మురిసి.. పట్నం మెరిసి..**

- **1,000** కోట్లతో సీఎం దళిత సాధికారత పథకం
- రూ.**3000** కోట్లతో మహిళలకు వడ్డీలేని రుణాలు
- రూ.**2000** కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు
- రూ.**1000** కోట్లతో హైదరాబాద్ మెట్రో రెండోదశ
- రూ.**1450** కోట్లతో హైదరాబాద్‌కు సుంకిశాల నీళ్లు
- రూ.**3000** కోట్ల చేయూత.. ఆర్టీసీకి ఇదే తొలిసారి
- రూ.**3000** కోట్లతో 3 లక్షల గొర్రెల యూనిట్లు
- స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం
- ఎస్సీ ప్రత్యేక ప్రగతినిధి **21,306.85**కోట్లు
- ఎస్టీ ప్రత్యేక ప్రగతినిధి **12,304.23** కోట్లు
- **5,522** కోట్లతో బీసీ సంక్షేమం
- ఆసరా పింఛన్లకు **11,728** కోట్లు
- **11,000** కోట్లతో డబుల్‌బెడ్‌రూంలు
- వ్యవసాయానికి **25,000** కోట్లు
- నీటి పారుదలకు **16,931** కోట్లు
- పంటరుణ మాఫీకి **5,225** కోట్లు
- రైతుబంధు కోసం **14,800** కోట్లు
- రైతుబీమాకు రూ.**1,200** కోట్లు
- **1500** కోట్లతో సాగు యాంత్రీకరణ
- పామాయిల్ సాగుకు ప్రోత్సాహం
- **400** కోట్లతో సమగ్రంగా భూసర్వే
- రీజినల్ రింగ్‌రోడ్డుకు **750** కోట్లు
- వర్సిటీలు, ఠాణాల్లో షీ టాయిలెట్లు
- ఆటో డ్రైవర్లకు రిస్క్ అలవెన్సులు
- **720** కోట్లతో గుడుల అభివృద్ధి
- జంటనగరాల్లో ధూపదీప నైవేద్యం
- **7,500** ఆలయాలకు ప్రయోజనం
- కరోనా కట్టడికి **1,178** కోట్లు
- మండలాలు.. జెడ్పీలకు 500 కోట్లు కేటాయింపు నియోజకవర్గాల అభివృద్ధికి ప్రతి ఎమ్మెల్యేకు 5 కోట్లు
- ప్రగతి పల్లెలు.. పురోగామి పట్నాలు
- సాగునీటికి పెద్దపీట.. పట్టణీకరణపైనా అంతే శ్రద్ధ
- సకల జన వికాసం.. దళితులకు సాధికారం
- సంక్షేమ సమతుల్యం.. కేటాయింపుల్లో మానవీయం
- వ్యవసాయం, విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి
- రూ.**2,30,825.96** కోట్లతో భారీ వార్షిక బడ్జెట్

సకల జనుల సంక్షేమం, దళిత చైతన్యం.. పల్లెలు.. పట్టణాల ప్రగతి మధ్య సంతులనం.. మౌలిక సదుపాయాల విస్తరణ లక్ష్యంగా అన్ని రంగాలను సమన్వయం చేసుకొంటూ.. రూ. 2,30,825.96 భారీ అంచనాలతో 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు అసెంబ్లీకి సమర్పించారు. పల్లెల్లో ప్రగతి.. వ్యవసాయాభివృద్ధితో పాటు ఈసారి బడ్జెట్‌లో ప్రధానంగా పట్టణ ప్రగతిపై దృష్టిసారించారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు గణనీయంగా నిధులు కేటాయించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణను ప్రభుత్వం చేపట్టింది. ప్రత్యేక విద్యాపథకం కోసం నాలుగువేల కోట్లను హరీశ్ ప్రతిపాదించారు. సబ్బండవర్గాల ఆకాంక్షలను, సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకొని, సకల జనుల సంక్షేమానికి భారీగా నిధు లు కేటాయించారు. సాంఘిక సంక్షేమానికి రూ.73 వేల కోట్లు, సాధారణ సర్వీసులకు రూ.46,741 కోట్లు కేటాయించారు. దళితుల చైతన్యం కోసం రూ.వెయ్యి కోట్లతో కొత్తగా దళిత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాంను ప్రవేశపెట్టారు. షెడ్యూల్డ్ కులాల ప్రజల అభ్యున్నతికి నిధులు వినియోగిస్తారు. మొత్తం బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి రూ. 1,76,126.94 కోట్లు కాగా, వ్యయం రూ. 1,69,383.44 కోట్లుగా ప్రతిపాదించారు. రెవెన్యూ మిగులును రూ. 6,743.50 కోట్లుగా పేర్కొన్నారు. పెట్టుబడి రాబడి (క్యాపిటల్ రిసిప్ట్స్) రూ.53,850కోట్లు కాగా క్యాపిటల్ వ్యయం రూ. 29,046.77 కోట్లుగా చూపారు. ద్రవ్యలోటును రూ. 45,509.50 కోట్లుగా ఉన్నది. వడ్డీలు పోను ప్రాథమిక ద్రవ్యలోటును రూ. 27,925.22గా ప్రతిపాదించారు.

పల్లె ప్రగతిద్వారా ప్రతి గ్రామంలో అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నది. కులవృత్తులకు ప్రోత్సాహంలో భాగంగా గొర్రెల పంపిణీ, చేపల పెంపకం చేపట్టింది. నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి యూనిఫారాల వస్త్రాన్ని, పండుగలకు పంచే చీరెలు, దుస్తులను నేతల కార్మికుల సొసైటీల నుంచే కొనుగోలు చేస్తున్నాం. తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదనడానికి పట్టణీకరణ ప్రబల నిదర్శనం.

రాష్ట్రం ఏర్పడిన నాడు పరిస్థితి అస్పష్టంగా, గందర గోళంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం అస్పష్టతలను ఛేదిస్తూ, ఆదాయ వ్యయాలను ఆకళింపు చేసుకుంటూ, నూతన రాష్ట్రానికి తగిన విధానాలను అవలంబిస్తూ అభివృద్ధి వైపు వడివడిగా అడుగులేసింది. రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణ మైన పంథాలో ఆర్థిక ప్రణాళికలను రూపొందించింది. లక్ష్యాలను, ఆశించిన సమయంలోనే సాధిం చింది. దీని వెనుక సీఎం కేసీఆర్ నిరంతర మేథోమధనం ఉంది అన్నారు మంత్రి హరీశ్‌రావు.







**రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి**
**పంచాయతీరాజ్ దినోత్సవం శుభాకాంక్షలు : సీఎం కేసీఆర్**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు (ఏప్రిలల్ 24) తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రజల భాగ స్వామ్యం పెరిగినపుడే, వారి సహకారంతోనే పాలనావ్యవస్థ ప్రగతిపథంలో సాగుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ప్రజలను పాలనలో భాగస్వాములను చేయాలనే మహోన్నత లక్ష్యంతో నాటి సోషల్ ఇంజినీర్‌గా ప్రసిద్ధి పొందిన సురేందర్ కుమార్ దే (ఎస్కేడే) పంచాయతీరాజ్ వ్యవస్థకు అంకురార్పణ చేశారని గుర్తుచేశారు.

కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో భాగంగా రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి జరుగాలనే నాటి ఎస్కేడే ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్నదని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నూతన పంచాయతీరాజ్‌చట్టం దేశ పంచాయతీరాజ్ వ్యవస్థకు ఆదర్శంగా నిలిచిందని సీఎం అన్నారు. ఎవరి గ్రామాన్ని వారే తీర్చిదిద్దుకొనేలా ప్రజలను భాగస్వాములను చేస్తూ పల్లెల్లో పాలనావ్యవస్థను ప్రభుత్వం బలోపేతంచేసిందని చెప్పారు. పల్లెల అభివృద్ధికిగాను ప్రతినెలా రూ. 339 కోట్లు, పట్టణాల అభివృద్ధికి ప్రతినెలా రూ. 148 కోట్లు క్రమం తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సహా ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పల్లెలు, పట్టణాలు పరిశుభ్రంగా పచ్చదనాన్ని సంతరించుకొని, అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రం అందుకోని విధంగా తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ కేంద్ర ప్రభుత్వ సంస్థలచేత అనేక జాతీయ అవార్డులు, ప్రశంసలను అందుకొంటున్నదని తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అవుతున్నదనడానికి ఈ అవార్డులు, ప్రశంసలు నిదర్శనంగా నిలిచాయని సీఎం కేసీఆర్ తెలిపారు.

**ప్రతిపల్లె.. ఓ గంగదేవిపల్లి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

తెలంగాణ పంచాయతీలు ప్రగతి పథంలో దూసుకెళ్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఒకప్పుడు రాష్ట్రంలో గంగదేవిపల్లి ఆదర్శ గ్రామంగా ఉండేదని, కానీ ఇప్పుడు ప్రతి గ్రామం ఒక గంగదేవిపల్లిగా మారిందని చెప్పారు. రాష్ట్రంలోని పల్లెలకు పురస్కారాలు ఇవ్వడంతోపాటు, నిధులు కూడా ఇవ్వాలని ప్రధాని నరేంద్రమోదీని కోరారు. తెలంగాణ నుంచి 9 పంచాయతీలు, రెండు మండల పరిషత్‌లు, సంగారెడ్డి జడ్పీకి జాతీయ స్థాయి పురస్కారాలు దక్కాయి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ఈ అవార్డులను అందజేశారు.

తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో ఇటు నీటిపారుదల, అటు వ్యవసాయం అభివృద్ధి సాధించాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ల ఏర్పాటును సీఎం ప్రతిపాదించినట్లు గుర్తుచేశారు. తెలంగాణ నలువైపులా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ దిగుబడులు, ఆహారోత్పత్తులు భారీగా పెరుగబోతున్నాయని, వీటిని నవ్యంగా వినియోగించుకోవడానికి ఆగ్రో ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై దృష్టి పెట్టకపోతే పెద్ద నష్టం జరుగుతుందని గతంలో సీఎం కేసీఆర్ చెప్పిన అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మూడేండ్ల కిత్రమే క్యాబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ ఇప్పటికే 'ఫుడ్ మ్యాప్ ఆఫ్ తెలంగాణ'ను రూపొందించిందని చెప్పారు. ఏ జిల్లాలో ఏ పంట పండుతుందో అందుకు అనుగుణంగా అక్కడ సంబంధిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి భారీగా పెరిగిందని, దేశం మొత్తానికి ధాన్యాగారంగా మారిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లుల సంఖ్య పెంచేందుకు సీఎం స్వయంగా రైస్‌మిల్లర్లతో రెండు దఫాలుగా చర్చించినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలనే ఉద్దేశంతో నర్సంపేట పక్కనే ఉన్న మహబూబాబాద్‌లో మిర్చి పంటకు సంబంధించిన ల్యాన్ క్లివ్‌డ్ సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

– కట్టా ప్రభాకర్,
m : 8106721111
e: akumarkatta@gmail.com



# దళితుల జీవన లయ 'డప్పు' (తప్పెట)

డప్పు ఒక వాయిద్యపరికరం. అది సామాన్య ప్రజల భావోద్వేగాలను ప్రస్ఫుటంగా ప్రకటించి, వారిలో చేతనను ప్రేరేపించే అద్భుత సాధనం. దీనిని కొన్ని ప్రాంతాలలో పలక అని కూడా అంటారు. డక్కి లాంటి ఆకారమె కలిగి వుంటుంది. కాని పెద్దది. రెండడుగులు వ్యాసం కలిగి వుంటుంది. దీనిని ఎక్కువగా చావు.... వంటి కార్యాలకు వాడుతారు. దండోరా వేయడానికి పల్లెల్లో దీనిని గతంలో ఎక్కువగా వాడేవారు. జంతువుల తోలుతో తయారు చేసిన వాయిద్య పరికరమైన డప్పులను కొడుతుంటే వచ్చే శబ్దం ఆధారంగా నాట్యం చేయడాన్ని డప్పు నాట్యం లేదా డప్పునృత్యం అంటారు.

## డప్పు తయారీ

డప్పు యొక్క వృత్తాకార చట్రం (ఫ్రేమ్) చింత లేదా వేప చెక్కతో తయారు చేస్తారు. ఇది ఆరు నుండి ఎనిమిది అంగుళాల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ ఫ్రేమ్ సుద్ద మరియు టాన్జేరిన్ కలపతో ప్రాసెస్ చేయబడిన చర్మం ద్వారా కప్పబడి ఉంటుంది. యువ దున్న (బర్రె) లేదా మేక చర్మంతో ప్రేమ్‌కు గట్టిగా తయారు చేస్తారు. డప్పును అగ్ని సెగకు దగ్గరగా ఉంచడం ద్వారా పదునెక్కుతుంది.

డప్పును కొట్టడానికి రెండు చిన్న కర్రలను ఉపయోగిస్తారు. దీనివల్ల వివిధ రకాల శబ్దాలు వస్తాయి. కుడి చేతిలో పట్టుకున్న గుండ్రటి కర్ర, దీని పొడవు తొమ్మిది అంగుళాలు. దీనిని 'సిర్రె' అని పిలుస్తారు. ఇది డప్పును కొట్టే ప్రధాన పరికరం. 'సితికేనా – చిటికెనా – పుల్లా' మరొక కర్ర ఇది సన్నగా ఉంటుంది. ఇది గుండ్రని కర్ర కంటే కొంచెం పొడవుగా ఉంటుంది.

డప్పుకు చాలా పేర్లు ఉన్నాయి. తమిళనాడులో తప్పు లేదా పరాయి అలాగే మహారాష్ట్రలో డాఫ్ అంటారు. మన తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రలో పలక, రాయలసీమలో తప్పెట, తెలంగాణలో గుండు అంటారు.

## డప్పు విన్యాసం

లేగదూడ చర్మాన్ని ఒక ప్రక్క మూసు నిప్పు సెగ మీద చాసి వాయిస్తే కణ కణా మని శబ్దం వస్తుంది. ఈ డప్పులతో వలయాకారంగా నిలబడి... వాయిస్తూ వుంటారు. నిపుణుడు డప్పును తన ఎడమ అరచేతిని ఫ్రేమ్ ఎగువ అంచుపై ఉంచడం ద్వారా విభిన్న శబ్దాలను పలికిస్తాడు. లయను నియంత్రించడానికి ఎడమ చేతిలో ఉన్న కర్రను ఉపయోగిస్తారు. విభిన్న రకాల "డప్పుల విన్యాసాల"ను "దెబ్బ" అంటారు. పెళ్ళి వూరేగింపులో వాయించే వాయిద్యానికీ, దేవుళ్ళ ఉత్సవాల్లో వాయించే వాయిద్యానికీ ఎంతో వ్యత్యాసముంటుంది. అలాగే మనుషులు చనిపోయినప్పుడు వాయించే వాయిద్యం మరో రకంగా వుంటుంది. ఆయా సంఘటనలకు అనుగుణంగా ఈ వాయిద్యాన్ని మలుస్తారు. జానపద ప్రదర్శన కళలకు, ముఖ్యంగా నృత్యాలకు తోడుగా ఉంటుంది. ప్రదర్శనా కళలు, జానపద నృత్యాల యొక్క అనేక జానపద రూపాలలో ఇది అంతర్భాగం.

ఈ డప్పుల నృత్యాన్నే తప్పెట్ల వాయిద్య మంటారు. రాయలసీమ ప్రాంతాల్లో తప్పెట్లంటారు. ఈ వాయిద్యాన్ని మాదిగ కులస్థులు ఎక్కువగా వాయిస్తూ వుంటారు. ఈనాటికీ ప్రతి పల్లె లోనూ ఏదైనా కార్యక్రమాన్ని లేదా విశేషాన్ని ప్రజలందరికీ తెలియ జెప్పాలంటే డప్పుతోనే ఊరంతా చాటిస్తారు. వివాహాలకు, అమ్మవారి జాతర్లకూ, వీరుళ్ళ పూజలకూ ఈవాయిద్యాన్ని ఎక్కువగా ఉపయోగిస్తూ వుంటారు. ఈ శబ్దం చాలా ఉద్రేక పూరితంగా వుంటుంది.

డప్పు అనేది తెలుగు ప్రాంతాల మాదిగల హృదయ స్పందన. వారి స్వరం, జీవనరేఖ. వారి శరీరంలో ఒక భాగం. విందు లేదా పండుగ, ఆనందం లేదా సంతాపం, ఉదయం లేదా సాయంత్రం, డప్పు సర్వవ్యాప్తి. అతను ప్రపంచానికి అంటరానివాడు కావచ్చు, అయినప్పటికీ జీవితంలోని అన్ని ముఖ్యమైన క్షణాలు అతని డప్పు



లేకుంటే అసంపూర్ణం. ఏదైనా సంఘటన గురించి ప్రజలకు అవగాహన కలిగించడానికి లేదా ప్రచారం చేయడానికి తెలుగు రాష్ట్రాల్లో ఉపయోగించే అత్యంత సాధారణ పరికరం 'డప్పు'. పప్పుధాన్యాల అమ్మకం నుండి గ్రామ పంచాయతీ పిలుపు వరకు అన్ని లౌకిక సంఘటనలను స్థానిక డప్పు కారుడు ప్రజలకు తెలియజేస్తాడు. అదేవిధంగా అన్ని ఆచారాలు, పండుగలలో డప్పుకు ప్రత్యేకస్థానం ఉంటుంది. కొన్ని సమాజాలలో వివాహాలు, మరణాలు కూడా డప్పు యొక్క తోడుగా సూచించబడతాయి.

వేడుకలు మరియు కళలు మాదిగల సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా నివసిస్తున్న సమాజం. గణనీయమైన సంఖ్యలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కూడా నివసిస్తున్నారు.



మాదిగ గూడెమ్ (ఘెట్టో) లోకి ప్రవేశించినప్పుడు, మీకు అనివార్యంగా కనపడే కొన్ని విషయాలు ఉంటాయి. తోలు చర్మ శుద్ధి యొక్క వాసన, కష్టాలతో జీవించే వ్యక్తులు, ప్రతి ఇంట్లో ఒక డప్పు.

## డప్పు నృత్యం

డప్పు కొట్టడం ద్వారా ప్రేరణ పొందిన ఒక ప్రత్యేకమైన కళా రూపం అభివృద్ధి చెందింది. దీనినే డప్పు నృత్యం అంటారు. విభిన్న నృత్య దశలను లేదా కాలు కదలికలను 'అడుగు' అంటారు. ప్రతి దశకు 'అటా డప్పు', 'ఓక్కా సిరా డప్పు', 'సామిడికా డప్పు', 'మడిల్ డప్పు', 'గుండం డప్పు' వంటి వ్యక్తిగత పేర్లు ఉన్నాయి. డప్పు ఆడుతున్నప్పుడు ప్రదర్శకుల భంగిమలు కూడా ఒక సాధారణ దృశ్యం. డప్పు వినడంతో పాటు డప్పు నృత్యం చూడటం ప్రేక్షకులకు ఎంతో ఆనందకరమైన అనుభవం. డప్పు నృత్యంలో పాడిన పాటలు కోరిక్, కొన్నిసార్లు శృంగారపరమైనవి. టైగర్ స్టెప్స్, బర్డ్ స్టెప్స్, హార్స్ స్టెప్స్ డప్పు నృత్యంకు సంబంధించిన కొన్ని కదలికలు. డప్పు నృత్యంలో సంగీతం తరచూ టైటిలేటింగ్, నృత్యం యొక్క లయను ఉంచడానికి నృత్యకారుల అడుగులు చాలా ముఖ్యమైనవి. డప్పు డ్యాన్స్ డ్రమ్ బీట్స్‌తో కూడి ఉంటుంది. ఇది దానికి లయ మరియు స్వరాన్ని అందిస్తుంది. డప్పు అనేది కళాకారులతో పాటు ప్రేక్షకులను ఉత్తేజపరిచే సజీవ నృత్యం. డప్పు నృత్యకారులు లయను పలికించే చీలమండ గంటలను ధరిస్తారు. వారు సాధారణంగా భారీ ఊరేగింపుల ముందు ప్రదర్శిస్తారు. జాతరలు డప్పు నృత్యకారుల ప్రదర్శన ద్వారా ప్రారంభమవుతాయి. పది నుంచి ఇరవై మంది కళాకారులతో కూడిన బృందం వివాహ ఊరేగింపులు, దేవతల పండుగలు, గ్రామ ఉత్సవాలు సందర్భంగా డప్పు నృత్యం చేస్తుంది. పులి మెట్లు, పక్షి మెట్లు, గుర్రపు మెట్లు డప్పు నృత్యంలో ప్రదర్శించే నృత్య కదలికల శైలులు అద్భుతంగా ఉంటాయి. డప్పు యొక్క బీట్, నృత్యకారుల పాదాల కదలికలు ఒకదానితో ఒకటి సమకాలీకరిస్తాయి. నెమ్మదిగా కదిలే, తక్కువ కొట్టుకునే లయ నుండి, నాట్యకారుల మిరుమిట్లుగొలిపే పాదాల కదలికలలో వేగాన్ని పెంచే డ్రమ్స్‌తో క్లైమాక్స్‌కు చేరుకుంటుంది. వారు త్రిస్రా, చతురస్రా, మీర్నా, ఖండగతి, సంకీర్ణ, జాతీలు వంటి అనేక రకాల లయలను ఏడు రకాల బీట్‌లతో కూడినవి ప్రదర్శిస్తారు. వివిధ రకాలైన నృత్యాలను అనుసరిస్తారు. సంక్లిష్టమైన పాదాల కదలికలతో ఒక వైపు నుండి మరొక వైపుకు దూకుతారు. నృత్యకారులు ధరించే దుస్తులు 'తలపాగా' లేదా తల తలపాగా, 'ధోతి', 'దట్టి', చీలమండ గంటలను కలిగి ఉంటాయి.

నృత్యకారులు వృత్తాకార మార్గంలో నెమ్మదిగా కదిలినప్పుడు "ప్రధాన డప్పు" అనే ఆహ్వానంతో ప్రదర్శన ప్రారంభమవుతుంది. ఊరేగింపులో ఉన్నప్పుడు నృత్యకారులు సాధారణంగా వృత్తాకార మార్గంలో లేదా రెండు వరుసల సరళ మార్గంలో కదులుతారు.

## దళిత సౌందర్యం

డప్పు అనేది దళితుల జీవిత ప్రతిబింబం. ముఖ్యంగా తోలు పని చేసే వారు తెలుగు సమాజానికి చెందిన మాదిగ జాతివారు. వీరు వ్యవసాయానికి అవసరమైన తోలు వస్తువులను, చెప్పులను ఉత్పత్తి చేస్తారు. భారతీయ సమాజం ఈ ఉత్పాదక కులాన్ని కుల



వ్యవస్థ పేరిట తక్కువవారిగాను, అంటరానివారిగా చూసింది. ఈ రోజు నీటిపారుదల, వ్యవసాయం, వీటికవసరమైన తోలు వస్తువుల పూర్వ ప్రాముఖ్యతను అస్పష్టం చేస్తుంది. పశువుల పెంపకం, రవాణా, అనేక తయారీ ప్రక్రియలు. సాంకేతిక ప్రత్యామ్నాయాలు ఇంకా అభివృద్ధి చేయవలసిన ప్రపంచంలో తోలు వస్తువులకు చాలా ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. తోలును ఉత్పత్తి చేయడానికి గజిబిజిగా, స్మెల్లీగా, వేగంగా క్షీణిస్తున్న జంతు చర్మాలను శుద్ధిచేసి శుభ్రంగా వుంచుతారు. మాదిగల ప్రధాన వనరు అయిన పశువుల చర్మం శుద్ధిని పెద్ద పరిశ్రమలు వారి అభివృద్ధిని నిరోధించడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ ఈ ప్రధాన వనరు అయిన చర్మశుద్ధి అభివృద్ధి దాదాపు ప్రతి గ్రామం మరియు పట్టణంలో భూమి ఉన్న అంతటా కొనసాగుతుంది. చర్మ పనులతోపాటు వారు గ్రామంలో ఇతర పనులు చేసుకుంటారు. వారే డప్పును సిద్ధం చేసి గ్రామంలోని అన్ని బహిరంగ కార్యక్రమాల్లో ప్రదర్శన ఇస్తారు. సాంస్కృతిక కళారూపం డప్పు ప్రత్యేకంగా దళితులకు చెందినది.

## సంగీత వాయిద్యం డప్పు

హిందూస్థానీ సంగీతం యొక్క బారెల్ ఆకారపు పఖావాజ్, బారెల్ ఆకారపు మృదంగం మరియు కర్నాటక సంగీత సంప్రదాయం యొక్క ఖాజీరా టాంబూరిన్. ఈ డ్రమ్స్ కూడా శాస్త్రీయ నృత్య బృందాలలో భాగం. కర్మ మరియు ఆలయ ఆరాధనలతో కూడిన కొన్ని డ్రమ్స్ పంచముఖ వాద్య, పంబాయి, ఉరుమి, కుండలం, కిర్కట్టి, ఉడుక్కై, నాదస్వరంతో తవిల్. జానపద సంప్రదాయాలు ఉత్తర భారతదేశంలో కనిపించే ఆచార మరియు వినోదభరితమైన, ఢోల్, ఢోలక్, బీహార్ గిరిజనుల ధుమ్సా. తెలుగు రాష్ట్రాల మాదిగల యొక్క డప్పు. మొదలి నాగభూషణ శర్మ గమనించినట్లుగా, రెండు వైపులా ఉన్న డ్రమ్ ఉత్పత్తి చేసే శబ్దానికి మంచి లోతు, వైవిధ్యాన్ని ఇస్తుందని క్లాసిక్ వాదులు భావిస్తున్నప్పటికీ, అది సృష్టించగల విభిన్న సూక్ష్మ నైపుణ్యాలను తెలుసుకోవాలంటే డప్పు నృత్యకారులను చూడాలి, వినాలి. అనేక ఇతర రకాల డ్రమ్స్ ఉన్నప్పటికీ, ఈ రోజు కూడా తెలుగు రాష్ట్రాల్లో గ్రామస్తుల మనస్సులలో, హృదయాల్లో ఒక డప్పు సృష్టించగల అనుభూతిని మరేదీ సృష్టించలేదు.

## నిజామాబాదు జిల్లాలో

ఈ జిల్లాలో దాదాపు అన్ని గ్రామాలలోనూ డప్పు వాయిద్యానికి అధిక ప్రాధాన్యం యిస్తారు. పెళ్ళిళ్ళ సందర్భంలో ఎన్ని ఎక్కువ డప్పులు ఉపయోగిస్తే ఆ పెళ్ళి వూరేగింపును గురించి అంత గొప్పగా చెప్పుకుంటారు. పెళ్ళి ఊరేగింపుల్లో, డప్పుల వారు రకరకాల విన్యాసాలను చేస్తూ వుంటారు. నేలపైన ఒక డప్పును బోర్లించి, దానిపైన చిల్లర డబ్బులు వుంచుతారు. వాద్య కారుడు మరో డప్పుతో వాయిస్తే, ఆ శబ్ద కంపనానికి డప్పు మీదున్న చిల్లరడబ్బులన్నీ నేల మీద పడి పోతాయి. అలాగే నేలపై కరెన్సీ నోట్లను వేసి, లయ తప్పకుండా డప్పును వాయిస్తూనే నేలపై వుంచిన కరెన్సీ నోట్లను చేతితో ముట్టకుండా కంటి రెప్పలతో అందుకుంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో నేటికీ నైపుణ్యం కలిగిన డప్పు వాయిద్యకారులు పెక్కుమంది ఉన్నారు. ఈ ప్రాచీన కళారూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.

–డెస్క్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbarchitecture.com



# పక్షులకు ముప్పుగా పారిశ్రామిక వ్యర్థాలు

## మే 13న అంతర్జాతీయ వలస పక్షుల దినోత్సవం

గత చరిత్రను, మన పూర్వీకుల అనుభవాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా జీవితం గడపడానికే ఉత్సవాలు చేస్తూ ఉంటాము. సమాజానికి ఒక నిర్దేశిత సందేశం ఇవ్వడానికి దినోత్సవాలు చేస్తూ ఉంటాం. సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం పండుగలు చేస్తాం. ఏది చేసినా ఎక్కడ చేసినా ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసమే. పుట్టిన రోజు, పెళ్లి రోజు, అమ్మల రోజు, నాన్నల రోజు, ప్రేమికుల రోజు. ఈ రోజుల్లో మనం ప్రత్యేకంగా వారి గురించి అలోచించి, వాళ్ళను ఆనందపెట్టి మన బాధ్యతను గుర్తు చేసుకొంటాము.

మే 13న ప్రతి సంవత్సరం 'ఇంటర్నేషనల్ మైగ్రేటరీ బర్డ్ డే' గా పరిగణిస్తారు. వలస పక్షుల జీవన విధానాన్ని తెలుసుకోవడానికి, వాటి రక్షణకు సొసైటీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ వారు ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు.

దీన్ని యూనెస్కో 2006లో ప్రారంభించారు. పక్షుల అవసరాలు, అలవాట్లు, వలస వెళ్లే ప్రాంతాల్లో వాటికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించారు. ప్రతి సంవత్సరము పక్షుల పండగలు, ఎడ్యుకేషన్ ప్రోగ్రాములు, వాటి గుడ్లు, పిల్లలను కాపాడే ప్రోగ్రాములు చేపడతారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వలస పక్షుల ప్రదేశాల రక్షణ గురించి ప్రచారం చేస్తూ స్థానికుల్లోనూ అవగాహన కల్పిస్తున్నారు.

మనదేశంలో ప్రతి సంవత్సరము మే నెల 2వ వారము చివరిలో ఈ దినోత్సవాన్ని జరుపుతారు. ఒక్కో దేశములో సీజన్ బట్టి జరుపుకునే తేదీ మారుతూ ఉంటుంది.

ఈ రోజును జరుపుకోవడానికి, వాతావరణ ఛానల్ ప్రతి సంవత్సరం భారతదేశానికి వచ్చే కొన్ని అందమైన వలస పక్షులను పరిశీలిస్తుంది.

బార్ హెడ్డ్ గీసేస్ ప్రపంచంలో ఎత్తైన ఎగిరే పక్షులలో ఒకటి, హిమాలయాల మీదుగా వలస వెళ్ళేటప్పుడు తీవ్ర ఎత్తుకు చేరుకుంటుంది. ప్రతి శీతాకాలంలో భారతదేశంలోకి ప్రవేశించడానికి హిమాలయ శ్రేణిని దాటిన తరువాత, శీతాకాలం ఉపఖండంలో గడుపుతాయి. ఈశాన్యంలోని అస్సాం నుండి దక్షిణాన తమిళనాడు వరకు చూడవచ్చు.

హారియర్స్ ఇవి నివసించే ప్రాంతాలకు విశ్వసనీయతను చూపిస్తాయి. అందువల్ల ప్రతి సంవత్సరం అదే స్థలానికి తిరిగి వస్తాయి. మొంటాగు యొక్క చాలా అవరోధాలు దాటి కజకిస్తాన్, రష్యా, దక్షిణ ఆసియా నుండి భారతదేశాన్ని సందర్శిస్తాయి.

కజఖిస్తాన్‌లో వీటి సంఖ్య స్థిరంగా ఉంది. ఎందుకంటే ఇవి అక్కడ గణనీయమైన సంతానోత్పత్తి విజయాన్ని సాధించాయి.

ఇవి వేసవిని ఐస్లాండ్ లేదా రష్యాలో గడిపిన తరువాత–అక్కడ వాటి సంతానోత్పత్తి, తినడం మరియు పెంచడం–నల్లటి తోక గల గాడ్విట్స్ కఠినమైన శీతాకాలాలు రాకముందే దక్షిణాన వలసపోతాయి.



మట్టి మరియు చెత్తకు ప్రాధాన్యత కారణంగా అవి ఉత్తర భారతదేశంలోని లోతట్టు తడి గడ్డి మైదానాలు, సరస్సులు మరియు చిత్తడి నేలలలోకి వస్తాయి. మన దేశంలో 4-5 నెలలు గడుపుతాయి.

ఎక్కువ ఫ్లెమింగో కుటుంబంలో అతిపెద్ద మరియు విస్తృతమైన జాతులు. సంవత్సరంలో చల్లటి కాలంలో, వెచ్చని ప్రాంతాలకు వలస పోతాయి. ఈ అందమైన పక్షులు నల్ సరోవర్ పక్షుల అభయారణ్యం, ఖిజాడియా పక్షుల అభయారణ్యం, ఫ్లెమింగో నగరం, గుజరాత్ థోల్ బర్డ్ అభయారణ్యంలో శీతాకాలమంతా సమృద్ధిగా కనిపిస్తాయి.

వైట్ వాగ్టైల్ దేశం యొక్క క్రిమిసంహారక పక్షి. ఇది తరచుగా నీటి దగ్గర కనిపిస్తుంది. లాట్వియా యొక్క జాతీయ పక్షి. ఇది ఐరోపా మరియు ఆసియా పాలియార్కిటిక్లలో చాలా వరకు సంతానోత్పత్తి చేస్తుంది.



శీతాకాలాలను మధ్యప్రాచ్యం, దక్షిణ ఆసియా, భారత ఉపఖండంలో గడుపుతుంది. ప్రతి సంవత్సరం, వైట్ వాగ్టైల్ యొక్క కనీసం ఆరు ఉపజాతులు ఈశాన్య భారతదేశాన్ని సందర్శిస్తాయి.

రోజీ పెలికాన్లు భారీ ముక్కులతో పాటు రెక్కల విస్తీర్ణానికి ప్రసిద్ధి చెందాయి. ఇవి 12 అడుగుల పొడవు వరకు విస్తరించి ఉన్నాయి. ఈ పక్షులలో ఎక్కువ భాగం పాకిస్తాన్ వలస వెళ్లి స్థిరపడతాయి. అయినప్పటికీ అవి భారతదేశం మరియు నేపాల్‌లను భారీ సంఖ్యలో సందర్శిస్తాయి. చేపలు పుష్కలంగా ఉండే మంచినీటి సరస్సులలో వీటిని చూడవచ్చు.

నైట్ కాకి అని కూడా పిలువబడే బ్లాక్-కిరీటం గల నైట్ హెరాన్ ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనా, చిలీ నుండి, తూర్పు ఆసియాలో చైనా, తైవాన్ వరకు. శీతాకాలంలో ఎక్కువ భాగం పశ్చిమాన గడుపుతాయి. ఇవి వేసవి సెలవుల కోసం ఆసియాకు, ముఖ్యంగా భారతదేశంలోని బెంగాల్ ప్రాంతానికి వెళ్తాయి.

ఉత్తర పిన్‌టైల్ విస్తృత భౌగోళిక పంపిణీ కలిగిన బాతు. ఇది ఐరోపాలోని ఉత్తర ప్రాంతాలలో, పాలియార్కిటిక్, ఉత్తర అమెరికా అంతటా సంతానోత్పత్తి చేస్తుంది. ఇది ప్రతి శీతాకాలంలో భూమధ్యరేఖ వైపు ఎగురుతూ దక్షిణ దిశగా ప్రయాణిస్తుంది. అందువల్ల భారతీయ చిత్తడి నేలలకు సాధారణ, విస్తృతమైన వలసలు.

సైబీరియన్ క్రేన్ ఇవి విలక్షణమైనవి. ఎక్కువగా అంతరించిపోతున్నవి. ఇవి ఏడాది పొడవునా పశ్చిమ సైబీరియాలో గూడు కట్టుకుంటుంది. అయితే ఈ ప్రాంతంపై కఠినమైన, ఘోరమైన శీతాకాలం వచ్చినప్పుడు, ఈ పక్షి 6,500 కిలోమీటర్ల ప్రయాణం భారతదేశానికి కొంత వెచ్చదనం మరియు ఆహారం కోసం చేస్తుంది.

ఐరోపా మరియు మధ్య ఆసియాలోని బ్లాక్-రెక్కల స్టిల్ట్ యొక్క ఉత్తర సంతానోత్పత్తి జనాభా దక్షిణ దిశగా సుదూర వలసలను చేస్తుంది. ఇవి సాధారణంగా ఆగస్టు మరియు నవంబర్ మధ్య భారతదేశంలోని శీతాకాలపు మైదానాలకు చేరుకుంటాయి. మార్చి, ఏప్రిల్ నెలల్లో వాటి సంతానోత్పత్తి ప్రదేశాలకు తిరిగి వెళతాయి.

ప్రపంచ వారసత్వ ప్రాంతాలకు వ్యర్థ పదార్థాలు, కాలుష్యం వంటి కారణంగా నష్టం జరుగుతుంది. రోజు రోజుకు పర్యాటకం అభివృద్ధి చెందుతోంది. ప్లాస్టిక్, ఇతర వస్తువులను ఇష్టానుసారం వేయకుండా వలస పక్షులను కాపాడాల్సిన బాధ్యత కూడా పర్యాటకులపై ఉందంటూ సూచించింది యూనెస్కో. ప్రపంచ వారసత్వ ప్రదేశాలు పక్షులకు విరామ స్థలాలుగా ఉంటున్నాయి. పలు వారసత్వ ప్రదేశాల్లో జల కాలుష్యం ప్రధాన సమస్యగా ఉంటుంది. ప్లాస్టిక్, పారిశ్రామిక వ్యర్థాలు పక్షుల ప్రాణాలకు ముప్పుగా మారాయి.

– ఎసికె. శ్రీహరి
m : 9849930145
e : ackvs08@gmail.com

# తెలంగాణా చారిత్రక గాథాలహరిలో

# ఇక్కుర్తి - అగ్గలయ్య

ఆలేరు నదీలోయ నాగరికతకు ఇక్కుర్తి ఒక పురాతన సాక్ష్యం. ఇక్కుర్తి గొప్ప చారిత్రకస్థలం. అతిపురాతన నాగరికతల నిలయం. ఆదిమానవులకాలం నుండి నేటి వరకు చరిత్రను పుక్కిటపట్టిన కాలనిఘంటువు, విజ్ఞానసర్వస్వం ఈ వూరు. ఇక్కుర్తి పేరు ఇక్కురికి నుండి పరిణమించింది. ఈంకురికి ఇక్కురికి అయింది. కురికి అంటే పురాతన ధాన్య విశేషం. పాల్కురికి పాలకుర్తి అయినట్లు ఇక్కురికే పలుకుబడిలో ఇక్కుర్తిగా పిలువబడుతున్నది.

ఇక్కుర్తి యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గ్రామం. ఆలేరుకు కొలనుపాక, ఇక్కుర్తి గ్రామాలు సమాన (7 కి.మీ.ల) దూరంలో ఉన్నాయి. ఈ రెండు గ్రామాలు జైనమత కేంద్రాలుగా ప్రసిద్ధం. కాని, జైనమతంలోని పరిణామాలవల్ల దిగంబర జైనానికి ఆదరణ తగ్గి, ఆడంబరపూర్వకంగా మారిన శ్వేతాంబర జైనానికి చెల్లుబాటు పెరిగింది. ఆలయాలు, సంపదలు, గౌరవాలు ఎక్కువైనాయి. అదిగాక కొలనుపాక కళ్యాణీచాళుక్యులకు తొలుత రాజధానిగా వుండేది. (సోమేశ్వరునికాలంలో కొత్తగా రూపొందించిన కళ్యాణీనగరం రాజధానిగా చేయబడ్డది.) రాజధాని కావడం మూలాన అక్కడే ఉన్న మిగతా గుళ్ళతోపాటు జైనదేవాలయం ప్రసిద్ధమైంది.



**ఇక్కుర్తి అగ్గలయ్య:**

ఇక్కుర్తి నరవైద్యవర అగ్గలయ్య ఆధ్వర్యంలో దిగంబర జైనకేంద్రంగా వుండేది. ఇక్కడ బుద్ధసేనజినాలయం అనే జైనబసది వుండేది. దానికి రాజులు దానాలు, కానుకలు ఇస్తుండేవారు. అగ్గలయ్య జైనమతాన్ని సేవిస్తూ తానిక్కడ పెంచిన మూలికలతో ప్రజలకు ఉచితవైద్యసేవలందిస్తుండే వాడు. అవసరపడినపుడు శస్త్రచికిత్సలు కూడా చేసేవాడు. అగ్గలయ్య గురించి సైదాపురంలోని రెండు శాసనాలలో, మెదక్ జిల్లా సిరూర్ లోని మూడు శాసనాలలో ప్రస్తావనలున్నాయి. క్రీ.శ.1034లో కళ్యాణి చాళుక్యరాజు రెండో జయసింహుడు నెలవీడు పటాన్ చెరు(పొత్తలకెరె)లో వున్నపుడు వైద్యరత్నాకర, ప్రాణాచార్య బిరుదులుగొన్న అగ్గలయ్య అడిగినందువల్ల ముచ్చనపల్లిలోని (ఇక్కుర్తికి 4కి.మీ.ల దూరంలోవున్న ముచ్చనపల్లి ప్రస్తుతం ముస్త్యాలపల్లిగా పిలువబడుతున్న చిన్నగ్రామం) బుద్ధసేన జినాలయానికి, ఇక్కుర్తిలోని వైద్యరత్నాకర జినాలయానికి దానాలుచేసాడని యాదాద్రి-భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట సమీపంలో వున్న సైదాపురం శాసనంలో వుంది. అగ్గలయ్య గురించి మెదక్ జిల్లా సిరూర్ శాసనంలో వివరించబడ్డది. అగ్గలయ్య జైన మాలవ గణానికి చెందిన యాపనీయ సంఘానికి చెందినవాడు. సిరూరుశాసనం (క్రీ.శ.1074)లో కళ్యాణి చాళుక్యరాజు రెండో సోమేశ్వరుడు అగ్గలయ్యను ప్రధానఅడపంగా, మహాసామంతునిగా నియమించాడని వుంది. మెదక్ జిల్లా సిరూర్ శాసనం భువనైక మల్లదేవుని పాలనలో (శాసనకాలం-1074) అగ్గలయ్యను మహాసామంత అగ్గలరస అని పేర్కొన్నది. అగ్గలయ్య దాదాపు 50యేళ్ళపాటు జగదేకమల్ల-1, త్రైలోక్యమల్ల, భువనైక మల్లుల రాజాశ్రయంలో వున్నట్టు తెలుస్తున్నది. గావుండా స్థాయి నుంచి ఎదిగి మహాసామంత పదవిని పొందాడు. అడపం అంటే ఆకు, వక్కలు అందించే సేవకుడు కాదు. తాంబూలస్రవం చేసి, చేయించి, రాజ్యంలోని భూదానాలను లబ్ధిదారులకు అందచేసే రిజిస్ట్రేషన్ అధికారి అడపం. అప్పట్లో తాంబూలం అందుకోవడం శాసనబద్ధమైన రిజిస్ట్రేషన్. వరంగల్ కొండపర్తి శాసనం నుంచి(క్రీ.శ.900) రాయల

శాసనాలలో కూడా అడపాలు ప్రస్తావించబడ్డారు. అగ్గలయ్య ప్రసిద్ధ ఆయుర్వేదవైద్యుడుగాను, చక్రవర్తి ఆస్థానంలో అడపంగాను బాధ్యతలు నిర్వహించాడని శాసనాలవల్ల తెలుస్తున్నది.

**ఇక్కుర్తిబోడు:**

కొలనుపాక-7000లనాడులోని ఒక కంపణం(జిల్లావంటిది) ఆలేరు-40. ఆలేటికంపణంలోనిది ఇక్కుర్తి. ఇక్కుర్తిబండ లేదా ఇక్కుర్తిబోడుగా పిలవబడుతున్న ఇక్కుర్తి చెరువుపక్క క్వారీగుట్ట మీద పడమటివైపు ఒక బండరాయికి పార్శ్వనాథుని విగ్రహం చెక్కబడివుంది. అక్కడ గుడి వుండేదని చెప్పడానికి ఆనవాలుగా గుడిశేరడు రాతిముక్క పడివుందక్కడ. ఆ విగ్రహం ముందర వున్న విశాలమైన చదునైన రాతిప్రదేశం ఒకప్పుడు జైనమునుల ధ్యానాలతో, ప్రార్థనలతో గొప్పప్రాభవంతో వుండి వుంటుంది. అక్కడికి తూర్పు కొసన ఒక నీటిగుండం వుంది. గుండం ఒడ్డున జినతీర్థంకరుని పాదాలు చెక్కివున్నాయి. ఈ గుండం ఒకప్పుడు స్నానవాటిక. ఇక్కడ స్నానం చేస్తూ గట్టున పెట్టిన బట్టలను 'బట్టలభైరవుడు' ఎత్తుకపోయేవాడట. బట్టలభైరవుడు, బత్తలభైరవుడు, బరివాతల దేవుడని స్థానికులు పిలిచేది పార్శ్వనాథుణ్ణే. గుండం పైకి దక్షిణం దిశన జైనమునులు కూర్చుని ధ్యానం చేసుకునేంత చిన్న చిన్నవి, పైకప్పులేనివి, 4 అడుగులఎత్తుండే రాతిగదుల వంటివి పదిదాకా వుండేవి. అవన్నీ క్వారీలో బండలుకొట్టడంలోనే నష్టమైపోయాయి.

పార్శ్వనాథునికి, గుండానికి మధ్య గుట్ట దిగువగా రెండు గుహలుంటాయి. మొదటి గుహలో శివాలయం, అంతరాళంలో దక్షిణాన వీరభద్రుడు, ఉత్తరాన వినాయకుడు గోడలోనే తాపడం చేయబడివున్నారు. గుడి బయట ద్వారపాలకులు చెక్కబడివున్నారు. అక్కడే ఒక విరిగిన విగ్రహం పడివుంది. దానికి రెండువైపుల శిల్పాలున్నాయి. ఒకవైపున్న బొమ్మ దేవతది అసంపూర్ణం. రెండోవైపు తలలేని జైనమూర్తిది. అంతా ఆకారాన్ని చెక్కేసి బొమ్మ కనబడకుండా చేసారు. గుడి ఎదురుగా నాగశిల్పాలున్నాయి. రెండోగుహ ఇపుడు లేదు. గుట్ట దిగి పదడుగులు వేసి తూర్పుకు వస్తే గుట్టరాయికి అద్భుతమైన 'అన్నపూర్ణ' దేవి శిల్పం చెక్కివుంది. పైన శివాలయం, కింద అన్నపూర్ణ శైవమత విస్తరణను సూచిస్తున్నాయి. గుట్టకు ఉత్తరాన గ్రామంలో









అగ్గలయ్య సమాధి వుండేదిట. ఏనుగుల సమాధి, గురువు సమాధి అని పిలిచేవారు. ఇపుడక్కడ ఆనవాలేమీ మిగులలేదు.

**ఇక్కుర్తి-పురామానవుల ఆవాసం:**

ఇక్కుర్తిగుట్ట వెనక దక్షిణం దిక్కున పురామానవుల సమాధులున్నాయి. వాటిలో ఎక్కువగా సిస్తుసమాధులే. కాని, అక్కడ 6 అడుగుల ఎత్తున్న రెండు మెన్హర్లుండడం విశేషం. ఇక్కడ నుండి ప్రారంభమై దాదాపు రెండు కి.మీ.లు ఆదిమానవుల సమాధులు విస్తరించివున్నాయి. వీటిలో సిస్తు సమాధులు, కైరన్లు, డోల్మన్లున్నాయి. ఈ పెట్టెసమాధుల్లో కొన్నింటిలో ఒకేసారి రెండు, మూడు దేహాలను పెట్టిసమాధి చేసినట్లు తెలుస్తున్నది. కొన్ని సమాధుల్లో దక్షిణం దిక్కు తలవైపు బండకు ఒక రంధ్రం చెక్కబడివుంది. ఇది ద్రవిడ సంప్రదాయం. సమాధి చేయడమే ద్రవిడ సంప్రదాయమంటారు. ఇక్కడ బీరప్పగుడిలో లింగాలుగా పూజింపబడుతున్నవి ఒకప్పటి ఆదిమానవుల చేతుల్లోని రాతిపనిముట్లు. రాతిగొడ్డళ్ళు, బొరిగెలు, రాతిసుత్తెలు, రాతికత్తులు ఒకప్పుడు 16 పనిముట్లుండేవి. ఈ సమాధులు, అక్కడ దొరికిన, పరిశీలించిన ఆధారాలు ఆది మానవులిక్కడ పదివేల యేళ్ళ క్రితంనుండి నివసిస్తుండేవారని బోధపడుతున్నది. రాతివనిముట్లు కొత్తరాతియుగానికి చెందినవే. సమాధులే కొంచెం పాతవి లాగున్నవి.

వివిధకాలాలకు చెందిన ఇట్లాంటి రాకానిబొందలు, రక్కనిగుళ్ళు, ఆదిమానవుల సమాధులు (సిస్తులు, కైరన్‌లు, డోల్మన్లు, మెన్హర్లు) ఇక్కుర్తిలోనే కాదు చుట్టువక్కల గొలనుకొండ, మూటకొండూరు, రాయగిరి, బోనగిరి, బీబీనగర్, ఘట్కేసర్, వాసాలమర్రి,ఇబ్రహీం పట్నం, చల్లూరు, రఘునాథపురం, లక్ష్మక్కపల్లె, పోచన్నపేట, బచ్చన్నపేట, సిద్ధులగుట్ట, జనగాం, కళ్ళెం... ఎటూ 50 నుండి వంద కిలోమీటర్ల దూరం ఆదిమానవుల సమాధులు విస్తారంగా విస్తరించి వున్నాయి. హైదరాబాద్

చుట్టుపక్కల ఎక్కడ వెతికినా ఆదిమానవుల పురాయుగపు స్మృతిచిహ్నాలు లెక్కలేనన్ని లభిస్తున్నాయి. సమాధులు, రాతిపనిముట్లు, రాతిచిత్రాలు, కుండలు, రాతలవంటి జాడలు ఎన్నెన్నో దొరకడం తెలంగాణా ఏ పూర్వచారిత్రక ప్రదేశాలతోనైనా సమానంగానో, మిన్నగానో వుందని తెలుస్తున్నది. పరిశోధనలు జరగాలి. కొత్త తెలంగాణా చరిత్ర తిరిగి రాయాలె.

**ఇక్కుర్తి-కొసగుట్ట:**

వూరికి తూర్పున కొశెగుట్ట వుంది. దాని శిఖరం కొశెగా (వాడిగా) వుందని దాన్ని కొశెగుట్టని పిలుస్తారు ప్రజలు. గుట్టమీద గుహలు, ఆదిమానవుల ఆవాసాలున్నాయి. గుట్టకొసన పడమటిదిక్కు రాయికి 'వి' వంటి గుర్తు లోతుగా గంటు చెక్కబడివున్నది.అట్లాంటి గుర్తులను ఆదిమానవుల వాళ్ళ సంచార, నివాస దిశలను తెలుపడానికి వాడుకుంటారని చరిత్రకారులు రాసారు.రైతులు కొత్తపొలాలు అచ్చుకట్టేటప్పుడు తవ్వితే ఈ సమాధుల్లో కొన్ని ఇనుపపనిముట్లు, కుండలు దొరికాయట. అవేవీ మాకు ఎవరు చూపలేదు కాని ఒక కుండపెంకు మీద 'బ్రాహ్మీ'లిపిలో "త" అనే అక్షరం వంటి గుర్తుండడం నేను, నాకు చరిత్రపట్ల ఆసక్తిని కలిగించిన గురువు విరువంటి గోపాలకృష్ణగారు, ఇద్దరం చూసాం. ఇటువంటి లిపిగుర్తులు రాయగిరి సమాధులలో లభించిన కుండపెంకుల మీద ఉండడం గమనించాడు ఒకప్పటి నిజాం పురావస్తుశాఖ సూపరింటెండెంట్ గులాం యాజ్దానీ. ప్రత్యేకంగా వీటి గురించి తాను రాసిన వ్యాసం అప్పటి పురావస్తుశాఖ వార్షికనివేదికలలో చూడవచ్చు. వాటిమీద ఉన్న గ్రాఫిటీలు ఇక్కుర్తి గ్రాఫిటీతో పోలివున్నాయి. అంతేకాదు ఖమ్మం డిగ్రీకాలేజి ఆవరణలోని పురాసమాధులలో దొరికిన కుండల మీద కూడా గ్రాఫిటీలున్నాయి. అవి కూడా పురాలిపి సంకేతాలే. పరిశోధన జరగాల్సివుంది.

**ఇక్కుర్తి గుడులు:**

కొసగుట్ట అడుగున నేలమీద దొరికే పెంకులు, ఇటికపెల్లలు అక్కడొక పురాతన గ్రామం వుండేదనడానికి రుజువులు. గుట్టకు ఉత్తరాన అతిపురాతనమైన రెండు ఆలయాలున్నాయి. ఒకటి శిథిలం కాగా, రెండవది పూజార్చకాదులకు నోచుకుంటున్నది. మొదటిది శివాలయం. ఆ గుళ్ళు రాష్ట్రకూటుల కాలం నాటివే అనిపించడానికి అక్కడ పొలాల్లో లభించిన వినాయకుని విగ్రహం సాక్ష్యమిస్తున్నది. గాణపత్యం అధికంగా ఆదరించబడ్డ కాలం రాష్ట్రకూటులదే. ఇంకా అక్కడి పొలాల్లో శిథిలదేవాలయాల ద్వారబంధాలు, లింగాలు, ఆంజనేయుల విగ్రహాలు దొరుకుతున్నాయి. ఇవన్నీ కాక వూరిలో వీరగల్లులు చాలా చోట్ల వున్నాయి. కొన్నిజాగల అవి దేవుళ్ళుగా పూజింపబడుతున్నాయి. మరొక గుడి వూరి నడుమ వుంది. ఆ గుళ్ళో దుర్గాదేవతను ప్రతిష్ఠించారు. మంటపంలో నంది, ఎదురుగా ఆంజనేయుడుండడం విశేషం. దేవాలయగోపురం మెట్లపద్ధతిలో వుంది. ఆ గోపురానికి చుట్టూ సున్నంతో చేసిన బొమ్మలున్నాయి. వీరులు, ఒంటె, గుర్రాలు, పక్షులు... ఇవే మిగిలివున్నాయిపుడు. ఒకప్పుడు శృంగార శిల్పాలుండేవి. ఏ విధంగా చూసినా ఇక్కుర్తి గ్రామం పురామానవుల ఆవాసం, గొప్ప దేవాలయాల నిలయం అని







చెప్పాలి. పాతగుళ్ళవద్ద పాతమట్టిగోడల జాడలున్నాయి. అక్కడేమైనా మట్టికోటవుండేదేమో... పరిశోధించాలి.

ఇక్కుర్తిని, అగ్గలయ్యని పరిశోధించడానికి చారిత్రక మార్గదర్శనం చేసిన చరిత్రకారుడు విరువంటి గోపాలకృష్ణసార్‌కు, నాతోపాటు క్షేత్రపర్యటనలు చేసిన సహచరులు వేముగంటి గోపాలకృష్ణ, మల్లావఝుల నారాయణశర్మ, చంటి, నాగరాజులకు, జి.కుమారస్వామి, నట్వా ప్రభాకర్ సార్లకు, ఒకసారి మాతోవచ్చిన ద్యావనపల్లి సత్యనారాయణగారికి, ఇక్కుర్తి గ్రామప్రజలకు ఈ సందర్భంగా నా ధన్యవాదాలు.

- శ్రీ రామోజు హరగోపాల్,
m : 99494 98698
e: akshara25@gmail.com

# తీర్పుల్లో నవలలోని అంశాలు

తీర్పుల్లో కవిత్వం కనిపించిన సందర్భాలు చాలా వున్నాయి. కవిత్వమే కాదు కొన్ని సందర్భాల్లో నవలలోని అంశాలు కూడా తీర్పుల్లో కన్పిస్తున్నాయి. చార్లెస్ డికెన్స్ పేరు తెలియని వ్యక్తులు చాలా అరుదని చెప్పవచ్చు. ఆయన రాసిన రెండు పుస్తకాల్లోని విషయాలు రెండు ప్రధాన తీర్పుల్లో ప్రతిబింబించాయి. ఆ రెండు తీర్పులు కూడా సుప్రీంకోర్టు తీర్పులు కావడం విశేషం.

భోపాల్ గ్యాస్ దుర్ఘటన సంఘటనకు సంబంధించి స్పెషల్ లీవ్ దరఖాస్తుని పరిష్కరించే విషయంలో సుప్రీంకోర్టు చార్లెస్ డికెన్స్ రాసిన 'జార్న్‌డైస్ వర్సెస్ జార్న్‌డైస్' కేసుని ప్రస్తావించింది. జస్టిస్ మార్కండేయ ఖట్జూ, జస్టిస్ టియస్ ఠాకూర్‌లతో కూడిన సుప్రీంకోర్టు బెంచి ఈ అంశాలని ప్రస్తావించింది.

రెండవ కేసు కాశ్మీర్‌లో ఇంటర్నెట్‌ని నిలుపుదల చేసినందుకు వ్యతిరేకంగా దాఖలైన దరఖాస్తులని పరిష్కరించే క్రమంలో సుప్రీంకోర్టు చార్లెస్ డికెన్స్ రాసిన 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' అన్న పుస్తకంలోని అంశాలను ప్రస్తావించడం జరిగింది. సుప్రీంకోర్టులోని త్రిసభ్య ధర్మాసనం ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. జస్టిస్ ఎన్.వి.రమణ, బి.ఆర్.గవాయ్ మరియు ఆర్. సుభాష్ రెడ్డిలతో కూడిన ధర్మాసనం 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్' పుస్తకంలోని ఓ పేరాను ఉదహరించింది. ఈ తీర్పుని జస్టిస్ రమణ వెలువరించారు.




ఏదైనా విషయాన్ని బలంగా చెప్పాలనప్పుడు సాహిత్యం అవసరం ఏర్పడుతుంది. అది కథ కావొచ్చు. కవిత్వ చరణాలు కావొచ్చు. నవలలోని అంశాలు కావొచ్చు. కథాంశం కూడా కావొచ్చు. ఈ రెండు తీర్పులనే కాదు. చాలా తీర్పులని, ఉపన్యాసాలని గమనించినప్పుడు ఈ విషయం స్పష్టమవుతుంది.

మొదటి కేసు విషయానికి వస్తే – భోపాల్ గ్యాస్ దుర్ఘటన. అది చాలా సంవత్సరాలుగా సుప్రీంకోర్టులో నలిగింది. కేసుల నడక అమలు కొస్తే న్యాయ వ్యవస్థ నత్తనడక నడుస్తుంది. ఈ విషయం అందరికీ తెల్సిందే.

ఇదే విషయాన్ని జస్టిస్ మార్కండేయ ఖట్జూ, టిఎస్. ఠాకూర్ నేతృత్వంలోని బెంచి ప్రస్తావిస్తూ ఇలా అన్నది – భోపాల్ కేసు దుర్ఘటన కేసులో తీర్పు వచ్చేసరికి మరో 25 సంవత్సరాలు పట్టవచ్చు. అప్పటికి బాధితులు ఎవ్వరూ బతికి వుండకపోవచ్చు.

'ఈ కేసుని పరిష్కరించడానికి ట్రయల్ కోర్టుకి 25 సంవత్సరాలు పట్టింది. అది హైకోర్టులో మరో 15 సంవత్సరాలు తీసుకుంటుంది. ఆ తరువాత సుప్రీంకోర్టుకి వస్తుంది. అక్కడ మరో 10 సంవత్సరాలు పడుతుంది. అప్పటికి బాధితులెవ్వరూ బతికి వుండరు'. కేసుల పరిష్కారానికి ఇన్ని సంవత్సరాలు పడుతుండటం న్యాయమూర్తులని అసహనానికి గురిచేసింది. ఈ కాలయాపనకి కారణం కక్షిదారులు, వాళ్ళ న్యాయవాదులు. న్యాయవ్యవస్థలోని లోపాలని ఆసరా చేసుకొని కేసులని జాప్యం చేస్తున్నారని న్యాయమూర్తి ఖట్జూ అభిప్రాయ పడినాడు.

ఈ విధంగా అభిప్రాయాన్ని అసహనాన్ని వ్యక్తపరుస్తూ న్యాయమూర్తి ఖట్జూ చార్లెస్ డికెన్స్ రాసిన జార్న్‌డైస్ మరియు జార్న్‌డైస్‌లోని అంశాలను ఉదహరించారు. ఆ పుస్తకంలో ఒక కేసు పరిష్కారానికి 100 సంవత్సరాలు పడుతుంది. కొన్ని తరాల తరువాత కూడా కేసు నడుస్తూ వుంటుంది. ఆ కేసులోని పార్టీల వారసులకి, న్యాయవాదులకి అదేవిధంగా న్యాయమూర్తులకి ఎందుకోసం కేసు నడుస్తుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. మన దేశంలో కూడా కేసుల పరిస్థితి అదే దశకు చేరుకుంటుందని న్యాయమూర్తి తన ఆవేదనని వ్యక్తపరిచాడు.

24 సంవత్సరాలుగా నడుస్తున్న భోపాల్ గ్యాస్ దుర్ఘటన కేసులోని ప్రత్యేక లీవ్ దరఖాస్తుని కొట్టివేస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు చేసిన పరిశీలనలు. ఇది 2010లో చేసిన పరిశీలనలు.

ఈ కేసులోని కథాంశం మన దేశంలోని కేసులకి సరిగ్గా సరిపోతుందని చెప్పవచ్చు.

ఇక రెండవ కేసు విషయానికి వస్తే కాశ్మీర్‌లో ఇంటర్నెట్‌ని రద్దు చేసిన సందర్భంలో సుప్రీంకోర్టు ఉదహరించిన అంశాలు. చార్లెస్ డికెన్స్ రాసిన 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్'లోని విషయాలు.

ఆగస్ట్ 5, 2019 నుంచి కాశ్మీర్‌లో ఇంటర్నెట్ సేవలని నిలిపివేశారు. ఆర్టికల్ 370ని తొలగించి కాశ్మీర్‌కి ప్రత్యేక హోదాని తొలగించివేశారు. అది రాష్ట్రం నుంచి కేంద్రపాలిత ప్రాంతంగా మారిపోయింది. ఇంటర్నెట్‌ని నిలిపి వేయడానికి వ్యతిరేకంగా చాలా కేసులు సుప్రీంకోర్టులో దాఖలైనాయి. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకి అది భంగమని దరఖాస్తుదారులు సుప్రీంకోర్టు ముందు

వాదించారు.

ఈ ఇంటర్నెట్ నిషేధం అవసరమని, కాశ్మీర్ లోయలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఇది అవసరమని సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం వాదించింది.

ఈ వాదనలని విన్న సుప్రీంకోర్టు ఇంటర్నెట్ అనేది ప్రాథమిక హక్కులోని ఆర్టికల్ 19లో అంతర్భాగమని, అందుకని ఈ నిషేధాన్ని ఎత్తివేయడానికి ప్రభుత్వం ఆలోచించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అప్పటికే ఐదు నెలలు దాటిందన్న విషయాన్ని కూడా సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.




ఈ తీర్పుని ప్రకటించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ చార్లెస్ డికెన్స్ రాసిన 'ఏ టేల్ ఆఫ్ టూ సిటీస్'లోని అంశాలని కాశ్మీర్‌లోని పరిస్థితికి అద్దం పడుతుందని పేర్కొంటూ అందులోని విషయాలను ప్రస్తావించారు.

"ఇవి మంచి రోజులు, ఇవి చాలా చెడ్డ రోజులు. ఈ కాలం వివేక వంతమైనది. ఇది తెలివి తక్కువ కాలం. విశ్వసించే యుగం, దగాకోరు యుగం.

ఇది కాంతివంతమైన కాలం. ఇది చీకటి కాలం. ఇది వసంతం లాగా ఆశ కలిగించే కాలం, చలికాలం మాదిరిగా నిరాశ కలిగించే కాలం; మన ముందు అన్నీ వున్నాయి, మనముందు ఏవీ లేవు; మనం నేరుగా స్వర్గానికి వెళ్తున్నాం. మనం నేరుగా మరో దారిలో వెళ్తున్నాం.

క్లుప్తంగా - ఈ కాలం ప్రస్తుత కాలంలో - కొన్ని అధికార సంస్థలు గొడవలకి కారణమవుతాయి అని మంచికి కావొచ్చు. చెడుకు కావొచ్చు. ఇందులో ఓ సాదృశ్యం మాత్రమే!"

ఇదంతా తీర్పుకి ముందు ఓ ఉపోద్ఘాతంలా న్యాయమూర్తి చదివారు.

ఇంకా ఇలా అన్నారు - ఈ భూమి మీద స్వర్గంలాంటి ప్రదేశం. అలాంటిది అలజడులకి మిలిటెన్సీ ప్రతిధ్వనిస్తుంది. హిమాలయాలు ప్రశాంతతని వెదజల్లితే, ఇక్కడ రోజూ రక్తం ప్రవహిస్తుంది.

రెండు పార్శ్యాలను, రెండు వ్యతిరేక చిత్రాలను ఇవి చూపిస్తున్నాయి అని న్యాయమూర్తి అన్నారు. రాజ్యాంగంలోని అధికరణ 19లో ఇంటర్నెట్ అంతర్భాగం అని సుప్రీంకోర్టు అంటూనే అది వెంటనే పునరుద్ధరించాలని ఉత్తర్వులు జారీ చేయకుండా, ఈ నిషేధాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని అనడం ఈ తీర్పులోని ప్రత్యేకత. అది మన వ్యాస పరిధిలోనికి అవసరం లేని అంశం.

డికెన్స్ నవల ఫ్రెంచ్ విప్లవ నేపథ్యంలో రాసినది. రూలింగ్ క్లాస్‌కి వ్యతిరేకంగా కార్మికవర్గం యుద్ధం చేసిన రోజులు.

తీర్పుల్లో ఎక్కువగా కన్పించేది ఉర్దూ కవిత్వం. ఆ తరువాత షేక్స్‌పియర్ కొటేషన్లు. చిన్న కథలు ఇట్లా సాహిత్యం కూడా తీర్పుల్లో చోటుచేసుకుంటుంది. మనదేశంలోని కోర్టుల్లో జరుగుతున్న జాప్యానికి సంకేతంగా డికెన్స్ జార్న్‌డైస్ జార్న్‌డైస్ నవలని సుప్రీంకోర్టులోని ఓ బెంచి ఉదహరిస్తే మరో బెంచ్ మరో సందర్భంలో 'టేల్ ఆఫ్ టూ సిటీస్'లోని ఓ సందర్భాన్ని ఉదహరించడం జరిగింది.

న్యాయమూర్తులకి చట్టం మాత్రమే తెలిస్తేపోదు. చాలా విషయాలు తెలిసి వుండాలి. చాలా వాటిమీద పరిజ్ఞానం వుండాలి. వాటిని సందర్భోచితంగా ఉపయోగించాలి. అప్పుడే బలంగా వుంటుంది.

న్యాయమూర్తులకి అన్ని విషయాలు తెలుసని న్యాయవాదులు పొగుడుతూ వుంటారు.

సాహిత్యం పట్ల అభిరుచి వున్న న్యాయమూర్తులే కథలని కవిత్వాలని, నవలలోని అంశాలని ప్రస్తావిస్తూ వుంటారు. అందుకు ఉదాహరణే ఈ రెండు తీర్పులు.

-మంగారి రాజేందర్ (జింబో)
m : 9440483001
e : rajenderzimbo@gmail.com



ప్రకృతే నియంత్రిస్తుంది! **9** ప్రకృతే శాసిస్తుంది!!

# పుడమితల్లికి నిరంతర పురిటి నొప్పులు!

మానవుడి మేధస్సుకు అందిన పరిజ్ఞానం ప్రకారం జీవం కలిగివున్న గ్రహం ఒక్క భూమి మాత్రమే! గెలాక్సీలోని ఇతర నక్షత్ర కూటములలోని (నక్షత్ర కుటుంబాలల్లో) ఏదైనా గ్రహంపై కూడా జీవరాశి వుండవచ్చు. ఆ జీవరాశి భూమిపై గల జీవరాశికి భిన్నంగా కూడా వుండవచ్చు! వాటి జీవన చర్యలు (metabolic) వైవిధ్య భరితంగా కూడా వుండవచ్చు! మానవుడిలాంటి బుద్ధి కుశలతగల జీవులుగాని, ఇంతకన్నా మెరుగైనవిగాని, తక్కువస్థాయివిగాని కూడా వుండవచ్చు! ఈ విషయాలన్నీ భవిష్యత్తులో (వందల, వేల సం॥లు) తేలవచ్చు! నేటి ఆధునిక మానవుడు వాటిని గుర్తించవచ్చు! చూడవచ్చు! లేదా అసలే చూడకపోవచ్చు! దీనికై కొన్ని తరాలు పట్టవచ్చు! నాటికి భూస్వరూపంలో మార్పు జరగవచ్చు! మానవుడిలో కూడా జన్యుపరమైన అనేక మార్పులు చోటు చేసుకోవచ్చు!

ఇలా బుద్ధికుశలతతో సుఖలాలస జీవితం గడపడానికి, విధ్వంసకుడిగా ఎదగడానికి ఆలవాలమైన ఈ భూమి రూపు దిద్దుకోవడానికి వేలాది మిలియన్ సం॥లు పట్టిందని చూసాం! అయితే, భూగర్భ ఖనిజసంపదతో, ఆవాసయోగ్యంగా మారడానికి, సమాంతరంగా సముద్రాలు రూపొందడానికి దారితీసిన పరిస్థితులేంటి అనేది ఓ ప్రశ్న! నేల ఏర్పడిన తర్వాత సముద్రాలు ఏర్పడ్డాయా అనేది కూడా మరో ప్రశ్న! దీనికై భూగర్భ, ఖగోళశాస్త్ర పరిశోధకులు ప్రతిపాదించిన సిద్ధాంతాలు, చేసిన ప్రయోగాలు చూడాల్సిందే.

దీనిపై రెండు సిద్ధాంతాలున్నాయి.

**1. ఖండచలన సిద్ధాంతం 2. పలకల సిద్ధాంతం**

### ఖండచలన సిద్ధాంతం (The Continental Drift Theory)

జర్మనీకి చెందిన **ఆల్ఫ్రెడ్ వెజెనర్** (Alfred Wegener - 1880-1930) ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం ఓ మహా భూఖండిక మూడింట ఒకవంతు భూగోళ భాగాన్ని ఆక్రమించింది. దాదాపు 3,000 కి.మీ. లోతు భూగర్భపు పొరల్లో జనించిన అత్యధిక ఉష్ణ ఫలితంగా కరిగిన విభిన్న మూలకాల ద్రవరూప మిశ్రమం పైకి చిమ్మడం ద్వారా ఈ ఘనరూపమైన నేల, బండరాళ్ళతో కూడుకున్న కొండలు, పర్వతాలు ఏర్పడ్డాయనేది దీని సారాంశం! ఇలా భూగర్భంలో ఏర్పడిన అతి వేడి ద్రవపదార్థం బలహీన పొరలున్న (rift zones), ఆస్తినో ఆవరణం (asthebi sphere), అస్మావరణం (Litho sphere)ల గుండా బయటికి వచ్చి, భూ పైభాగాన్ని ఆక్రమించడం జరిగిందని, ఇలా అనేక ప్రాంతాల్లో విరజిమ్మబడి ప్రవహించి వుంటుందని, ఈ విధంగా ఒక ప్రాంతపు పదార్థం మరో ప్రాంతపు పదార్థంతో కలయిక చెంది ఓ మహా ఖండికగా ఆవిర్భవించి వుంటుందని ఈ సిద్ధాంత భావన!

ఈ చర్య దాదాపు 300-270 మి॥సం॥ క్రితం జరిగి వుంటుందని, 1927లో జరిగిన ఓ సదస్సు (Symposium)లో వెజెనర్ ఈ మహా ఖండికకు **పంగే** (Pangea (or) Pangaea) అనగా నేలల కలయిక (all lands) అని పేరు పెట్టడం జరిగింది. ఇప్పుడు మనం చూస్తున్న ఖండాలన్నీ ఒకప్పుడు కలిసి వుండేవని, ఈ ఖండాల తీరప్రాంతాలను (అంచుల) క్షుణ్ణంగా పరిశీలిస్తే ఒక ఖండపు అంచుతో మరో ఖండపు అంచు అతికేలా (Jig saw Puzzle) వుంటుందని వెజెనర్ భావించాడు.



ఖండికగా రూపొందుతున్న ఊహా చిత్రం

### మహా ఖండిక (Pangea) ఏర్పడిన విధానం :

భూగర్భం నుంచి చిమ్ముక వచ్చిన ద్రవపదార్థం దాదాపు నాలుగు ప్రాంతాల్లో ఘనీభవించినా, అవి నిలకడగా ఉండలేక పోయాయి. అనగా లోపలి పొరల్లో నిరంతరం ఏర్పడే ద్రవపదార్థం, పలుచని పొరల కదలికలతో ఘనీభవించిన ఖండికలు లోతట్టువైపు కదలికను ప్రారంభించాయి. ముందు దక్షిణ ధృవం దగ్గరలోగల **గోండ్వాన** (Gondwana) ఖండిక ఉత్తర దిశగా కదిలి, కర్కటక రేఖ పైభాగాన గల **యూర్అమెరికన్** (Euramerican) ఖండిక దక్షిణ

భాగాన్ని ఢీకొని కలిసి పోయింది. అలాగే, ఉత్తర ధృవ ప్రాంతంలో గల **అంగారన్** (Angaran) ఖండిక దక్షిణవైపు కదిలి, గోండ్వానా, యూర్ అమెరికన్ మహాఖండిక ఉత్తరభాగాన్ని ఢీకొని ఒకే ఒక మహాఖండికగా (Pangea) దాదాపు 270 మి॥ సం॥ క్రితం రూపు దిద్దుకున్నదని వెజెనర్ భావించాడు.

అయితే, భూగోళ ఉత్తర, తూర్పు ప్రాంతంలో వున్న మరో మహాఖండిక (Cathaysis), అనగా నేటి ఉత్తర, దక్షిణ చైనా భూభాగం మాత్రం పైన రూపుదిద్దుకున్న మహాఖండికతో కలవకుండా ఒంటరిగానే వున్నట్లు వెజెనర్ గుర్తించాడు. దీనికి ఆయన అంచుల కత్తిరింపు (Jig saw puzzle)ను ఆధారంగా చూపాడు.

ఇక మిగతా మూడోవంతు భూగోళం ఒకే ఒక మహానీటి ప్రాంతంగా (Panthalass - all sea)గా వుండి పోయిందని సూత్రీకరించాడు.

భూఖండిక విడిపోవడంతో ఏర్పడిన ఖాళీస్థలాన్ని ఆక్రమించడం ద్వారా సముద్రాలు ఏర్పడ్డాయనేది ఈ సిద్ధాంత భావన! దాదాపు 180 మి॥ సం॥ క్రితం ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికా ఖండాల మధ్యన ఏర్పడిన (విడిపోవడంతో) ఖాళీలో నిండుకున్న నీటి భాగం **అట్లాంటిక్** మహాసముద్రంగా రూపుదద్దుకున్నది. అలాగే దక్షిణ అమెరికా భూభాగం. ఆఫ్రికా ఖండిక పశ్చిమ తీరప్రాంతం నుంచి విడిపోగా ఏర్పడిన ఖాళీలో దక్షిణ **అట్లాంటిక్** మహాసముద్రం 40 మి॥ సం॥ తర్వాత (అనగా 140 మి॥ సం॥ క్రితం) ఏర్పడింది. ఇక **హిందూ మహాసముద్రం** భారత ఉపఖండం అంటార్కిటిక్, ఆస్ట్రేలియా (మొదటి గోండ్వానా భాగం)ల నుంచి విడిపోగా దాదాపు 100 మి॥ సం॥ క్రితం ఆవిర్భవించింది. ఇక మిగతా భాగంలో (దాదాపు 63 మి॥ చ.కి.మీ) వున్న నీటి భాగమంతా **పసిఫిక్ మహాసముద్రం**గా గుర్తించడం జరిగింది.




ఖండాలుగా విడిపోక ముందటి దృశ్యం

నిజానికి పసిఫిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం, అట్లాంటిక్ మహా సముద్రాలు కలిసిపోయినట్లు కనపడినా, నీటి సాంద్రతలోని తేడాలతో ఇవి ఒకదానితో ఒకటి కలవలేవు. అలాగే ఖాతానికి, సముద్రానికి ఇదే సాంద్రత వర్తిస్తుంది.

ఇలా ఓ వైపు మహా భూఖండిక ఖండాలుగా, ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, అంటార్కిటికా (గోండ్వానాలోని దక్షిణ భాగం, అలాగే ఉండిపోయిన మిగతా భాగం), ఇండియా లాంటి భూభాగాలతో పాటు, విశాలమైన ద్వీపాలు (మడగాస్కర్, హవాలియన్ మొ॥) ఏర్పడడం, ఏర్పడిన ఖాళీ స్థలాల్లో నీరు (Panthalassa నుండి) చేరి సముద్రాలుగా (Seas), మహాసముద్రాలుగా (Oceans), ఖాతాలుగా (Bays) ఏర్పడ్డాయి.

**మహాఖండిక తిరిగి విభజన :**

ఇలా రూపుదిద్దుకున్న మహాఖండిక, దాదాపు 200 మి॥ సం॥ క్రితం తిరిగి విభజనకు గురై ప్రస్తుతం వున్న ఏడు ఖండాలుగా ఏర్పడ్డాయని ఖండచలన సిద్ధాంతం తెలుపుతున్నది. భూమి లోపలి పొరల్లో (tectonic plates) నిరంతరం జనించే వేడిమికి గంధకం, ఫాస్ఫరస్ లాంటి మూల పదార్థాలు కరిగి, ఇతర ఖనిజ పదార్థాలలో కలిసి మాగ్మాగా మారి బలహీనంగా వున్న భూ ఉపరితలం ద్వారా బయటికి రావడంతో, అప్పటికే ఉపరితలంగా ఏర్పడిన ఖండిక తిరిగి విభజనకు గురైందని వెజెనర్ భావించాడు. ఇలా విభజనకు గురైన ఒక భాగంతో స్వతంత్రంగా వున్న ఉత్తర, దక్షిణ చైనా భూభాగం (cathaysis) కాల క్రమంలో కలిసిపోయి వుంటుందని ఉవాచ!

**మహాసముద్రాల ఆవిర్భావం (Formation of Oceans) :**

మూడోవంతుగా వున్న నీటిభాగం (Panthalassa) మహా

**ఖండ చలన సిద్ధాంతానికి ఆధారాలు :**

పైన ప్రస్తావించిన విధంగా విడివడిన భూఖండాల అంచుల ఆకృతులు ఒకదానితో ఒకటి కలిసి పోయే విధంగా (jig swa) వుండడమే ఈ చలన (drift) సిద్ధాంతానికి మూలాధారమని వెజెనర్ భావించాడు. దీనితోపాటు, శిలజాలు, ఉపరితల రాళ్లు, ఖనిజాలు దాదాపు అన్ని ఖండాల్లో సమతూకంగా మహాఖండికనుంచి పంపిణీ జరిగాయని ఆయన భావన! ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా లభిస్తున్న నేలబొగ్గు, అంటార్కిటికా నేలమాలిగలో అపారంగా వున్న నేల బొగ్గులోని కొంత భాగమే కావడం గమనార్హం! వీటితోపాటు జీవపదార్థ పంపిణీ, ఆవిర్భావాలను కూడా వీటికి వెజెనర్ ఆధారంగా చూపాడు.

పోతే, వెజెనర్ సిద్ధాంతాన్ని భూభౌతిక శాస్త్రజ్ఞులు వ్యతిరేకించారు. దీనికై వీరు లేవనెత్తిన కారణాలు, వెజెనర్ భూభౌతిక శాస్త్ర నిపుణుడు కాదని, ఆయనది ఓ ఊహాత్మక ప్రతిపాదన

## భూమికి పేరెవరు పెట్టారు..!?

సమాధానం.... తెలియదు

ఖగోళంలోని దృగ్విషయాలన్నింటికి నమ్మకాలను బట్టి పేర్లుంటే, ఒక్క భూమికే ఎలాంటి (పౌరాణిక / నమ్మక) పేరులేదు.

భూమి (Earth) – ఆంగ్ల, జర్మనీల అర్థంతో – నేల (ground) అనే పేరు వచ్చింది. (eor(th). e/erth and erde)

భూమికి తప్ప సౌరకుటుంబంలోని సూర్యునితో సహా మిగతా గ్రహాలన్నింటికి అంతర్జాతీయంగా గ్రీక్, రోమ్ దేవతల పేర్లను పెట్టారు. అలాగే ఆయాసమాజాలు (దేశాలు) వారి వారి నమ్మకాన్ని బట్టి పౌరాణిక గాథల్లోని వ్యక్తుల పేర్లను పెట్టుకున్నాయి. అవి.

**సూర్యుడు** – శౌర్యవంతుడు / తేజోవంతుడు
Sun - In Greek, Handsome God - Hellos

**బుధుడు** – మంచి విషయాలను (బుద్ధి) చెప్పేవాడు / తారా చంద్రుల కొడుకు
Mercury - Roman Messanger god (swift footed)

**శుక్రుడు** – రాక్షసుల గురువు / ఉదయ, సంధ్య తార
Venus - Roman godess of love

**అంగారకుడు** (కుజుడు) – నిప్పు, మంగళుడు, భూమిపుత్రుడు, అరుణుడు
Mars - Roman god of war

**గురు** (బృహస్పతి) – దేవ గురువు
Jupiter - chief Roman god / God of light

**శని** – హిందూ దేవుని పేరు
Saturn - Roman god of farming

**యురేనస్** – భారతీయంగా ఎలాంటి పేరు లేదు (పాఠకులు పెట్టవచ్చు)
Uranus - Greek god of sky

**నెప్ట్యూన్** – వరుణుడు (వర్షానికి ప్రతీక)
Neptune - Roman god of sea / water / rain, Greek nature female diety

**ప్లూటో** – యముడు (గ్రహస్థాయి లేదు)
Pluto - Greek god of wealth Roman god of death.

### మహా పలకలు (Major Plates):

భూగోళంలోని ఉపరితలంలో ఏడు (7) మహా పలకలు వున్నట్లు శాస్త్రజ్ఞులు గుర్తించారు. ప్రతీపలక సుమారుగా 125 కి.మీ. మందాన్ని కల్గి వుంటుందని అంచనా! భూగర్భంలో ఏర్పడే ఒత్తిడిల వలన ఇవి నిరంతరం చలిస్తూనే వుంటాయి. వీటి తీవ్రతను బట్టి భూకంపాలు, సునామీలు, పేలుళ్ళు సంభవిస్తాయి. అగ్ని పర్వతాలు విరజిమ్ముతాయి. అవి ఏవనగా...

**1) ఆఫ్రికా** **2)అంటార్కిటికా**
**3) యూరో ఆసియా** **4) ఇండో ఆస్ట్రియా**
**5) ఉత్తర అమెరికా** **6) పసిఫిక్**
**7) దక్షిణ అమెరికా.**

వీటి నిరంతర కదలికలతో కొత్త భూభాగాలు ఏర్పడడం, కొన్ని కనుమరుగు కావడం జరుగుతుంది. పసిఫిక్ పలక (సముద్ర గర్భంలోని) కదలిక ద్వారా అతిపెద్ద హవాలియన్ (16,636.5 చ.కి.మీ) ద్వీపాల సమూహం ఆవిర్భవించింది.

సముద్రంలోని పలకల మందం సుమారు 50–100 కి.మీ. వుంటుంది.

మాత్రమేనని. బహుశా భవిష్యత్తులో వీటికి కార్బన్ డేటింగ్ సిద్ధాంతం వివరణ ఇవ్వవచ్చు! అంతవరకు ఈ సిద్ధాంత వాదనను కూడా గుర్తించాల్సిందే!

### పలకల సిద్ధాంతం (The Plate Tectonic Theory) :

అమెరికాకు చెందిన భూభౌతిక శాస్త్రవేత్త **మోర్గన్** (WJ Morgan 1935) ఈ సిద్ధాంతాన్ని 1966లో ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఊపందుకున్నది. ప్రపంచ వ్యాపితంగా సంభవించే భూకంపాలను, అగ్ని పర్వతాల ఉనికిని, గుర్తించడానికి 1960 ప్రాంతంలో వీటిని గుర్తించే సాధనాల్ని (seismo-meters) అనేక దేశాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సాధనాలు అందించిన గుణాంకాల ప్రకారం, భూమిలోగల పలకల మధ్యన అవినాభావ సంబంధం వున్నట్లు, అలాగే భూఅయస్కాంతానికి సంబంధం వున్నట్లు గుర్తించాడు. వీటితోపాటు గతంలోని భూ ఉపరితల వాతావరణాన్ని (Paleo - climate) మొదటి దశ (past) భూగోళ అయస్కాంత శక్తిని (Paleo-magnetic)లను పరీక్షించడం ద్వారా ఉత్తర ధృవ అయస్కాంతమున్న భూగోళమంతా కదిలి వుండాలని, లేదా భూమి లోపలిపొరలు (teetonic plates) కదిలి వుండడంతో గాని భూఖండికలు ఏర్పడి వుంటాయనేది ఈ సిద్ధాంత భావన! పోతే ఉత్తర ధృవ అయస్కాంతం స్థిరపడి పోవడంతో పలకల చలనమే భూఖండాల ఆవిర్భావానికి కారణభూతమని ఈ సిద్ధాంతం ప్రతిపాదించింది.

వెజెనర్ ప్రతిపాదించిన ఖండచలన సిద్ధాంతమే ఈ సిద్ధాంతానికి ఆధారమైనా, నేడు పలకల సిద్ధాంతం ప్రాచుర్యాన్ని పొందింది. దాదాపు 3.5–3.3 బిలియన్ సం॥ క్రితం భూపొరల్లో కదలికల ద్వారా జనించిన అత్యధిక వేడితో శిలాజాల ద్రవం (magma) ఆస్తినో ఆవరణపు, అస్మావరణపు పొరల నుంచి బయటికి రావడంతో పైనున్న ఈ రెండు పొరలు ఘనరూప ఖండికలుగా విడవడినట్లు పలకల సిద్ధాంత ఉవాచ. అలాగే ఈ

**పలకల చలనం (Plate Movement) :**

భారత ఉపఖండం యురేసియా, టిబెట్ పీఠభూమి వైపు నెమ్మదిగా కదులుతున్నట్లు మనకు తెలిసందే! ఈ కదలికలే హిమాలయాల ఆవిర్భావానికి కారణం. అంతకు ముందు అక్కడ సముద్రం వుండేదని భౌగోళిక చరిత్ర చెపుతున్నది. అలాగే మిగతా పలకలు అట్లాంటిక్ సముద్ర అడుగునగల పలక (Ridge) నుంచి పసిఫిక్ మహాసముద్రం వైపు కదుదలుతున్నది. ఈ వేగం సంవత్సరానికి కేవలం 3-5 సెం.మీ. మాత్రమే! ఇంత నెమ్మది కదలిక కూడా రాబోయే 80 మి॥ సం॥లలో పలకలని ఒకదానితో ఒకటి ఢీకొనేలా చేస్తుంది. ఇందులో ఆస్ట్రేలియా పలక గమనం సంవత్సరానికి (7) సెం.మీ. గా వున్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. అంటే కొన్ని మిలియన్ సం॥ తర్వాత ఈ భాగం, తన నుంచి విడివడిన కవల భాగమైనా గోండ్వానాతో కలవచ్చు కూడా!

ప్రక్రియ నిరంతరం జరుగుతూనే వుంటుందని దీని సారాంశం! ఇలా ఏడు (7) ప్రధాన పలకలు, పది (10) ఉపపలకలు విడివడినట్లు, అలాగే మహాఖండిక (Pangea) అనేక మార్లు ఏర్పడి వుంటుందని, విడిపోయి కూడా వుంటుందని, అనగా మహాఖండికగా ఏర్పడడం, విడిపోవడం ఓ సాధారణ ప్రక్రియగా ఈ సిద్ధాంతం చెపుతున్నది.

భూ ఉపరితల పొర అయిన అస్మావరణపు పలకలు సాపేక్షంగా చలించే విధానాన్ని బట్టి మూడు సరిహద్దులుగా గుర్తించడం జరిగింది.

**అభిసరణ సరిహద్దు** (convergent boundries)

**అపసరణ లేదా నిర్మాణాత్మక సరిహద్దు** (divergent)

**సమాంతర సరిహద్దు** (trasnsform)

అనగా భూ పలకలు కలిసిన, ఢీకొన్న, విడిపోయిన, సమాంతరంగా ప్రయాణం చేసిన విధానాల్ని బట్టి వీటిని విభజించడం జరిగింది.




మహాఖండికగా ఖండాలుగా ఏర్పడడం

**త్రిక సంధి (triple junction) :**

ఇలా పలకల చలనంతో ఏర్పడిన విధంగానే కాక పై మూడు విధాల పలకల సరిహద్దులు కలిసిన భాగం కూడా వుంటాయి. వీటిని త్రికసంధి అంటారు.

ఈ విధమైన పలకల చలనంతో **గోండ్వానా** (Gondwana), (మధ్య భారత్‌లో నివసించే గోండుల గుర్తుగా, ఈ మహాఖండికకు 1800 సం॥లో ఆస్ట్రియాకు చెందిన **ఎడ్వర్డ్‌సుయెస్** (Eadward Suess) అనే శాస్త్రజ్ఞుడు పేరు పెట్టాడు.)* లారేసియా (Laurasia), రొడినియా (Rodinia) మహా ఖండికలు ఏర్పడినవని ఈ సిద్ధాంతం చెపుతున్నది. ఇందులో గొండ్వానా సుమారు 550 మి॥ సం॥ క్రితం ఆవిర్భవించి, సుమారు 180 మి॥ సం॥ క్రితం, అనగా రాకాసి బల్లులు సంచరించే కాలంలో తిరిగి విడిపోవడం ప్రారంభించినట్లుగా ఈ సిద్ధాంతం చెపుతున్నది. మొదట దక్షిణ అమెరికా, అంటార్కాటికాలుగా సన్నని బాతులు వెళ్ళే మార్గంగా విడవడినాయని, తర్వాత ఆఫ్రికా, భారత్ ఉపఖండాలు విడివడినాయని, ఈ సిద్ధాంతం తెలుపుతున్నది. ఇక లారేసియా దక్షిణ తూర్పు యూరప్ (Balkan Peninsula) భాగంగా, భారత్ తప్ప మిగతా ఆసియా భూభాగంగా, ఉత్తర అమెరికా భూభాగంగా విడిపోయినట్లుగా ఈ సిద్ధాంతం భావిస్తున్నది.

ఇలాంటి మహాఖండికలలో రొడినయా (Rodinia) చాల పురాతనమై మహాఖండిగా, 1970లో **వాలెంటైన్** మరియు **మూర్స్** అనే శాస్త్రజ్ఞులు గుర్తించి, అది సుమారు 1.1 బిలియన్ సం॥ క్రితం ఏర్పడినట్లుగా చెపుతున్నారు. తిరిగి ఇది 750-633 మి॥ సం॥ క్రితం విడిపోయినట్లుగా వీరు భావించారు. అనగా, పంగే, గోండ్వానాల కన్నా ముందు ఏర్పడినదన్నమాట.

ప్రస్తుతం మనం నివసిస్తూ, అనుభవిస్తూ, ఆనందిస్తున్న, మనకు పుట్టక నిచ్చిన భూమి కథను, చరిత్రను దాదాపుగా ఈ కథనంలో వివరించడం జరిగింది. ఈ విషయాలేవి కొత్తవి కాకపోయినా, కనీసం ఇప్పుడన్నా పురాణ గాథల్ని, అశాస్త్రీయ వాదనల్ని నమ్మకుండా, శాస్త్రీయ ఆలోచనల్ని పెంపొందించ ుకుంటే, కనీసం రేపటి తరమన్నా బాగుపడుతుంది. ముఖ్యంగా ఉపాధ్యాయులకు ఈ తాత్విక చింతన చాలా అవసరంగా భావించాలి. విద్యార్థులకు, మన పిల్లలకు ఈ విషయాల్ని చెప్పగలగాలి.

**భౌగోళిక మార్పులు, రూపాంతరాల గూర్చిన డాక్యుమెంట్లు నేడు అనేకం లభిస్తున్నాయి. యూ ట్యూబ్‌లో దొరుకుతాయి. మీరు చూడండి! పిల్లలకు చూపండి!!**

***(వచ్చే సంచికలో భూగోళం యొక్క సహజ కవచకుండాలల గూర్చి చూద్దాం!)***

**- డా॥ లచ్చయ్య గాండ్ల,**
m : 9440116162
e : drglachaiah@gmail.com

## మే 18 ఇంటర్నేషనల్ మ్యూజియం డే

# వారసత్వ సంపద

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియమ్స్‌ను ప్రోత్సహించడానికి, అంతర్జాతీయ సమాజ వృద్ధిలో మ్యూజియంల పాత్ర గురించి అవగాహన కల్పించడానికి మ్యూజియం డే ముఖ్యమైనది.

మ్యూజియాలు మౌనముద్ర దాల్చినట్లుగా కనిపిస్తాయి. నిజానికి అవి నిరంతరం మాట్లాడుతూనే ఉంటాయి. అవి ఉబుసుపోని మాటలు కాదు. కళాతత్వాన్ని గురించి విడమరచి చెప్పే మాటలు. చరిత్రను కళ్లకు కట్టినట్లుగా వ్యాఖ్యానించే మాటలు. కొన్ని మాటలు మాటలుగా మాత్రమే ఉండవు. అవి వెలుగుదీపాలై దారి చూపుతాయి. మ్యూజియంలోకి అడుగుపెట్టడం అంటే గంభీరమైన పాతభవనంలోకి అడుగుపెట్టడం కాదు. ఒక కొత్త దారిని వెదుకుతూ వెళ్లడం. జర్మనీలో ఎన్నో ప్రసిద్ధ మ్యూజియాలు ఉన్నాయి.



'కవులు, ఆలోచనావాదుల భూమి'గా పిలవబడే జర్మనీ కళా, సాంస్కృతిక మేధా వికాసం ఆ దేశంలో కొలువుతీరిన మ్యూజియాల్లో వెయ్యివెలుగులై కనిపిస్తుంటుంది.

**'ఇంటర్నేషనల్ మ్యూజియం డే' సందర్భంగా కొన్ని మ్యూజియాల గురించి సంక్షిప్తంగా...**

**స్పేస్ ట్రావెల్ మ్యూజియం:** స్పేస్ టెక్నాలజీకి అద్దంపట్టే ఈ మ్యూజియం ఫ్రాన్‌కోనియన్ నగరంలో ఉంది. భవిష్యత్ దార్శనికుడు, రాకెట్ సాంకేతిక జ్ఞాన మార్గదర్శిగా పేరున్న హెర్మన్ ఒబెర్త్ జ్ఞాపకాలకు సంబంధించిన వస్తువులతో పాటు క్యుములస్ రాకెట్, సిర్రస్ రాకెట్‌లాంటి రకరకాల రాకెట్లు ఇక్కడున్నాయి. మ్యూజియం ముందు కనిపించే స్విస్ జెనిట్ సౌండింగ్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణ.

**బవేరియన్ నేషనల్ మ్యూజియం:** మ్యూనిచ్‌లో ఉన్న ఈ మ్యూజియం జర్మనీలోని అతి పెద్ద మ్యూజియంగా పేరు గాంచింది. డెకొరేటివ్ ఆర్ట్స్‌కు సంబంధించిన ఈ మ్యూజియాన్ని 1885లో నిర్మించారు. ఆర్ట్ హిస్టారికల్, ఫోక్‌లోర్ కలెక్షన్ అనే రెండు విభాగాలుగా ఉన్న ఈ మ్యూజియంలో ఎన్నో అపురూపమైన వస్తువులు ఉన్నాయి.

**మ్యూజియం ఫైవ్ కాంటినెంట్స్:** మ్యూనిచ్‌లో ఉన్న ఈ మ్యూజియంలో నాన్-యురోపియన్ ఆర్ట్‌వర్క్స్ ఉన్నాయి. 1859లో నిర్మించిన ఈ మ్యూజియం జర్మనీలో రెండవ అతి పెద్ద మ్యూజియంగా పేరు గాంచింది. రెండు లక్షలకు పైగా కళాకృతులు 'మ్యూజియం ఫైవ్ కాంటినెంట్స్'లో ఉన్నాయి.

**జర్మన్ స్టీమ్ లోకోమోటివ్ మ్యూజియం:** ఫ్రాంకోనియాలో ఉన్న ఈ మ్యూజియాన్ని 1977లో నిర్మించారు. ఈ మ్యూజియం ఉండే స్థలంలో 1895లో నిర్మించిన లోకోమోటివ్ షెడ్ ఉండేది. దాదాపు 30 స్టీమ్ లోకోమోటివ్‌లు ఈ మ్యూజియంలో ఉన్నాయి.

**టాయ్ మ్యూజియం:** ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఈ టాయ్ మ్యూజియం నురెంబెర్గ్‌లో ఉంది. 1971లో నిర్మితమైన ఈ మ్యూజియంలో ప్రాచీన చరిత్ర నుంచి ఆధునిక చరిత్ర వరకు కళ్లకు కట్టే బొమ్మలు, కళాకృతులు ఉన్నాయి.

**మ్యూజియం బ్రాండ్‌హోర్స్ట్:** 2009లో మ్యూనిచ్‌లో నిర్మించిన ఈ మ్యూజియంలో ఆధునిక కళకు అద్దం పట్టే అపురూప కళాకృతులు ఉన్నాయి. విజువల్ ఆర్ట్ మూమెంట్‌లో కీలక పాత్ర వహించిన అమెరికన్ ఆర్టిస్ట్ ఆండీ వర్హాల్‌కు చెందిన వంద చిత్రాలు ఇక్కడ ఉన్నాయి. అమెరికన్ పెయింటర్, ఫొటోగ్రాఫర్ టుంబ్లీ సృజనాత్మక చిత్రాలు 60 వరకు ఉన్నాయి.

**మ్యూజియం ఐలాండ్:** బెర్లిన్‌లో ఉన్న మ్యూజియం ఐలాండ్ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్స్ జాబితాలో చోటు చేసుకుంది. మ్యూజియం ఐలాండ్‌లో ఐదు మ్యూజియాలు ఉన్నాయి. పెర్గమన్, బోడ్, న్యూయిజ్, అల్టే, ఆల్టేన్... అనే ఈ ఐదు మ్యూజియాలను వీక్షించడానికి ప్రపంచం నలుమూలల నుంచి సందర్శకులు వస్తుంటారు. ప్రాచీన చిత్ర, శిల్ప కళాసంపదకు ఈ మ్యూజియాలు అద్దం పడతాయి.

**బ్రైత్-మలి-మ్యూజియం:** దక్షిణ జర్మనీలోని బైబెరక్ నగరంలో ఉన్న ఈ మ్యూజియంలో పురాతత్వ, చరిత్ర, కళలకు సంబంధించిన రకరకాల వస్తువుల కళాకృతులు ఉన్నాయి.

### విశ్వనగరిలో అడవి అందాలు

ప్రకృతితో గిరిజనులది విడదీయరాని బంధం. ప్రకృతినే ఆరాధ్య దైవంగా కొలుస్తూ అందులో మమేకమవుతారు గిరిజనులు. వారి జీవనశైలి ప్రకృతిలాగే రమణీయంగా ఉంటుంది. వారి ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు చూపరులను కట్టిపడేస్తాయి. సామాన్య

జనానికి దూరంగా తమదైన లోకంలో జీవించే అడవిబిడ్డలను చూడాలంటే కాకులు దూరని కారడవి, చీమలు దూరని చిట్టడవి వెళ్లాల్సిన అవసరమే లేదు. మన భాగ్యనగరంలో గిరిజనులను దర్శించవచ్చు. వారి ఆటపాటలను, వారు చెప్పే ముచ్చట్లను మాసబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ట్రైబల్ మ్యూజియంలో ఎంచక్కా ఆస్వాదించవచ్చు.

**గ్రౌండ్ ఫ్లోర్‌లో:** గిరిజన సమాచారం తెలిపేలైబ్రరీ, ఆదివాసీల కాల చక్రం తెలిపే చిత్ర పటం ఉంది.

**మినీ ఆడిటోరియంలలో:** మానవుని పరిణామక్రమాన్ని తెలిపే మ్యూజియం ఉంది. 12 రకాల గిరిజన సంస్కృతులను చూడవచ్చు.

**మొదటి అంతస్తులో:** గిరిజనుల జీవన విధానం ఉట్టిపడేలా గిరిజనుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. సాంస్కృతిక గ్యాలరీలో గిరిజనుల సంగీత పరికరాలు, దృశ్యశ్రవణ విభాగంలో లఘుచిత్ర ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. 18 రాష్ట్రాల్లో ఉన్న గిరిజన సంగ్రహాలయాల్లో ప్రదర్శనకు ఉంచిన వస్తు విశేషాలను టచ్‌స్క్రీన్ కంప్యూటర్‌లో చూసుకునే వెసులు బాటు కల్పించారు.

**రెండో అంతస్తులో...**



కులదేవతల ప్రతిమలు, వేటకు, వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్లను వీక్షించవచ్చు. పండుగలకు చేసే నృత్య ప్రతిమలు, వాయిద్య పరికరాలు, యానాది, ఎరుకల, కోయ, లంబాడీ, చెంచుల, సవరల ఇళ్లు విశేషంగా ఆకట్టు కుంటాయి.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం మరియు ఆదిలాబాద్ జిల్లాల నుండి వచ్చిన గిరిజన వర్గాలకు సంబంధించిన కళాఖండాలను ప్రదర్శించే గ్యాలరీలతో, ఈ గిరిజన వర్గాల జ్ఞానం మరియు కథలను మరియు వారి తరచుగా పట్టించుకోని జీవన విధానాన్ని అందుబాటులో ఉంచడానికి మ్యూజియం ప్రయత్నిస్తుంది.

ఈ ప్రదర్శనలలో జీవన నిర్మాణాలు, వ్యవసాయ పరికరాలు, వేట సాధనాలు, సంగీత వాయిద్యాలు, యెరుకులస్, గోండ్స్, కోయాస్, సవారస్ మరియు లంబాదాస్ వంటి గిరిజన వర్గాల నుండి టేబుల్‌యాక్స్ మరియు దయోరమాలు ఉన్నాయి.

ఇతర సదుపాయాలలో గిరిజన సంస్కృతి మరియు అభివృద్ధిపై చిత్రాలను ప్రదర్శించే మినీ ఆడిటోరియం, భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాలపై 14,500 పుస్తకాలతో కూడిన లైబ్రరీ ఉన్నాయి.

పద్మపురా బొటానికల్ గార్డెన్స్ సమీపంలో అరకు లోయలో ఉన్న గిరిజన మ్యూజియాన్ని 1996లో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్థాపించింది. గిరిజన సంస్కృతిని పరిరక్షించడం, ప్రదర్శించడం అనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఆభరణాలు, వేట సాధనాలు మరియు వంటగది ఉపకరణాలు వంటి రోజువారీ ఉపయోగం యొక్క వస్తువులను ప్రదర్శించడం ద్వారా వివిధ దేశీయ జీవన విధానాలను మ్యూజియంలో ప్రదర్శిస్తారు. కోటిడియన్ జీవిత దృశ్యాలు జీవిత-పరిమాణ విగ్రహాల అమరిక మరియు నిర్మాణం ద్వారా ప్రదర్శించబడతాయి.

హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియంలో అనేక చారిత్రక వస్తువులు వున్నాయి.

మ్యూజియాలను విద్యాత్మకంగా, వినోదాత్మకంగా అభివృద్ధి పరుస్తూ, సాధారణ ప్రజానీకాన్ని మ్యూజియం సందర్శనలో భాగస్వాములను చేయాలి. మన దక్కన్ పీఠభూమిలో వెలుగుచూస్తున్న పురాతన వస్తువులు కూడా చేర్చి తెలంగాణ ప్రతిష్టను పెంచాలి. అంతేకాకుండా కొత్తగా మరెన్నో మ్యూజియాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణలో ఎంతోమంది కవులు, కళాకారులు, రచయితలు ఉన్న విషయం తెలిసిందే. ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగిన మన కళాకారులు, కవులు, రచయితల కోసం ఓ మ్యూజి యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. రాబోయే తరాల కోసం మరెన్నో మ్యూజి యాలను ఏర్పాటు చేసి తెలంగాణ చరిత్రను, ప్రతిష్ఠలను అందరికీ తెలియ జేయాల్సిన అవసరంకూడా ఉంది.

గొప్ప చరిత్రకు కేంద్రాలుగా మ్యూజియంలను ఎందరో చరిత్రకారులు అభివర్ణించారు. మ్యూజియంల స్థాపనకే బాధ్యత పరిమితమైపోయిందనకుండా వాటి పరిరక్షణకు కూడా మనమందరం ముందుండాలి. రాబోయే తరాలకు చారిత్రక వారసత్వ సంపద అందాలంటే - మ్యూజియంలే మంచి మార్గంగా ఉపయోగపడతాయి. ప్రత్యక్ష సందర్శనతో చరిత్రను ఒడిసిపట్టే జ్ఞానాన్ని అందించే పురాతత్వ విజ్ఞాన కేంద్రాలు మ్యూజియంలు. చారిత్రక జ్ఞానం తగ్గిపోతున్న పరిస్థితులు క్రమంగా ఏర్పడుతుండడంపట్ల చరిత్రకారులు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. మన తరువాతి తరాలవారికి విజ్ఞాన, వినోద, సాంస్కృతిక అవసరాలకోసం మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత.

-సువేగా,
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

# లాభసాటి పాడి పరిశ్రమ నిర్వహణ

*(గత సంచిక తరువాయి)*

**నష్టపరిహారం క్లెయిమ్ చేయాలంటే....**

- పశువులు మరణించిన వెంటనే సంబంధిత ఇన్సురెన్సు కంపెనీకి టెలిగ్రామ్ ద్వారా తెలియపర్చాలి.
- సంబంధిత పశువైద్యాధికారి నుండి "డెత్ సర్టిఫికేట్" తీసుకొని సమర్పించాలి.
- పశువుల్ని బ్యాంకు రుణం ద్వారా పొందితే సంబంధిత బ్యాంకు వారికి కూడా తెలియపరచాలి.
- మరణించిన పశువు ఫోటో తీసి ఉంచాలి.
- పశువు కళేబరాన్ని ఇన్సురెన్సు కంపెనీ అధికారుల పరిశీలన నిమిత్తం 24 గంటలుంచాలి.
- కంపెనీ నుండి వచ్చే క్లెయిమ్ ఫారం పూర్తిచేసి, డాక్టర్ ఇచ్చే పోస్టుమార్టం రిపోర్టు, పశువు ఫోటో,చెవిపోగు మొ|| జత వరచి కంపెనీకి సమర్పించాలి.
- కాబట్టి రైతాంగం పశునష్టం, మేపుపై ఖర్చు, ఉత్పత్తి అయ్యే పాల ఖరీదు మొ||లగు వాటి ద్వారా నష్టపోకుండా ఉండాలంటే పశువులకు బీమా తప్పనిసరి గమనించాలి.



**జాతీయోత్పత్తిలో ఐ.టి. కంటే పశుసంపదే ఘనం.**

గ్రామీణ ఆర్థిక రంగానికి వెన్నుముక అయిన పశుసంపద ద్వారా లభించే రాబడి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ. జి.డి.పి. (స్థూల జాతీయోత్పత్తి)లో ఐ.టి. పరిశ్రమ కంటే పాడిపరిశ్రమ వంటి గ్రామీణ ఆర్థిక రంగాల ద్వారా లభించే వాటా, ఉపాధి ఎక్కువ. మొత్తం జి.డి.పి.లో పాడి పశువులు, జీవాలు, కోళ్ళ పరిశ్రమ నుంచి లభించే వాటా 6%. ఈరంగం ద్వారా దేశవ్యాప్తంగా 90 లక్షల మందికి ఉపాధి లభిస్తున్నది. ఇలా జి.డి.పి.లో ఐ.టి. వాటా కంటే 4 రెట్లు అధికంగా పాడిపరిశ్రమ వంటి రంగాలు సమకూర్చుతున్నాయి. ఉద్యోగాల కల్పనలో ఐ.టి.కంటే 8 రెట్లు అధికంగా ఉంది. కాబట్టి వీటిపై చూపుతున్న శ్రద్ధలో ఏ కొంతైనా ఈ రంగం వైపు చూపితే అద్భుతాలు సాధించవచ్చునని ప్రముఖ ఆర్థిక వేత్త, పార్లమెంటు సభ్యుడు జై. శ్రీరామ్ రమేష్ పేర్కొన్నారు.

**2. పాడికి ప్రసిద్ధి చెందిన పశుజాతులు**

భారతదేశంలో ఉన్న దేశవాళీ పశువుల్లో ముఖ్యంగా 26 గోజాతులను, 7 గేదెజాతులను పాల ఉత్పత్తికి అనువైనవిగా గుర్తించారు. దేశవాళీ పశువుల విషయానికి వస్తే మనరాష్ట్రం ఆవుల సంఖ్యలో 6వ స్థానంలోనూ, గేదెల సంఖ్యలో 2వ స్థానంలో ఉంది.

**పాడికి అనువైన "గోజాతి" పశుజాతులు**

1. ఒంగోలు 2. దియోని 3. గిర్ 4. ఎర్రసంధి 5. సాహివాల్ 6. తార్పార్కర్ 7. హర్యానా 8. కాంక్రెజ్

పాడికి అనువైన "గేదె జాతి" పశుజాతులు

1. ముర్రా 2. నీలిరావి 3. మోహసానా 4. సూర్తి 5. జాఫ్రాబాది 6. నాగపురి

పాడికి అనువైన "విదేశీ గోజాతి" పశుజాతులు

1. జెర్సీ 2. హోలిస్టిన్ – ఫ్రీజియన్ 3. బ్రౌన్‌స్విస్ 4. రెడ్‌డేన్ 5. ఐర్‌షైర్

ఆవులు, గేదెల జాతుల్లో ముఖ్యమైన జాతుల లక్షణాలు

**గోజాతి పశువులు :**

**ఒంగోలు :**

- ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు అయిన ఒంగోలు జాతి పశువులు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఒంగోలు జిల్లాలో అత్యధికంగాను, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో పాక్షికంగా ఉన్నాయి.
- పనికి, పాడికి ప్రపంచ విఖ్యాతి గాంచిన ఒంగోలు గోజాతి ఇండోనేషియా, ఫిలిప్పిన్స్, ఫిజి, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, మారిషస్, బ్రెజిల్, వెస్టిండియా, కొలంబియా, అమెరికా, మెక్సికో మొదలగు ప్రపంచదేశాల్లో విస్తరించింది.
- ఒంగోలు జాతి పశువుల శరీరం తెలుపు రంగులో ఉండి పెద్ద సైజు కల్గి, ఎత్తుగా, పొడవుగా ఉంటుంది.
- మునుగులు వెడల్పుగా విశాలంగా ఉంటాయి. ప్రక్కటెముకలు సమంగా ఉంటాయి.
- నుదురు కళ్ళ మధ్య వెడల్పుగా కొంచెం మెరకగా, పొడువుగా ఉంటుంది.
- చెవులు చురుకుగా పొడవుగా, కొంచెం వాలి ఉంటాయి. చివరలు నల్లగా ఉంటాయి.
- గంగడోలు పెద్దగా, కొద్ది కండకలిగి ముడతలతో, వ్రేలాడుతూ, విసరకర్ర ఆకారంలో గొంతునుండి రొమ్మువరకుంటుంది.
- కొమ్ములు కురచగా బలంగా, చివరలు సన్నబడి ఉంటాయి.
- కాళ్ళు పొడుగ్గా కండరాలతో బలిష్టంగా శరీరం చక్కగా అమర్చిఉంటాయి. ఆడపశువుల్లో చక్కటి మెత్తని వెంట్రుకలు కలిగి ఉంటాయి. గిట్టలు, మోకాళ్ళు నల్లగా ఉంటాయి.





- తోక పొడవుగా పిల్లదెక్కలవరకు విస్తరించి ఉంటుంది. తోక కుచ్చు నల్లగా ఉంటుంది.
- మూపురం అటూ ఇటూ పడిపోకుండా పెద్దగా నిలువుగా రెండువైపుల మాంసంతో కూడిన ముద్ద చెండుగా ఉంటుంది.
- శరీరం రంగు తెలుపుగా ఉంటుంది. తల, మెడ, మోపురం, తొడలు, మోకాళ్ళు, దెక్కల పై భాగం, కొనచెవి, కనుచుట్టూ చివర నల్లని వెంట్రుక లుంటాయి.
- ఆవుల్లో పొదుగు మధ్యస్థ సైజులో ఉంటుంది. బరువు సుమారు 450 కిలోలు ఉండి, 300 రోజుల పాడి కాలంలో 613-1120 కిలోల పాల దిగుబడి ఉంటుంది.

మగపశువులు అందంగా, ఆకర్షణీయంగా, నడకలో రాజఠీవి కలిగి మగతనం ఉట్టిపడుతుంది. శేరు తగినంతగా వ్రేలాడుతూ శేరు చుట్టూ నల్లని వెంట్రుకలుంటాయి. మగ పశువులు 600 కిలోల బరువుండి పనిసామర్థ్యం కలిగి ఉంటాయి.

**తార్పార్కర్ :**

- పనికి, పాడికి ఉపయోగపడే ఈ తార్పర్కర్ జాతి పాడికి ప్రసిద్ధి చెందినది. దీనినే తెలుపు సింధి అని కూడా వ్యవహరిస్తారు. బ్రౌన్‌స్విస్‌తో కలిపి సంకరజాతి వృద్ధికి ఈ జాతిని ఉపయోగిస్తున్నారు.
- పాకిస్తాన్‌లోని దక్షిణ పశ్చిమ సింధ్ ప్రాంతంలో ఈ జాతి పశువులు ఉంటాయి
- తార్పర్కర జాతి పశువుల శరీరం బలిష్టంగా మధ్యస్థ సైజులో పొందికగా ఉంటుంది.
- శరీరం తెలుపు లేదా బూడిద రంగులో ఉంటుంది. ముఖం పొడవుగా తల పై భాగం వెడల్పుగా ఉంటుంది.
- తల మధ్యస్థ సైజులో ఉంటుంది. నుదురుభాగం వెడల్పుగా, కంటిపైన కొద్దిగా ఉబ్బుగా ఉంటుంది.
- చెవులు పొడవుగా వెడల్పుగా ఉండి, కొద్దిగా వ్రేలాడుతుంటాయి.
- కొమ్ములు మధ్యస్థ సైజులో ఉంటాయి.
- కాళ్ళు పొట్టిగా, నిటారుగా, బలంగా ఉండి, గట్టి కీళ్ళు కలిగి ఉంటాయి.
- తోక పొడువుగా ఉండి కుచ్చు నలుపుగా ఉంటుంది.
- ఆవులు 400 కిలోల బరువు ఉండి, పాడి కాలంలో 1456-2177 లీటర్ల పాలిస్తాయి.
- మగ పశువులు 560 కిలోల బరువు ఉంటాయి.

**ధియోని :**

- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాల్లో కనబడే ధియోస్ పశువులు పాడికి పేరెన్నిక గాంచినవి.
- పశువులు మధ్యసైజులో ఉంటాయి. నుదురు పెద్దగా, గంగడోలు పెద్దగా ఉంటుంది.
- కొమ్ములు మందంగా బయటకు మరియు లోపలివైపు వంగి ఉంటాయి. చెవులు వ్రేలాడుతుంటాయి.
- తోక పొడవుగా, నిటారుగా ఉంటుంది.
- రంగు తెలుపు మరియు నలుపు లేదా ఎరుపు తెలుపు రంగులో ఉండి, మచ్చలు అక్కడక్కడ ఉంటాయి.
- ఆవుల్లో 700 కిలోల పాల దిగుబడి ఒక ఈతలో ఉంటుంది.

*(తరువాయి వచ్చే సంచికలో)*

– ఆనబోయిన స్వామి
m : 9963 87 2222
e: swamyannaboina@gmail.com



# మంచి పని

"రాణక్కా! రోజూ ఒక మంచిపనయినా చెయ్యాలని మా టీచరు చెప్పారు" అన్నాను పాలుతాగుతూ.

"ఒక ముసలతన్ని రోడ్డు దాటించిన పిల్లాడి కథను మీ టీచర్ ముందుగా చెప్పారు కదా!" అని అడిగింది రాణక్క. అక్కకి పాలలో మీగడ గొంతు దిగదు. అందుకే పాలమీద తేలిన మీగడను తీసేయటంలో మునిగి ఉంది.

"నీకెలా తెలుసు?" ఆశ్చర్యంగా అడిగాను.

"మా టీచర్ కూడా చెప్పారులే. ఒక మంచిపనిచేసి, దాని గురించి రాసి చూపించమన్నారు"

"అయితే ఈ రోజే ఇప్పుడే మొదలు పెడదామా" పాలుతాగేసి ఉత్సాహంగా అన్నాను.

'ఊ' అంటూ ఒప్పుకుంది రాణక్క.

"నేను కూడా మంచి పనులు చేస్తాను" అంటూ చిట్టి తమ్ముడు రాము తయారయ్యాడు.

"అయ్యో! వీడి ముందు చెప్పకుండా ఉంటే బాగుండేది! ఇప్పుడు తుమ్మబంకలా పట్టుకుని వదలడు. మనం ఎక్కడికెళితే అక్కడికి తోక లాగా వస్తాడు. మనం ఏది చెయ్యబోతే అది తనూ చెయ్యాలంటాడు" నాకు చాలా కోపం వచ్చేసింది.

రాము రెండవ తరగతి చదువుతున్నాడు. వాళ్ళ టీచరు మంచి పనులు చెయ్యమని చెప్పలేదాయె. వాడేమో చిన్నవాడు, మేమేమో పెద్దవాళ్లం. రోడ్డును మా అంతట మేము దాటగలం. వాడు దాటలేడు. మరి రోడ్డును దాటడానికి ముసలివాళ్ళకు ఎలా సహాయ పడగలడు?

ఇదంతా వివరించి నచ్చచెప్పాలని చూశాం. కాని వింటే కదా! మంచిగా చెబితే ఎప్పుడూ అర్థం చేసుకోడు. మా వెంటనే తిరగటం మొదలు పెట్టాడు. ఎవరికైనా రోడ్డు దాటటంలో సహాయపడటంతో మంచి పనులు మొదలు పెడతామనుకున్నాం. కాని ఎంతసేపున్నా రోడ్డు దాటడానికి ఒక ముసలావిడగానీ, ముసలాయన గానీ రాలేదు. విసుగొచ్చి ఇంటికి వెళదామనుకుంటుండగా ఒక పెద్దమనిషి కనపడ్డాడు. మరీ అంత ముసలాయన కాదు. రోడ్డు దాటాలనుకున్నట్లే ఉన్నాడు.

మేము పరిగెత్తుకుంటూ అతని దగ్గరికి వెళ్ళాం. రావద్దని చెప్పేలోగా రాము మా వెనక పడి రానే వచ్చాడు. అతని దగ్గరకు వెళ్ళి నిలుచోగానే మా వైపు తేరిపార చూడసాగాడు. రోడ్డు దాటించమని అడగటానికి తటపటాయిస్తున్నాడేమో ననిపించింది.

"రోడ్డు దాటబోతున్నారా?" రాణి అడిగింది.

'ఊ' అని విసురుగా బదులిచ్చి, మరో మాట మాట్లాడకుండా రాము చెయ్యి నా చెయ్యి గభాలున దొరకపుచ్చుకుని రోడ్డు



దాటసాగాడు. రాణి మా వెనుకనే వస్తోంది. మేము అతనికి సహాయ పడేదిపోయి అతనే మాకు సహాయపడుతున్నాడని నాకు అర్థమైంది. నేను రాణివైపు చూశాను. అక్క నవ్వుతోంది. నేను కూడా నవ్వు ఆపుకోలేకపోయాను. ఇద్దరం ఒక్కసారే పెద్దగా నవ్వేశాం. ఏం జరుగుతుందో అతను గ్రహించే లోపునే మాచేతులను వదిలించుకుని ఇంటికేసి పరుగుతీశాం. దారిపొడుగునా నవ్వుతూనే ఉన్నాం. అలా నవ్వుతూ మా ఇంటి తోటలోని కొలను దగ్గరికి వచ్చాం.

"నీటిలో పడిన పురుగుల్ని రక్షిద్దామా" రాణి అడిగింది. 'ఇదయినా మంచి పనే కదా!' అని మునుగుతున్న పురుగుల కోసం వెదికాం. కాని ఆ క్షణంలో నీటిలో మునుగుతున్న పురుగులేవి లేవు. రాము కూడా మాతో చేరి వెదకసాగాడు. వాడు నీటి మీదికి మరీ వంగి ఉండటం చూసి.

"ఓరే రాము! నీటిలో పడతావు. నువ్వు ఇంట్లోకిపో" అని కసురుకున్నాను.

రాము కొంచెం వెనక్కి జరిగాడు కాని ఇంట్లోకి వెళ్ళలేదు. అక్కని పురుగుల కోసం వెతకమని చెప్పి నేను రాము చెయ్యి పట్టుకుని ఇంట్లోకి ఈడ్చుకువెళ్ళాను. వాడు ఎంతగా తన్నుకున్నా, అరుస్తున్నా లక్ష్యపెట్టలేదు. అమ్మ దగ్గరికి తీసికెళ్ళి తమ్ముడు విసిగిస్తున్నాడని చెప్పాను. కాని అమ్మ తమ్ముడిని ఏమీ అనకుండా నన్నే కోప్పడింది.

నేను అలిగి ఒక మూల కూర్చున్నాను. రాము నన్ను మాట్లాడించాలని, బ్రతిమాలు కోవాలని చాలా ప్రయత్నాలు చేశాడు. నేను మాత్రం మూతి బిగించి, ముఖం ముడుచుకుని అలాగే కూర్చున్నాను.

అంతలోనే తోటలోంచి అక్క అరుపులు వినపడ్డాయి. "మణీ! తొందరగా రావే. నీటిలో రెండు చీమలు పడ్డాయి."

నా అలకా, విచారం మరిచిపోయి తోటలోకి పరిగెత్తాను. ఇద్దరం కొలను పక్కకు చేరాం. నీటిలో రెండు ఎర్ర చీమలు పడి కొట్టుకుంటున్నాయి. నేను రెండు ఎండిన ఆకులు ఏరి ఒకటి రాణికి ఇచ్చాను. అక్క చీమ పక్కగా ఆకును ముంచి మెల్లిగా పైకి తీసింది. చీమ ఆ ఆకును పట్టుకుని బయటకు వచ్చింది. నేను కూడా అలాగే చేశాను. ఇద్దరం ఆకులను నేలమీద పెట్టాం నీటిలో తడిసిన చీమలు నీళ్ళు వదిలించుకుని, మీసాలు సవరించుకుంటుంటే ఊపిరి తీసుకోవటం కూడా మరిచి చూడసాగాం. ఒకటి రెండు నిమిషాల తర్వాత చీమలు ఒళ్లు సవరించుకుని కదిలాయి.

"చూడండి! నేను కూడా ఒక చీమను రక్షించాను" అంటూ రాము అరిచాడు. వాడి చేతిలో ఉన్న ఆకు మీద తడిసిన చీమ ఒకటి నీళ్ళు వదిలించుకుంటుంది.

"ముందు నువ్వు చీమని నీళ్ళల్లో పడేశావు కదూ?" రాణి కోపంగా అడిగింది.

రాము ఏం మాట్లడలేదు కానీ వాడే చీమని నీటిలో పడేసి రక్షించాడని తెలిసిపోతోంది.

"చీమని రక్షించి మంచి పనిచేశావు. కాని ముందుగా దానిని నీటిలో పడెయ్యటం వల్ల దానికెంతో బాధ కలిగించావు. కాబట్టి నువ్వు చేసిన మంచి పనికి ఉపయోగం లేదు". అని రాణక్క చెప్పింది.

ఒక నిమిషం పాటు రాము తలవంచుకొని ఏమి మాట్లాడలేదు. తరవాత తలెత్తి మా వైపు సూటిగా "మీ మాటేమిటి? మీరు నన్ను ఎన్నోసార్లు బాధపెట్టారు. నన్ను మీతో ఆడుకోనివ్వరు. ఎప్పుడూ తిడుతుంటారు. మీరు చేసే మంచి పనుల వల్ల ఏమైనా ఉపయోగ ముంటుందా?' అని అన్నాడు.

మేమిద్దరం ఒకరి ముఖాలు ఒకరం చూసుకున్నాం. ఇక నుంచి రాముతో మంచిగా ఉండాలనుకున్నాం.

"ఈ చీమల్ని ఇక్కడే వదిలేస్తే ఎవరైనా తొక్కేసార్తు. వీటిని గోడ దగ్గర వదిలిపెడదామా?" అన్నాను.

రాణి తలూపి తన ఆకును పట్టుకుంది. ముగ్గురం ఆకుల్ని పట్టుకొని గోడ దగ్గరకు తీసుకెళ్ళి వదలిపెట్టాం. మూడు చీమలు వరుసలో గోడ ఎక్కుతుంటే ముగ్గురం చూడసాగాం.

**–అనిల్ ఎక్‌బోటే**

*అనువాదం : సురేష్, (బాల రచయితల వర్క్‌షాప్ సౌజన్యంతో)*

# MNR EDUCATIONAL TRUST

# 2-23 B / 350, Bhagyanagar (Phase III), Near HMT Hills, Opp : JNTU Kukatpally, Hyderabad – 500 072,
Ph : +91-40 - 23890835, 23899795, Fax : +91-40 -23897380

## MNR HIGHER EDUCATION CAMPUS

MNR Nagar, Narsapur Road, Sangareddy,Gr. Hyderabad - 502 294, A.P.
Cell : (0) 99597 36679, (0) 99662 33332, (08455) 230524, 230525.
E-mail : info@mnrindia.org website : mnrindia.org

*Enriching Lives Through Education & Health ...*



MEDICAL
DENTAL
AYURVEDA
PHARMACY
NURSING
ENGINEERING
PHYSIOTHERAPY
EDUCATION
ARTS & SCIENCE
SCHOOLS

♦ 42 Top Grade Institutions ♦ 35 Years Track Record ♦ 42000 Students ♦ 1800 Faculty Members

**MNR EDUCATIONAL TRUST** established in 1974 at Hyderabad is a leading education power house in South India. The Trust governs 42 Institutions with 42,000 students & 1800 teaching staff in its various institutions. MNR Educational Trust offers courses ranging from Primary education to Graduation / Post – Graduation & Research.



## Facilities

- 110 acres Lushgreen campus
- Central Library
- Separate Hostels for Boys & Girls
- Virtual Class rooms
- Outdoor & Indoor Sports
- Well connected by Air, Rail and Road
- Airport pick-up on request
- Separate & Secured (A/c, Non-A/c) hostels for Boys & Girls
- Wi-fi Internet Facility on campus
- Frequent Academic updation to Parent
- Modern Mess/Canteen facility serving delicious food
- Sports Complex with GYM, Indoor & Outdoor games
- Super Market & Canteen Facility
- 24 Hrs. Medical Facility in campus
- ATM Banking Facility
- Digital Classrooms

## 42 top Grade Institutions

- MNR Medical College
- MNR Dental College
- MNR Ayurveda Medical College
- MNR College of Physiotherapy
- MNR Master of Science (Medical) College
- MNR Institute of Paramedicals
- MNR College of Nursing
- MNR School of Nursing
- MNR College of Pharmacy
- MNR College of Engineering & Tech.
- MNR PG Teacher Education Colleges (M.Ed)
- MNR Teacher Education Colleges (B.Ed)
- MNR Elementary Teacher Education Colleges (D.Ed)
- MNR Rural PG College of Education (M.Ed)
- MNR TPT Teacher Education Colleges
- MNR Degree Colleges
- MNR Junior Colleges
- MNR Residential Junior Colleges
- MNR Residential Schools
- MNR Group of Schools



M N Raju
Chairman





M. Ravi Varma
Director.

DECCAN LAND, Telugu Monthly Magazine Date of Publication 1st - May - 2021,
ISSN 2581-3188
Postal Dates: 28th & 29th Every Month
RNI Regn. No. APTEL/2012/46784
Postal Regn.No.HCD/1167/2021-2023

# CENTRAL BOOK SHOP

**ABIDS**
5-9-186,Behind SBH(H.O)
Gunfoundry,Hyd-1.
Ph: 66468646,23203108

**AMEERPET**
Lane Opp.Green Park Hotel,
Hyderabad.
Ph: 2340 0789

CBS Global Service
CENTRAL BOOK SHOP
ABIDS / AMEERPET

- SCHOOL BOOKS
- GENERAL BOOKS
- STATIONARY & GIFTS




Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar